# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




శివాలయ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత 2


కాకినాడ | సంపుటి:01 | సంచిక:29 | మంగళవారం ఫిబ్రవరి 04, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kakinada, Vijayawada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana


# సమస్యలకు స్వాగతం..



-ఆరు నెలల్లో అంతా సాహసం చేస్తారా..
-నకిలీ మీడియా నడ్డి విరగ్గొడతారా..
-నకిలీలతోనే నేడింత నీచ కాలం వచ్చిందా..
-ఏది జర్నలిజం... ఏది యర్నలిజం..
-ఫ్రెండ్లీ పోలీస్ అంటే పొద్దుపోని మాటలా..
-నాడేందుకు అలా .. నేడెందుకిలా..
-న్యాయమన్నది నడి వీధిలో ఉందా అంటుంటే..
-ఎందుకింత నీచం.. ఏమిటీ అరాచకం ..
-ఉపముఖ్యమంత్రి కే సెక్యూరిటీ దిక్కు లేక పోయే..
-కూటమి ప్రభుత్వం లో కోరవడిన శాంతి భద్రతలు..
-చంద్రబాబు ఆలోచన ను అందిపుచ్చుకోని వైనం..
-ఆయన ఆదర్శాలు ఆచరణ లో లేని వైనం..
-అందుకే ఈ పోగాలం... అడ్డుకట్ట వేయలేని ఈ కాలం..
-నూతన డిజిపి నూతనోత్సాహం ఉంటుందా...
-నాకెందుకులే అనుకుంటారా?

-శాంతి భద్రతల పై ఏ పాదం మోపుతారో..
-ఉక్కుపాదం మోపేలోపు ఉన్న సమయం సరిపోదుగా
-రెచ్చిపోతున్న సోషల్ మీడియా..
-నీతి తప్పుతోన్న నాలుగో సింహంను గాడిలో పెడతారా..?

(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

జస్టిస్ చౌదరి సినిమాలో.. "చట్టానికి, న్యాయానికి జరిగిన ఈ సమరంలో.." అనే సందర్భానుసారంగా వచ్చే పాట ఒకటుంది. ఆ పాటలో గీత రచయిత వేటూరి.. "కఠినమైనది ధర్మం, కనులు లేనిదీ న్యాయం, మనసు లేనిదీ చట్టం, మనిషి జన్మకిది ఖర్మం" అంటూ ఒకే ఒక్క వాక్యంలో ఇంత అర్థాన్నీ ఇమిడ్చేశారు. "మనిషి జన్మకిది ఖర్మం" అన్న మాట.. సినిమాలో ఆ ప్రత్యేక సందర్భం కోసం వ్రాసినదే అయినా, ప్రస్తుతం సమాజస్థితికి కూడా ఆ మాట అద్దం పడుతోంది. మనిషి తాను సుఖంగా, సంతోషంగా ఉంటూ, అవతలి మనిషి సుఖసంతోషాలకు ఇబ్బంది కలిగించకుండా జీవించడం - "ధర్మం"ఆ ధర్మాన్ని అనుసరించి సమాజ మనుగడ సాఫీగాసాగిపోయేలా సంఘం ఏర్పాటు చేసుకున్న కట్టుబాట్లు, విధివిధానాలు - "చట్టం"

మిగతా 2లో



2

# ఢిల్లీ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

వికసిత్ భారత్‌కు కేంద్ర బడ్జెట్‌తో బాటలు అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీకి ఆక్సిజన్ అందించేలా బడ్జెట్ కేటాయింపులు చేస్తున్నట్లు తెలిపారు. గత విధ్వంస పాలనతో ఏపీ 30 ఏళ్లు వెనక్కు వెళ్లింది అని ఆరోపించారు. ఇప్పుడే నిలదొక్కుకుంటున్నాం.. 15% వృద్ధి రేటు లక్ష్యం అని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.'ఢిల్లీలో ఎక్కడ చూసినా అపరిశుభ్రతే... అదే మైనస్. పాలనా వైఫల్యంతో ఢిల్లీ ఉక్కిరిబిక్కిరి_ _ _ బీజేపీ గెలుపుతోనే అభివృద్ధి, సంక్షేమం'అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఢిల్లీలో సీఎం చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడారు. బడ్జెట్‌లో ఏపీకి కేటాయింపులు చూస్తుంటే వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి మోడీ నాయకత్వంలోని ప్రభుత్వం ఇచ్చిన ఆక్సిజన్‌లా ఉంది అని సీఎం చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు.

## అంబులెన్స్ లను విరాళంగా ఇచ్చిన సోనూ సూద్

-అమరావతి వచ్చిన సోనూ సూద్
-చంద్రబాబుతో మర్యాదపూర్వక భేటీ
-4 అంబులెన్స్ లను విరాళంగా ప్రభుత్వానికి అందజేత
-సోనూ సూద్ ను అభినందించిన చంద్రబాబు



2

## మరిన్ని వందే భారత్ రైళ్లు

రైల్వే బడ్జెట్ లో తెలుగు రాష్ట్రాలకు భారీ కేటాయింపులు



## ఇంజనీరింగ్ విద్యలో నాణ్యత పెంపుదలపై దృష్టి సారించండి

-మంత్రి నారా లోకేశ్ ను కలిసిన ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు
-క్యాలెండర్ ప్రకారం రీయింబర్స్ మెంట్ సొమ్ము విడుదలకు వినతి
2 -గత పాలకుల కారణంగా విద్యావ్యవస్థ నిర్వీర్యమైందన్న లోకేశ్




## అంగరంగ వైభవంగా రథసప్తమి శోభయాత్ర





2







# ఆహా ..పాటకెంత కష్టమొచ్చెనో ..

-ఒక్క పాట ప్లీజ్ అని అడుక్కోవాల..
-పాటల మాంత్రికుడికి ఎంత కానీ కాలమొచ్చెనే..
-అయ్యో...అయ్యో... హతవిధి
-ఈ కష్టం ఏ కళాకారుడికి రాకూడదే..
-కాసులివ్వలేదని ఇంత కసాయి పని చేస్తారా..
-ఇంతకాలం కాసుల కోసమే.. కంఠం చూసి కాదా..
-కారులు కనకము కూడా కనిపించలేదా..
-అమ్మా కళామ తల్లి ఎందుకే ఇలా..
-పది పాటలు ఇరవై పాటలు ఏమయ్యాయి..
-అయితేనేం ఆఖరికి అనుకున్నది సాధించాడు గా..
-కళ కోసం కక్కుర్తిపడటం లో తప్పేమీ లేదులే ..
-నిజమైన కళ అయితే ఆహ్వానం వద్దన్నా వస్తుంది..
-ఇది నకిలీ కళ కదా అందుకే ఈ నిట్టూర్పు ..
-మరి ఆ లలిత కళలు,సంగీత కళలన్ని సోల్లేనా..
-ఆహా ఏమిటీ దౌర్భాగ్యం...
ఎందుకింత దిగజారుడు తనం
-ఓ మాయావి
నీ మాయలేమిటో తెలిసాయా...

(ప్రజాభూమి ప్రతినిధి కల్చరల్,విజయవాడ)

ఓ ఊరిలో ఓ గాయకుడని పేరు తెచ్చుకోవాలని ఎంతో పరితపిస్తూ పై పై మెరుగులతో పోసుపోని మాటలు చెబుతూ పాడు పనులు చేసి పోగు చేసుకుంటున్న పచ్చ కాగితాలు చూపిస్తూ పాటల ప్రపంచంలోకి వచ్చాడు. అయితే ఆ రావడం కూడా పెద్ద ఆర్భాటం తో రంగు రుచి చిక్కదనం ఉండేలా రంగు రంగుల రూపాలతో అబ్బో ఎన్ని రూపాయిలు ఉన్నాయోనని భ్రమపడేలా బాగానే బాహాటంగా ఆర్భాటం చేస్తూ బ్రతుకు బండి లాగిస్తూ బడాయి గా చెప్పుకునే వాడు.. ఇలా తన రూపం వెనుక ఉన్న అసలు రూపం బైట పడకుండా ఓ పదివేలు ఓ ఐదు వేలు ఇవ్వడం ఓ పది పాటలు పాడతానని అంటే పాపం ఆ కార్యక్రమం జరిపే వారు ఆ రూపాయి కోసం సరేనని అనడం చూసి పొంగిపోయి ఆ పాట ఏ పాట ఆయిన సరే పాడటమే అది విని ప్రేక్షకులు పడిపోతారన్న

మిగతా 2లో

ప్రజాభూమి

## శివాలయ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత

ప్రజాభూమి ప్రతినిధి, జి.కొండూరు

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం అనంతవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ పార్వతి దేవి సమేత శ్రీ అనంతేశ్వర స్వామి వారి దేవాలయ (శివాలయం) ప్రతిష్టాపన సోమవారం అంగరంగ వైభవంగా జరిగగా, వేదపండితుల శాస్త్రోక్త మంత్రోచ్చారణల నడుమ శివలింగం,ధ్వజస్తంభములను ప్రతిష్టించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వసంత,ద్వారకా తిరుమల దేవస్థానం వంశపారం పర్య ధర్మకర్తల మండలి సభ్యులు, లయన్ ఎస్.వి నివృతరావు పాల్గొన్నారు. అనంతరం దేవతా మూర్తులను దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నే ఎమ్మెల్యే వసంత కు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.శివాలయ ప్రతిష్ట సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. శివాలయ ప్రతిష్ట మహోత్సవాన్ని కమిటీ సభ్యులు కనులపండువగా నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్థానికులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలకు స్వాగతం..

మొదటిపేజీ తరువాయి

ఒకవేల ఆ చట్టాన్ని ఎవరైనా అతిక్రమిస్తే, నిజానిజాలు పరిశీలించి, నిర్ధారణ చేసి ఆ అపరాధానికి తగిన శిక్ష విధించేది - "న్యాయం"కాలాన్ని బట్టి ధర్మాలు మారిపోతూ ఉంటాయి. ఆ ధర్మాలకు అనుగుణంగా చట్టాలు తయారవుతుంటాయి. ఆ చట్టాలను అనుసరించి న్యాయస్థానాలు తీర్పులిస్తుంటాయి.ధర్మం పరిధి చాలా ఎక్కువ. దాని లోతు అందరి బుద్ధులకూ అందేది కాదు. సమాజ హితమే దాని పరమావధి. ధర్మం చాలా కఠినమైంది కూడా. అందుకే రాముడంతటి వాడు పుత్రధర్మాన్ని అనుసరించి అరణ్యావాసాన్ని, రాజధర్మాన్ని అనుసరించి సీతావియోగాన్ని అనుభవించవలసి వచ్చింది. ఈ సమాధానం మొదట్లో చెప్పిన ధర్మం అన్నది ఒక ఉదాహరణ మాత్రమే. కాకపోతే అది అన్ని కాలాలకూ వర్తించేది. ఇది కాక ఇలాంటి ధర్మాలు ఎన్నో ఉన్నాయి. ధర్మాలేమిటి; ధర్మశాస్త్రాలే ఉన్నాయి. ఈ ధర్మశాస్త్రాలు కూడా కాలానుగుణంగా మారిపోతూ ఉంటాయి. అందుకే కృతయుగ ధర్మశాస్త్రమైన మనుస్మృతి కలియుగానికి వర్తించదు. కలియుగానికి వర్తించే ధర్మశాస్త్రం పరాశరస్మృతి. అలా అని ఒక కాలం ధర్మశాస్త్రం మరో కాలానికి అస్సలు ఉపయోగపడదని కాదు. "యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః" - ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు ఆనంద తాండవం చేస్తారన్నాడు మనువు. ఈ ధర్మసూత్రం సర్వకాలీనమైనది.ఇక చట్టం వ్యక్తిగతంగా ఆలోచించదు. ఆ మనసు దానికి లేదు. సమాజహితం కోసం ఏర్పాటు చేయబడ్డ కట్టుబాటును ఒకవ్యక్తి ఏ కారణంగా తప్పినా అతను చట్టాన్ని అతిక్రమించినట్టే లెక్క. ఆకలికి తట్టుకోలేక ఒకడు దొంగతనం చేసినా, చట్టప్రకారం అది నేరమే. అతడు న్యాయస్థానం బోనులో నిలబడక తప్పదు.చివరిగా న్యాయం కనులు లేనిది. తన ముందు నిలబడ్డవాడు ఉన్నవాడా, లేనివాడా, మంచివాడా, చెడ్డవాడా, తనకు పరిచస్థుడా, కాడా! అది చూడదు, పట్టించుకోదు. వాద ప్రతివాదనలను, ఆ సంఘటన చూసినవారి సాక్ష్యాలనూ విని, పరిశీలించి తీర్పు చెబుతుంది.ఇలా ఎందుకు అనవలసి వస్తుందనే విమర్శలు కూడా రావచ్చు. నవీన కాల పరిస్థితుల్లో ప్రజాస్వామ్యానికి మూలమైన వ్యవస్థలన్ని ఒక న్యాయ వ్యవస్థ మినహాయిస్తే అవినీతిమయం అయి అక్రమాలకు అన్యాయానికి అండగా నిలుస్తూ అధర్మం వైపు నడుస్తూ అదే దారిలో నడిపించెందుకు ఆరాట పడుతూ ఉన్నాయి.దీనితో న్యాయమన్నది నడి వీధిలో అంగడి సరుకయినది.ఇలాంటి పరిస్థితి రోజు రోజుకు రెట్టింపు అవుతూ ఉంది. ఇలాంటప్పుడు పోలీసు వ్యవస్థ ఎంత ప్రయత్నించినా పరిస్థితి మారుతుందా అంటే కచ్చితంగా మారి తీరుతుంది. సమజాహితానికి హానీ చేసే ఒక్కొక్కరిపై సరైన విధానం లో ఆలోచన చేస్తే ఈ సమాజాన్ని పీడిస్తున్న దుష్ట శక్తులు క్షీణించి పోతాయి.అన్నిటికీ కంటే అత్యంత ప్రమాదకరమైన జర్నలిజం పై ఏ పాదం మోపాలో సరిగా ఆలోచన చేస్తే ఈ సమాజానికి పట్టిన దరిద్రం సగము పైగా వదిలి పోతుంది.పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న మీడియా లో అక్షర జ్ఞానం లేని అజ్ఞానులు ఓ ఐడి కార్డు మెడలో వేసుకుని ఆ సంస్థ పేరు కూడా సరిగా రాయడం రాని వారు,జర్నలిస్టు అంటే ఎలా ఉండాలో తెలియని వారు కోకొల్లలుగా పుట్టుక వస్తున్న సందర్భంలో సమాజంలో పెరుగుతున్న నెరమయ సంఘటనలకు పరోక్షంగా కాదు ప్రత్యక్షంగా కారకులుగా అవుతున్నారు. ఇవన్నీ యాదార్ధాలు అనడానికి రాష్ట్ర వ్యాప్తంగా నమోదు అవుతున్న నమోదు అయిన కేసుల వివరాలు చూస్తే అర్థమవుతుంది.ఒక సంస్థ యజమాని పై కేసులు అవ్వడం ఆ కేసులు కుడా కుటుంబ ,రాజకీయ ప్రేరేపితం అయ్యేవి కాకుండా నకిలీల పేరుతో జరుగుతున్న అకృత్యాలు క్షుణ్ణంగా పరిశీలన చేసి ఆయా జిల్లాలు ప్రాంతాల వారిగా చర్యలు చేపడితే ఈ సమాజం ఇంకొంత కాలం కలుషితం కాకుండా ఉంటుందనేది మెజార్టీ ప్రజల అభిప్రాయాలు. ఏ ఇది అసాధ్యమని చెప్పగలిగే అధికార వ్యవస్థ ఏదయినా ఉందా అంటే లేదని చెప్పాలి.ఒక పోలీసు వ్యవస్థ కొంత మేర దృష్టి సారిస్తే శాశ్విత పరిస్కారం దొరకక పోతుందా అంటే అవుననే సమాధానం వస్తోంది. క్షణ క్షణం ప్రాణాలను అరిచేతిలో పెట్టుకుని ఎక్కడ మందు పాతర పెళుతుందో ఎక్కడ తుపాకీల మోతతో ఎవరి ప్రాణం పోతుందో అని నక్సలిజం పై పోరు చేసి రూపు మాపిన పోలీసు కీ ,ఎక్కడ బాంబుల మోత వినాలో ఏ ఇంట్లో తల తెగి పడి పోతుందో అని తెలియని రక్త చరిత్రకు ముగింపు పలికింది కూడా ఇదే పోలీసే కదా. నిన్ననే ఉద్యోగ విరమణ పొందిన డిజిపి ,ఇప్పుడున్న సీనియర్ ఐపిఎస్ లు ఈ రాష్ట్రంలో అనాధిగా ఉన్న ఫ్యాక్షనిజాన్ని ,నక్షలిజాన్ని చూసి దీటుగా ఎదుర్కొని పై చేయి సాధించి అటువంటి జరగకుండా చేసిన వారు బోలెడు మంది ఉన్నారు.మరి ఇలాంటి సమర్ధ వంతమైన ఐపీఎస్ లు ఉన్నా కూడా సమాజాన్ని పట్టి పీడిస్తున్న సోషియల్ మీడియా వ్యవస్థ మాటున ఉన్న ఈ సామాజిక ఉగ్రవాదులు అనాలా లేక సంఘ విద్రోహులు అనాలా వీరిని ఎందుకు కట్టడి చేయలేక పోతున్నారనేది ఇప్పుడు ప్రధాన ప్రశ్న గా మిగిలి పోతుంది. రాజకీయ పార్టీల మనుగడను కూడా ప్రభావితం చేస్తూ విచక్షన అన్నది లేకుండా సనాతన ధర్మాలకు నిలయమైన ఈ భారతావనిలో స్త్రీ ని కూడా అసభ్యంగా కించపరుస్తూ అవమాన పరుస్తూ సోషియల్ మీడియా వేదికగా నిర్వహిస్తున్న వారిని సమాజ బహిష్కరణ చేసిన తప్పు కాదుగా.మిగిలిన అన్ని రంగాల్లో ఉన్న వారిని సమాజ బహిష్కరణ చేస్తున్నప్పుడు మీడియా ముసుగులో దనదాహంతో కడుపు కోసం పడుపు వృత్తి చేసే వారిని కూడా వదలని నీచమైన వారిని, ఏదో ఒక పేరుతో ఓ పత్రిక పెట్టుకుని పొద్దున లేచింది దోచుకోవడానికి అందమైన వేషం వేసుకుని తిరుగుతూ అక్రమాలు చేసారని వందల సంఖ్యలో ఫిర్యాదులు వెళ్లి కేసుల మీద కేసులు నమోదు కాబడిన వారి దుచ్చర్యలు ఇంకా నలుగురితో కలిపి చేస్తున్నా ఏమి చేయలేని దౌర్భాగ్య స్థితిలో నేటి పోలీసు వ్యవస్థ ఉంటుంటే ఏ అధికారి వచ్చిన ఏ ప్రభుత్వం వచ్చినా ప్రజలకు ఒరిగేది ఏమి ఉండదనే భావన కలుగుతుంది. ఇలాంటి సంఘటన కు ఓకే ఒక్క ఉదాహరణ కు అంతర్జాతీయ స్థాయిలో రూపు దిద్దుకొబోతున్న అమరావతి లో భాగమైన అమ్మలను కన్న అమ్మ కనకదుర్గమ్మ వెలసిన బెజవాడ లో ఆయా స్టేషన్ పరిధిలో జర్నలిజం ముసుగులో చేసిన అక్రమాల లపై నమోదు అయిన ,నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కేసుల వివరాలు పరిశీలిస్తే ఈ సమాజానికి పట్టిన గ్రహణం కొంతయిన వదులుతుంది. ఇంకా చెప్పాలంటే భవానిపురం,ఇబ్రహీం పట్నం, మాచవరం,కృష్ణలంక, స్టేషన్ పరిధిలో ఉన్న కేసుల వివరాలు పరిశీలించి సరైన గట్టి చర్యలు చేపడితే అదే ఈ రాష్ట్రంలో ఉన్న నకిలీలకు ఒక హెచ్చరిక అవితుందని మేధావి వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. ఇవన్ని చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అనుమతి అక్కర్లేదు గా..ఆయన ఆలోచనను గమనిస్తే అంతా అర్ధమయిపోయిందిగా... నాడు ఏ ఐపీఎస్ కు ప్రతిరోజు సలహాలు సూచనలు ఇవ్వలేదుగా...పడవల్లో నడక మార్గాన కొండల్లో వాగుల్లో తమ ప్రాణాలను సైతం లెక్క చేయక ప్రతి దాడులను సైతం తిప్పి కొట్టి సమజానిక్ ప్రమాదకరమైన ఫ్యాక్షనిజం ,నక్షలిజాన్ని నామ రూపాల్లేకుండా చేశారు.అలా కాక పోతే స్వర్గీయ ఉమేష్ చంద్ర ఎందుకు ప్రాణాలు కోల్పోవలసి వచ్చింది. ఆయన కూడా నాకెందుకులే అని అనుకుని ఉంటే హాయిగా జీవించి ఉండేవారు కదా. అది వారి చిత్తశుద్ధి. నేడు కొంత మంది అధికారుల్లో వృత్తి ధర్మం ,చిత్తశుద్ది లోపించి స్వార్ధపూరిత విధానాలతో ఉండటం మూలాన ఇలా నేరమయ సంఘటనలు పెట్రేగిపోతున్నాయి. ఇప్పటికయిన పోలీసు అధికారులు ఆత్మ పరిశీలన చేసుకుంటూ న్యాయం చేయక పోయిన పర్వాలేదు..అన్యాయం వైపు ఆలోచన చేయకుండా ఉంటే అదే అసలైన న్యాయం చేసినట్లని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ఆహా ..పాటకెంత కష్టమొచ్చెనో ..

మొదటిపేజీ తరువాయి

కూడా పట్టించుకునే ఇది లేకుండా పాడుతూ పబ్బం గడుపుకుంటూ ఉంటున్న నేపధ్యం అతగాడిది. ఈ తతంగమంతా ఎన్నో రోజులుగా జరుగుతూ ఉన్న ఎవరూ ఏమీ అనలేని పరిస్థితి. ఎందుకంటే ఆ ఊరిలో చాలామంది గాయకులుగా చెలామణి అవుతూ వారు చెప్పిందే వేదంగా అక్కడ తమ కార్యకలాపాలు సాగిస్తూ ఉన్నారు.ఈ పాటలకే పరవశించి పోయి వీరికి వీరే బిరుదులు ప్రదానం చేసుకున్నారు. అవి కూడా భారత దేశానికి తమ గాణామృతంతో అలరించగా యావత్ ప్రపంచం మెచ్చి ఆ మహా గాయకులకి ఇచ్చిన బిరుదులను నక్కకు నాగ లోకానికి తేడా ఉన్నట్లు గా ఇక్కడ ఈ ఊరి మహా గాయకులు అబ్బో లలితకళలు, పాటల మాంత్రికుడు, స్వర కేసరి ,సంగీత సామ్రాట్ ఇలా ఒకటి కాదు రెండూ కాదు అనంతం.అర్ధరూపాయి ఇస్తే ఆ బిరుదులు అవే పుట్టుక వస్తూ అతి పెద్ద గాయకుడు లాగా గండపెండేరం లు చూపిస్తూ కాలాన్ని వెళ్లబుచ్చుతూ ఉన్న నేపధ్యం బ్రహ్మాండంగా జరుగుతూ వచ్చింది. మళ్లీ ఈ మహాగాయకుడికి మహిళ గాయనీ మనులు కూడా ప్రత్యేకంగా ఉండాలి.ఈ గాయ కుడు ఎంచుకున్న వారే పాటలు పాడాలి. ఇంకోకరితో పాటలు పాడితే వీడి కడపు మండిపోతుంది. ఇలా ఈ మధుర గాయకుడు మాయ మాటలకు అనేక మంది పీకల్లోతు కష్టాల్లో పడ్డారు. కొందరు కాటికే పోయారు.. ఇలా జరుగుతున్న తరు ణంలో జరగని ఓ కార్యక్రమం జరిగినట్లు గా చిత్రీకరణ చేసి ఓ కుటుంబాన్ని నడి రోడ్డున వేయాలని చూస్తే ఆ కలామతల్లి కరునతో వాస్తవం బైట పడి ఈ కపట వేషగాడి నాటకాలు మొత్తం తెలిసాయి. అక్కడ నుంచి ఆ ఉరి ప్రజలకు ఒక్కొక్కటిగా బహిర్గతం అవుతూ ఉంటే అందుకు బదులుగా ఇతరులపై అబండాలు వేస్తూ అల్లరి పాలు చేయాలని కుట్రలు పన్నడం మొదలు పెట్టడు. ఈ కుట్రలు కూడా ఎవరూ నమ్మక పోయే సరికి రూపాయి ఇస్తా నన్న పాట ఇవ్వని పరిస్థితి ఏర్పడింది. ఇదే తరహాలో కొన్ని రోజుల క్రితం ఓ కార్యక్రమం చాలా బాగా జరిగింది.పిలువని పేరంటానికి వచ్చి పాట ఇవ్వక పోతే మరి బ్రతిమాలుకుంటే ఆఖరి లో అడుక్కున్నాడని ఒక పాట ఇస్తే ఆ పాట చూసి అందరూ పారిపోతుంటే ఆ నిర్వాహకులు నివ్వెర పోయారంట. అప్పుడు అక్కడున్న ప్రేక్ష కులు అయ్యో పాటకెంత కష్టమొచ్చిందని పాట కోసం ఓ పాటల మాంత్రికుడు ఇన్ని పా ట్లు పడాల అని అసహ్యంగా చూసిన అబ్బే ఇవన్ని మాములేనని మాయదారి వాడు అక్కడి నుండి మరుగునపడి వెళ్ళిపో యిన సంఘటన ఆ ఊరిలో చోటు చేసుకో వడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

# మరిన్ని వందే భారత్ రైళ్లు

న్యూఢిల్లీ:తెలుగు రాష్ట్రాలకు రైల్వే బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయి. రైల్వే బడ్జెట్‌లో ఏపీకి రికార్డు స్థాయి కేటాయింపులు జరిగాయి.ఢిల్లీలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.9,417 కోట్లు కేటాయింపు చేసినట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. రైల్వే బడ్జెట్‌లో తెలంగాణకు రూ.5337 కోట్లు కేటాయింపులు చేయడం జరిగింది. ఖాజీపేటలో రైల్వే ప్రొడక్షన్ యూనిట్ ఏర్పాటు చేస్తాం అని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఇకపోతే ఇప్పటి వరకు తెలంగాణకు రూ.41,677 కోట్లు మంజూరు చేసినట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. త్వరలోనే తెలంగాణకు నమో భారత్, అమృత్ భారత్ రైళ్లు రానున్నట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఏపీలో రూ.84,559 కోట్ల పనులు నిర్మాణంలో ఉన్నాయి. ఏపీలో 74 రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేశాం అని తెలిపారు. 1560 కి.మీ కొత్త రైల్వే లైన్‌ఏర్పాటు చేశాం అని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

త్వరలో 4.6 లక్షల కోట్ల విలువైన కొత్త ప్రాజెక్టులు

రైల్వేల పరంగా రాబోయే ఐదేళ్లలో 4.6 లక్షల కోట్ల విలువైన కొత్త ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టబుతోన్నట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. వీటిలో కొత్త లైన్లు వేయడం, డబ్లింగ్, నాలుగు లైన్లు చేయడం, కొత్త నిర్మాణాలు, స్టేషన్ల అభివృద్ధి, పైవంతెనలు, అండర్‌పాస్‌లు ఇలా చాలా ఉన్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ వెల్లడించారు. మార్చి నెలాఖరులోపు 1,400 జనరల్ బోగీలు తయారు కానున్నట్టు స్పష్టం చేశారు. వెయ్యి రైల్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి అనుమతులు లభించినట్లు పేర్కొన్నారు. ఇకపోతే రైల్వేలో సరకు రవాణా సామర్థ్యం గణనీయంగా పెరిగింది అని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తెలిపారు. మార్చి 31 నాటికి 1600 కోట్ల టన్నుల సామర్థ్యాన్ని చేరుకుని.. ప్రపంచంలో చైనా తర్వాత రెండోస్థానంలో నిలుస్తామనే ధీమా తమకుంది అని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేసరికల్లా నూరుశాతం విద్యుదీకరణ సాధించటమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు.

రైల్వేల భద్రతకు పెద్దపీట..ఇకపోతే రైల్వేల భద్రతకు పెద్దపీట వేశామని అందులో ఖర్చు చేసే మొత్తాన్ని రూ.1.08 లక్షల కోట్ల నుంచి రూ. 1.16 లక్షల కోట్లకు పెంచామని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ తెలిపారు. 2024-25 సవరించిన అంచనాల్లో రైల్వే భద్రతకు రూ. 1,14,062 కోట్లు కేటాయించగా.....2025-26 బడ్జెట్ అంచనాల్లో రూ. 1,16,514 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఏడాదికి 4వేల కిలోమీటర్ల కొత్త లైన్లు వేయనున్నట్లు స్పష్టం చేశారు. గడిచిన పదేళ్లలో 31,180 కి.మీ. కొత్త ట్రాక్‌లు నిర్మించినట్లు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

# ఢిల్లీ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

న్యూఢిల్లీ:'వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని చేరుకునేలా కేంద్ర బడ్జెట్ ఉంది. బడ్జెట్‌లో ఏపీకి కేటాయింపులు చూస్తే వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఇచ్చిన ఆక్సిజన్‌లా ఉంది. కేంద్రం అందిస్తున్న ఆర్థిక చేయూతతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే మా ముందున్న లక్ష్యం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఢిల్లీలో సోమవారం మీడియాతో మాట్లాడారు. 2025-26 బడ్జెట్, ఏపీకి కేంద్రం అందిస్తున్న సాయాన్ని వివరించారు. ఇప్పటికే ప్రపంచమంతా మన దేశం వైపు చూస్తోందని, 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.'ఏపీకి అన్ని విధాలా మేలు చేసేలా కేంద్ర బడ్జెట్ ఉంది. ఏఐ, గ్రీన్ ఎనర్జీ వంటి వినూత్నమైన పాలసీలతో మోదీ ప్రభుత్వం ముందుకెళుతోంది. దేశమంటే మట్టికాదోయ్ - దేశమంటే మనుషులోయ్ అని తెలుగుకవి గురజాడ అప్పారావు చెప్పిన సూక్తిని బడ్జెట్ తొలి వ్యాఖ్యల్లో ప్రస్తావించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. అమరావతికి ఈ ఏడాదిలోనే రూ. 15 వేల కోట్లు కేటాయించబోతున్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు ఇచ్చి కేంద్రం ఆదుకుంటుంది. పోలవరం ప్రాజెక్టుకు రూ.12,157 కోట్లు ప్రకటించిన కేంద్రం ఈ బడ్జెట్ లో రూ. 5,936 కోట్లు కేటాయించింది. విశాఖ స్టీల్ ను ఆదుకునేందుకు బడ్జెట్ కు ముందే కేంద్రం రూ. 11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటించింది. ఈ బడ్జెట్ లో రూ. 3,295 కోట్లు కేటాయించారు. విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు, విశాఖ-చెన్నై కారిడార్ కు రూ.285 కోట్లు కేటాయించారు. విశాఖ రైల్వే జోన్ భవనాలకు శంకుస్థాపనలు చేశారు. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్ల అభివృద్ధికి రూ. 5 కోట్ల నిధులు ప్రకటించారు.'గత విధ్వంస పాలనతో అభివృద్ధిలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కుపోయింది. విభజనతోనే కాదు... గత ప్రభుత్వ విధ్వంసంతో ఏపీ దెబ్బతింది. సంపద దోచుకునేవాళ్లు కాదు... పంచేవాళ్లు కావాలి. ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుంటున్నాం'అని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. '7 నెలల్లో రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాము. 15 % వృద్ధి రేటు లక్ష్యంగా ముందుకెళుతున్నాము. దావోస్ పర్యటన విజయవంతమైంది. పలు అంతర్జాతీయ పరిశ్రమలు ఏపీకి రాబోతున్నాయి. ఉద్యో, ఉపాధి కల్పన ధ్యేయంగా అడుగులు వేస్తున్నాం. అభివృద్ధి , సంక్షేమం రెండూ సమానంగా ప్రజలకు అందిస్తున్నాము. ఏఐ, గ్రీన్ ఎనర్జీ, అగ్రికల్చర్, జీరో పావర్టీ, ఎంఎస్ఎంఈల విషయంలో కేంద్రం ఆలోచనలకు తగ్గట్టు ఏపీ అనుసరిస్తోంది. కొందరు రాజకీయ లబ్ధి కోసం బడ్జెట్‌లో ఏపీకి చేసిన కేటాయింపులపై విమర్శలు చేస్తున్నారు. బడ్జెట్‌లో ఏపీ పేరు ప్రస్తావనపై మాట్లాడుతున్నారు. కేంద్రం మన రాష్ట్రానికి నిధులు కేటాయించి ఆదుకోవడం ముఖ్యం కానీ ప్రతిసారీ పేరు చెప్పాల్సిన అవసరం లేదు. కేంద్రం ఇచ్చే చేయూతతో దేశంలోనే ఏపీని నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతాం. 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా పెట్టుకున్నాం'అని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.ఢిల్లీ మన రాజధాని. మనందరి ఆత్మ గౌరవం. మన దేశానికి వచ్చే విదేశీయులు ముందుగా వచ్చేది ఢిల్లీకే. గత పదేళ్లుగా పాలనా వైఫల్యంతో ఢిల్లీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ప్రపంచంలోనే అత్యధిక వెదర్ పొల్యూషన్, పొలిటికల్ పొల్యూషన్ ఢిల్లీలోనే ఉంది. చేసిన పనులు ఫలితాలు ఇవ్వకపోవడంతో కేజ్రీవాల్ ఏవేవో చెప్పి ప్రజల్ని పొల్యూట్ చేయాలని చూస్తున్నారు. ఢిల్లీ గల్లీల్లో మురికినీరు, మంచినీరు కలిసిపోవడంతో ప్రజలు కలుషిత నీరు తాగుతున్నారు. ఢిల్లీలో ఎక్కడ చూసినా అపరిశుభ్రతే కనిపిస్తోంది. యమునా నది మొత్తంగా కలుషితమైంది. వాయు కాలుష్యం అయితే భరించలేని స్థితిలో ఉంది. ఢిల్లీకి ఎవరూ వచ్చేందుకు ఇష్టపడటం లేదు. బీజేపీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం కనుక ప్రజలు ఆలోచన చేయాలని సీఎం చంద్రబాబు అన్నారు.

# ఇంజనీరింగ్ విద్యలో నాణ్యత పెంపుదలపై దృష్టి సారించండి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలల్లో నాణ్యత పెంచడంపై యాజమాన్యాలు దృష్టి సారించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో ఇంజనీరింగ్ కళాశాలల మేనేజ్ మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు నేడు మంత్రి లోకేశ్ ను కలి శారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొం టున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా విద్యావ్యవస్థ నిర్వీర్యమైందని, ప్రాథమికస్థాయి నుంచే పరివర్తన తేవాలన్నది తమ లక్ష్యమని అన్నారు. ఇంటర్మీడియట్ విద్యలో గత 10 సంవత్సరాలుగా సంస్కరణలు లేవని, తాను హెచ్ ఆర్ డి మంత్రి అయ్యాక సంస్కరణలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. విద్యావ్యవస్థలో నైతిక విలువలతో కూడిన సంస్కరణలు తీసుకురావాలన్నది తమ ఉద్దేశంగా పేర్కొన్నారు. సంస్కరణలు అమలుచేసే క్రమంలో ఏవైనా తప్పులు దొర్లితే సరిదిద్దుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తమ ప్రభుత్వంలో ఏకపక్ష నిర్ణయాలు ఉండవని, చర్చలు, సంప్రదింపుల ద్వారానే ఏదైనా విధానపరమైన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ ఏడాది ఆర్టీఎఫ్ స్కాలర్ షిప్ లకు సంబంధించి తొలి విడతలో రూ.788 కోట్లకు గాను, ఇప్పటికే 571.96 కోట్లు విడుదల చేశామని, రెండు, మూడు రోజుల్లో మిగిలిన 216.04 కోట్లు కూడా విడుదల చేస్తామని తెలిపారు. కాలేజీలు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్, ఆర్ అండ్ డీ, ఇన్నొవేషన్స్ పై దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్లేస్ మెంట్స్ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకురావాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించి ఇంజనీరింగ్ విద్య నాణ్యత పెంచేందుకు అందరి అభిప్రాయాలు తీసుకుంటామని లోకేశ్ అన్నారు.ఇంజనీరింగ్ కళాశాలల ప్రతినిధులు మాట్లాడుతూ... ఇంజనీరింగ్ విద్యార్థులకు సంబంధించి ఫీజు రీఎంబర్స్ మెంట్ సొమ్మును ఎప్పటికప్పుడు క్యాలండర్ ప్రకారం విడుదల చేయాలని కోరారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఫీజులు గిట్టుబాటుగా లేవని, వాటిని సవరించాలని కోరారు. ఈ విషయంలో ముందస్తుగా కసరత్తు ప్రారంభించాలన్నారు. ఎంసెట్ షెడ్యూలును నిర్ణీత సమయం ప్రకారం విడుదల చేయాలని, ఎంసెట్ లో 3 కౌన్సిలింగ్స్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఇంజనీరింగ్ కళాశాలల్లో చదివిన విద్యార్థుల ప్లేస్ మెంట్స్ విషయంలో ప్రభుత్వం చొరవచూపాలని, ఇందుకోసం స్టేట్ లెవల్ జాబ్ మేళా తో సహా యూనివర్సిటీల్లో ఆయా కంపెనీలను రప్పించి జాబ్ మేళాలు నిర్వహించాలన్నారు. అటెండెన్స్ విషయంలో వెయిటేజి విధానాన్ని అమలుచేస్తే సత్ఫలితాలు ఉంటాయని సూచించారు. తద్వారా విద్యార్థుల్లో మోటి వేషన్ వచ్చి హాజరుశాతం పెరిగే అవకాశం ఉందని అన్నారు. రాష్ట్రంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రిసర్చ్ (ఎన్ఐటీటీపీఆర్) ను పునరుద్దరించాలని, వీలైతే 3చోట్ల ఈ కేంద్రాలను ఏర్పాటుచేసి అధ్యాపకులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నేషనల్ క్రెడిట్ అండ్ క్వాలిటీ ఫ్రేమ్ వర్క్ (ఎన్ సీక్యూఎఫ్) కు లోబడి మైక్రో సర్టిఫికేషన్ ను అమలుచేయాలని సూచించారు.

## అంగరంగ వైభవంగా రథసప్తమి శోభయాత్ర

ప్రజాభూమి పలాస:జిల్లా కేంద్రంలో సూర్య భగవానుడి రథసప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్న విషయం తెలిసిందే.. కాగా జిల్లాలో నాడు కొత్తమ్మ తల్లి ఉత్సవాలు, నేడు అరసవల్లి సూర్య భగవానుని రథసప్తమి వేడుకలు రాష్ట్ర పండగగా గుర్తింపు రావడంతో మంత్రి అచ్చెన్న పై మరోసారి జిల్లా ప్రజలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఆ తిరుమలేశుని తలపించే విధంగా రథసప్తమి శోభయాత్ర జిల్లా కేంద్రంలో జరుగుతుండడం విశేషం.ఇచ్చాపురం పలాస నుండి శ్రీకాకుళం అరసవెల్లి వెళ్లే భక్తులు వివిధ వాహనదారులు ప్రజా రవాణా వాహనదారులు అనగా ఆటో డ్రైవర్లు టాక్సీ డ్రైవర్లు క్యాబ్ డ్రైవర్లు స్పెషల్ బస్సు డ్రైవర్లు కంపోలు జైలు రోడ్డు దాటిన తర్వాత పెదపాడు పోలీస్ స్టేషన్ కు ముందు హైవే కి కుడివైపున ఒకల మారుతీ సుజుకి ఈనాడు ఆఫీస్ కి ఎదురుగా హైవే రోడ్డుకు ఎడమవైపున గల రోడ్డు గుండా వప్పంగి చేరుకుని అక్కడనుండి వాడాడ జంక్షన్ గుండా అరసవల్లి పుష్కరిణి సమీపానికి చేరుకోగలరని పోలీసు వారి విజ్ఞప్తి రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ రద్దీ దృశ్య భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా మరియు భక్తులు శీఘ్రముగా దేవాలయం లకు అతి చేరువుగా అనగా పుష్కరిన వద్ద వరకు చేరుకొనుటకు గాను పోలీసులు ప్రత్యమ్మయ మార్గము సూచించారు.

## అంబులెన్స్ లను విరాళంగా ఇచ్చిన సోనూ సూద్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆరోగ్యం, సామాజిక సంక్షేమం విషయంలో సేవలు అందించే 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' రాష్ట్రంలో ప్రజారోగ్య సంరక్షణ కోసం నాలుగు అంబులెన్స్‌లను రాష్ట్ర ప్రభుత్వానికి అందించింది. ఈ మేరకు నటుడు, 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' వ్యవస్థాపకుడు సోనూ సూద్ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. అత్యవసర సమయాల్లో రోగులను ఆస్పత్రికి తరలించేందుకు, సుదూర ప్రాంతాల్లో క్లిష్టమైన వైద్య సేవలు అందించేందుకు వీలుగా అంబులెన్సులు ఇచ్చిన సోనూసూద్‌ను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు.రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలకు సైతం



అత్యవసర వైద్య చికిత్సలు, అత్యాధునిక సౌకర్యాలతో వైద్యం అందేలా ఆరోగ్య సంరక్షణలో మౌలిక సదుపాయాలను కల్పించడానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ఆశయంలో 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' భాగస్వామి కావడంపై ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. తాము అందించిన అంబులెన్సులతో ఆపదలో ఉన్నవారికి భరోసా లభిస్తుందని సోనూసూద్ ఆశాభావం వ్యక్తం చేశారు

# అత్యంత పారదర్శకంగా, కచ్చితత్వంతో రీసర్వే

- ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలి
- అధికారులు, సిబ్బందితో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ
- క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

రీసర్వేలో కచ్చితత్వానికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని.. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా రీసర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.సోమవారం మైలవరం మండలం, జంగాలపల్లి గ్రామంలో కలెక్టర్ లక్ష్మీశ పర్యటించి.. భూముల రీ సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఫీల్డ్ గ్రౌండ్ ట్రూతింగ్ (భూమిపై కచ్చితత్వం) పనులు ఏ మేరకు జరుగుతున్నాయో తనిఖీ చేశారు. రైతులతో నేరుగా మాట్లాడి భూముల రీ సర్వే విషయమై వారికి గల అనుమానాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితమైన రికార్డులు అందించేందుకు అధికారులు, సిబ్బంది కృషిచేయాలని ఆదేశించారు. గ్రామంలోని ప్రతి రైతుకు వారి పొలాల సర్వే నిర్వహణ విషయాన్ని నోటీసు ద్వారా తప్పనిసరిగా తెలియచేయాలన్నారు. అలాగే ఫీల్డ్‌లో రోవర్, ట్యాబ్ ఏవిధంగా పని చేస్తున్నాయో రైతులకు అవగాహన కల్పించారు. గ్రామంలోని రైతులు అందరితో ఒక వాట్సప్ గ్రూప్ ను క్రియేట్ చేయించి అందులో గ్రామంలో జరిగే రీ సర్వే వివరాలను ఎప్పటికప్పుడు పోస్ట్ చేసి రైతులకు తెలియజేయాల్సిందిగా ఆదేశించారు. రీ సర్వే చేయడం ద్వారా రైతులకు ఏవిధమైన కచ్చితమైన కొలతలతో మున్ముందు రికార్డులు అందుబాటులోకి వస్తాయో కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో జంగాలపల్లి గ్రామ రైతులు, అసిస్టెంట్ డైరెక్టర్ (సర్వే, ల్యాండ్ రికార్డ్స్) టి.త్రివిక్రమరావు, రెవెన్యూ, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన ఎ.కొండూరుకు సురక్షిత కృష్ణా జలాల సరఫరా పనులు
## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఎ.కొండూరు మండలంలోని కిడ్నీ వ్యాధుల ప్రభావిత 38 గ్రామాల ప్రజలకు శాశ్వత ప్రాతిపదికన సురక్షిత కృష్ణా జలాలను అందించే తాగునీటి సరఫరా ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.ఎ.కొండూరు, పరిసర ప్రాంతాల్లో కిడ్నీ వ్యాధులను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరుచేసిన రూ. 50 కోట్లతో చేపట్టిన పనుల ప్రగతిని పరిశీలించేందుకు సోమవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశా అధికారులతో కలిసి ఎ.కొండూరులో పర్యటించారు. ఓవర్ హెడ్ రిజర్వాయర్ స్థితిగతులతో పాటు దాదాపు 200 కి.మీ. మీటర్ల మేర పైపులైన్ల పనుల ప్రగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎ.కొండూరు మండలంలోని 38 గ్రామాల్లో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులకు అదనంగా నిర్మిస్తున్న 14 ట్యాంకుల పనులను మరింత వేగవంతం చేసి నిర్దేశించిన లక్ష్యంలోపు పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. కలెక్టర్ వెంట స్థానిక ఆర్డీవో కె.మాధురి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ విద్యాసాగర్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి యథేచ్ఛ పాతర

- మున్సిపల్ ఉప ఎన్నికల్లో టీడీపీ అరాచక పర్వం:మాజీ మంత్రి జోగి రమేష్ ఆగ్రహం
- అధికారం కోసం మారడం చంద్రబాబు నైజం:ప్రెస్‌మీట్‌లో జోగి రమేష్ ధ్వజం



ప్రజాభూమి,తాడేపల్లి:

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పాతరేసిందని మాజీ మంత్రి, వైయస్సార్‌సీపీ సీనియర్ నేత జోగి రమేష్ మండిపడ్డారు. మున్సిపల్ ఉప ఎన్నికల్లో టీడీపీ అరాచక పర్వం చూసి ప్రజాస్వామికవాదులు నివ్వెర పోతున్నారని ఆయన తెలిపారు. అధికార దుర్వినియోగంతో మున్సిపాలిటీల్లో మెజారిటీ లేకపోయినా సరే గద్దెనెక్కాలని తెలుగుదేశం పార్టీ దౌర్జన్యాలు, దాడులతో దిగజారుడు రాజకీయం చేస్తోందని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన జోగి రమేష్ చెప్పారు.

ప్రెస్‌మీట్‌లో జోగి రమేష్ ఇంకా ఏం మాట్లాడారంటే..:

చంద్రబాబు చెప్పేదొకటి. చేసేదొకటి:

మున్సిపల్ ఉప ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది. తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల దౌర్జన్యాలకు, అరాచకాలకు, అక్రమాలకు పాల్పడ్డారో ప్రజలు గమనించారు. చంద్రబాబు పాలనను చూసి ప్రజలు విస్తుపోతున్నారు. చంద్రబాబు చెప్పేది ఒకటి, చేసేది మరొకటి. ఇతర పార్టీల వారు టీడీపీలోకి రావాలంటే తమ పదవులను విడిచిపెట్టి రావాలని గతంలో ఎంతో నైతిక విలువలను పాటించే వ్యక్తిగా ప్రకటించారు. కానీ నేడు రాష్ట్రంలో మున్సిపల్ ఉప ఎన్నికల్లో ఎలాంటి ఫిరాయింపులు చేయిస్తున్నారో చూస్తే.. చంద్రబాబు రెండు నాలుకల దోరణితో ఎలా వ్యవహరిస్తారో అందరికీ అర్థమవుతోంది.

రాష్ట్ర ఎన్నికల సంఘం స్పందించాలి:

రాష్ట్రంలోని ఏ కార్పొరేషన్, మున్సిపాలిటీలోనూ మున్సిపల్ ఉప ఎన్నికలలో పోటీ చేసే కనీస మెజారిటీ కూడా కూటమి పార్టీలకు లేదు. డిప్యూటీ మేయర్, మున్సిపాలిటీల ఛైర్‌పర్సన్స్, వైస్ ఛైర్‌పర్సన్స్ ఎన్నికల్లో కనీస మెజారిటీ లేకుండా మీ అభ్యర్థులను ఎలా పోటీకి నిలబెట్టారు? అధికారం ఉందని దౌర్జన్యంతో వైయస్‌ఆర్సీపీ నుంచి గెలిచిన వారిని మీకు అనుకూలంగా ఓటెయ్యమని బెదరించడం, ప్రలోభపెట్టడంతో పాటు, దాడులకూ తెగబడ్డారు. తిరుపతిలో వైయస్‌ఆర్ సీపీ కార్పోరేటర్లు బస్సులో వెడుతుంటే, పట్టపగలు నడిరోడ్డుపై దాడిచేయడం అత్యంత దారుణం. ఈ రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం ఉందా? చంద్రబాబు చేయిస్తున్న వికృత చేష్టలు చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారు. ఈ పరిణామాలపై ఎన్నికల కమిషన్ వెంటనే స్పందించి విచారణకు ఆదేశించాలి. చంద్రబాబు దుర్మార్గాలపై తగిన చర్యలు తీసుకోవాలి.

రాజకీయంగా సిద్దాంతాలు లేని చంద్రబాబు:

తాజాగా చంద్రబాబు ఢిల్లీలో ఎన్నికల ప్రచారానికి వెళ్ళి కేజ్రీవాల్‌పై విమర్శలు చేశారు. ఇదే చంద్రబాబు 2019లో ఢిల్లీ ఎన్నికల ప్రచారానికి వెళ్లి ఇదే కేజ్రీవాల్, మమతా బెనర్జీల పక్కన కూర్చుని బీజేపీని, ప్రధాని నరేంద్రమోదీని తీవ్రంగా విమర్శించారు. అంటే అధికారం కోసం ఎవరిపైన అయినా సరే బురద చల్లడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య. రాజకీయాల్లో ఏ మాత్రం విలువలు, విశ్వసనీతయ లేని వ్యక్తి ఎవరైనా ఉన్నారూ అంటే.. అది ఒక్క చంద్రబాబు మాత్రమే. చంద్రబాబు రాజకీయ ఎదుగుదలే వెన్నుపోటుతో ప్రారంభమైంది. ఆ తర్వాత బీజేపీతో పొత్తు పెట్టుకుని 1999 ఎన్నికల్లో గెలుపొందారు. 2004లో ఓటమి పాలు కాగానే బీజేపీని వదిలిపెట్టాడు. 2009లో టీఆర్ఎస్, కమ్యూనిస్టులతో పొత్తు పెట్టుకుని పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఓటమి పాలవ్వగానే ఆ పార్టీలను వదిలిపెట్టారు. 2014లో మళ్ళీ బీజేపీతో పొత్తు పెట్టుకుని అధికారంలోకి వచ్చారు. ఆ తరువాత మళ్లీ బీజేపీని వదిలిపెట్టారు. 2024లో మళ్లీ బీజేపీ, జనసేనలతో కలిసి పోటీ చేసి అధికారంలోకి వచ్చారు. రాజకీయాల్లో చంద్రబాబుకు ఒక సిద్దాంతం, విధానం అంటూ లేదు. అధికారమే ఆయన పరమావధి. అందు కోసం ఆయన ఎవరితోనైనా కలుస్తారు, ఎవరినైనా విమర్శిస్తారని జోగి రమేష్ తేల్చి చెప్పారు.

# పదో తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాల్సిందే

- ఏ ఒక్క విద్యార్థి ఫెయిల్ కావడానికి వీల్లేదు
- ప్రతి విద్యార్థిపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలి
- సాంఘిక సంక్షేమ వసతి గృహాల అధికారులతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

జిల్లాలో సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఉండి చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషిచేయాలని, ఏ ఒక్క విద్యార్థీ ఫెయిల్ కాకుండా ప్రతిఒక్కరిపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సహాయ సాంఘిక సంక్షేమ, వసతి గృహ సంక్షేమ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సహాయ సాంఘిక సంక్షేమ, వసతి గృహ సంక్షేమ అధికారులు, ట్యూటర్లతో కలెక్టర్ లక్ష్మీశ సమావేశం నిర్వహించారు. మార్చి 17 నుంచి పదో తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ప్రస్తుతం విద్యార్థుల అకడమిక్ సామర్థ్యం, పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణతకు తీసుకోవాల్సిన చర్యలు తదితరాలపై కలెక్టర్ మార్గనిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2023-24 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 95.2 శాతంగా నమోదైందని, ఈ ఏడాది 100 శాతం నమోదుకు సమష్టిగా కృషిచేయాలని ఆదేశించారు. సబ్జెక్టు నిపుణులు, ట్యూటర్లతో ప్రత్యేక శిక్షణ ఇప్పించడం, విద్యార్థులు ఏ అంశాల్లో వెనుకబడి ఉన్నారో ఆయా అంశాలపై పట్టు సాధించేలా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు అసెస్‌మెంట్ పరీక్షలు నిర్వహించి, విద్యార్థుల పురోగతిని విశ్లేషించాలన్నారు. విద్యార్థి జీవితంలో పదో తరగతి పరీక్షల ప్రాధాన్యం ఏంటనేదాన్ని తెలియజెప్పి.. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా ప్రోత్సహించాలని, ఇందుకు మోటివేషనల్ తరగతులను కొనసాగించాలని సూచించారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో ప్రత్యేక స్టడీ తరగతులు నిర్వహించాలని, సబ్జెక్టు పరంగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించినప్పుడు వారి తల్లిదండ్రులకు ఎంత ఆనందం కలుగుతుందో అంతకంటే ఎక్కువ ఆనందం మనకు సొంతమవుతుందని, సామాజిక బాధ్యతగా విద్యార్థులను మంచి భవిష్యత్తు దిశగా అడుగులేయించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని పేర్కొన్నారు. వసతి గృహాలను ఎప్పటికప్పుడు ఆకస్మికంగా తనిఖీ చేయనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, సాంఘిక సంక్షేమ శాఖ సూపరింటెండెంట్లు ఎన్.సునీత, ఎ.ఆంజనేయులు, సహాయ సాంఘిక సంక్షేమ, వసతి గృహ సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- ఎక్కడా ఏ చిన్న పొరపాటుకూ తావులేకుండా చూడాలి
- డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

ఎన్‌టీఆర్ జిల్లాలో ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలను (ఐపీఈ-2025) విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయ శాఖల అధికారులు బృంద స్ఫూర్తితో వ్యవహరించి.. పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) ఎం.లక్ష్మీ నరసింహం కోరారు.సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో డీఆర్వో లక్ష్మీనరసింహం.. జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి (డీఐఈవో) సీఎస్ఎస్ఎన్ రెడ్డితో కలిసి ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై సమన్వయ శాఖల అధికారుల సమావేశం నిర్వహించారు. ఇంటర్మీడియెట్ విద్య, పాఠశాల విద్య, రెవెన్యూ, పోలీస్, ప్రజా రవాణా, వైద్య ఆరోగ్యం, విద్యుత్, పోస్టల్ తదితర శాఖల అధికారులు హాజరైన ఈ సమావేశంలో డీఆర్వో మాట్లాడుతూ ఇంటర్మీడియెట్ వొకేషనల్, జనరల్ ప్రాక్టికల్ పరీక్షలు ఈ నెల 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 127 కేంద్రాల్లో జరుగుతాయని, అదేవిధంగా థియరీ పరీక్షలు మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు 103 కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు వివరించారు. థియరీ పరీక్షలు ఉదయం 9 గం. నుంచి మధ్యాహ్నం 12 గం. వరకు జరగనున్నట్లు తెలిపారు. 41,295 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 39,564 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొత్తం 80,859 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు వివరించారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్లు, కస్టోడియన్ అధికారులను నియమించడం జరిగిందని.. 27 స్టోరేజ్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పరీక్ష పత్రాలను స్టోరేజ్ పాయింట్ల నుంచి పరీక్షా కేంద్రాలకు తరలింపు మొదలు ప్రతి దశలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. బందోబస్తు ఏర్పాటు, భద్రతా చర్యలు, సీసీ కెమెరాల నిఘా విషయంలో పోలీసు శాఖతో సమన్వయం అవసరమన్నారు. 20 కేంద్రాలకు ఒకటి చొప్పున ఫ్లయింగ్ స్క్వాడ్‌ల ఏర్పాటుకు అవసరమైన అధికారులు, సిబ్బందిని సిద్ధం చేయాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకునేలా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రాథమిక చికిత్స కిట్లను అందుబాటులో ఉంచాలని డీఆర్వో లక్ష్మీ నరసింహం సూచించారు.సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ ఎస్.సరళ కుమారి, డీఈసీ సభ్యులు జి.ఝాన్సీ, డీఈవో యూవీ సుబ్బారావు, ఏపీఎస్ఆర్టీసీ అధికారి కె.సురేష్ కుమార్, పోస్టల్ సీనియర్ సూపరింటెండెంట్ ఎం.నరసింహ స్వామి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ షేక్ అమ్మద్ అలీ, విద్యుత్ శాఖ ఈఈ ఎ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల పక్కా అమలుకు నిరంతర అభిప్రాయ సేకరణ

**లబ్ధిదారుల నుంచి సేకరించిన సర్వే ఫలితాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష**
**పథకాల అమలులో ఏ స్థాయిలో కూడా సిబ్బంది, ఉద్యోగుల అలసత్వం కనిపించకూడదన్న సిఎం చంద్రబాబు**

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల విషయంలో ఎక్కడా అలసత్వం, అవినీతి, నిర్లక్ష్యం కనిపించకూడదని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు సక్రమంగా జరగాలని....ప్రజల నుంచి వస్తున్న ఫీడ్ బ్యాక్ ఆధారంగా అవసరమైన మార్పులు చేసుకుని పనిచేయాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల నిర్వహణపై వివిధ రూపాల్లో సేకరించిన సమాచారంపై సిఎం చంద్రబాబు సచివాలయంలో సమీక్ష చేశారు. పింఛన్ల పంపిణీ, అన్న క్యాంటీన్, ఎరువులు పంపిణీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం వంటి అంశాలపై ప్రజల నుంచి ఐవిఆర్ఎస్, క్యూఆర్ కోడ్ స్కానింగ్ తో పాటు పలు మార్గాల్లో నిర్వహించిన సర్వే నివేదికలపై సిఎం సమీక్షించారు. కొన్ని ప్రభుత్వ పథకాల అమలులో అక్కడక్కడా ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, ఫీడ్ బ్యాక్ పై సమగ్రంగా విచారించి పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఒక వ్యక్తి పింఛను ఇంటి వద్ద అందడం లేదని ఫిర్యాదు చేసినా, దీపం పథకంలో ఉచిత గ్యాస్ సిలిండర్ డెలివరీలో సమస్యలు వచ్చినా, అవినీతి ఉన్నా, ఆసుపత్రిలో సేవలపై అసంతృప్తి వ్యక్తం చేసినా వాటిపై చర్చించి చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాలపై ప్రజల స్పందన లో అసంతృప్తి వ్యక్తం చేసిన సదరు లబ్దిదారుల వద్దకు వెళ్లి కారణాలు విశ్లేషించాలని సూచించారు. వ్యక్తుల వల్ల గాని, వ్యవస్థలో లోపాల వల్లగాని సమస్య ఉన్నట్లు తేలితే....ప్రతి కాల్ పై విశ్లేషించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పొరపాట్లు జరిగితే సరిదిద్దాలని..అయితే ఉద్యోగుల నిర్లక్ష్యం, అవినీతి ఉంటే మాత్రం సహించవద్దని సీఎం స్పష్టం చేశారు. గ్యాస్ పంపిణీ విషయంలో ఎక్కడైనా అవినీతి జరిగితే...గ్యాస్ ఏజెన్సీలను బాధ్యులను చేయాలని సిఎం సూచించారు.

రసాయన ఎరువుల వాడకం, పురుగు మందుల వినియోగం తగ్గించాలి

రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై సమీక్ష సందర్భంగా రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకంపై అధికారులతో సిఎం చర్చించారు. రాష్ట్రంలో పంటల సాగు విషయంలో రైతులను కొత్త సాగు పద్దతుల వైపు తీసుకువెళ్లాలని సిఎం సూచించారు. టెక్నాలజీ ఉపయోగాలు రైతులకు వివరించి..వారిని ప్రోత్సహించాలన్నారు. ఏఏ పంటలకు ఎంత మొత్తంలో రసాయన ఎరువులు, పురుగుమందులు వాడుతున్నారు...వాటి ప్రభావం వంటి అంశాలపై సమాచారం సేకరించాలన్నారు. మితిమిరిన స్థాయిలో రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకం వల్ల కలిగే దుష్ఫలితాలను వివరించాలన్నారు. పంజాబ్ వంటి రాష్ట్రాల్లో విపరీతంగా పురుగు మందులు వాడడం వల్ల....క్యాన్సర్ రోగుల సంఖ్య పెరిగిందని....ఇది ఎంతో ప్రమాదకరం అన్నారు. పురుగు మందులతో పాటు డ్రోన్ల ద్వారా లిక్విడ్ రూపంలో ఎరువులను పిచికారీ చేసే విధానాలను అమలు చేయాలన్నారు. తద్వారా తక్కువ ఎరువులు, పురుగు మందులతో సాగు సాధ్యం అవుతుందని సిఎం అన్నారు. ఈ విధానాల అమలుకు పంటలు, రైతులు, ప్రాంతాల వారీగా సమాచారం సేకరించి..వాటిని డాటా ఎనలటిక్స్ ద్వారా విశ్లేషించి రైతులకు సూచనలు చేయాలని సిఎం అన్నారు.

ఉదయం 7 గంటలకు పింఛన్లు పంపిణీ మొదలు పెట్టండి

ఉదయం 5 గంటలకు, 6 గంటలకు పింఛన్ల పంపిణీ మొదలు పెట్టాల్సిన అవసరం లేదని సిఎం స్పష్టం చేశారు. ఉదయం 7 గంటలకు పింఛన్ల పంపిణీ మొదలుపెట్టి...సాయంత్రం 6 లోగా పంపిణీ పూర్తి చేయాలని సూచించారు. పింఛను పంపిణీ సక్రమంగా జరగాలన్నదే తన ఆలోచన అని....ఆ పేరుతో అనవసర నిబంధనలతో ఉద్యోగులను ఇబ్బందిపెట్టాల్సిన అవసరం లేదని సిఎం అన్నారు. అయితే ఇదే సమయంలో ఇంటి వద్దనే పింఛను అనే విధానం పక్కాగా అమలు కావాలని సిఎం సూచించారు. ఇంటి వద్ద కాకుండా....పొలంలోనో, ఆసుపత్రిలోనో, ఇతర ప్రాంతంలోనో పింఛను పంపిణీ చేసినట్లు తేలితే...వాటికి గల కారణాలను విశ్లేషించాలన్నారు. ప్రజల నుంచి అభ్యంతరం లేనంత వరకు ఇలాంటి చోట్ల వెసులుబాటు కల్పించాలని సిఎం అన్నారు. అయితే పింఛను పంపిణీ విషయంలో ప్రభుత్వ ఉద్యోగులు...లబ్ధిదారులతో గౌరవంగా, సౌకర్యవంతంగా వ్యవహరించాలని సూచించారు.

# సాగు దారుల పేర్లను ఆన్లైన్లో నమోదు చేయాలి

## ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు

ప్రజాభూమి గోకవరం

శివరాం పట్నం గ్రామంలో రీ సర్వేలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి, సాగుదారుల పేర్లను భూమి రికార్డులలో ( ఆన్లైన్లో) నమోందు చేయాలని, సాగుదారులకే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రం గోకవరం తహసిల్దార్ వారి కార్యాలయం వద్ద నిరసన ధర్నా నిర్వహించారు. ఎమ్మార్వో గారు ఆందోళనకారుల వద్దకు వచ్చి హామీ ఇచ్చేవరకు సుమారు రెండు గంటలపాటు ధర్నా నిర్వహించారు. ఎమ్మార్వో గారు ఆందోళనకారుల వద్ద నుండి వినతి పత్రం స్వీకరించి , సానుకూలంగా స్పందించారు.సమగ్ర విచారణ జరిపించి, తగు న్యాయం చేస్తామని ఆందోళన కారులకి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ శివరామపట్నంలో గల సర్వేనెంబర్ 4/1,34/1,35/2c,36/2aలో 36 ఎకరాల 39 సెంట్లు సీలింగ్ భూమిని అదే గ్రామానికి చెందిన నిరుపేదలు గత ఇరవై ఏళ్లుగా సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారన్నారు. గత సంవత్సరం జరిగిన రీ సర్వేలో ఆన్లైన్లో వేరే వాళ్ళ పేర్లను నమోదు చేశారని, సర్వేలో తప్పులు తడకలు ఉన్నాయని వారి ఆరోపించారు. తక్షణమే ఈ అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి, 20 ఏళ్లుగా సాగులో ఉన్న నిరుపేదల పేర్లను ఆన్లైన్లో నమోదు చేసి, భూమి హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.రాజబాబు,బి.రమేష్, నాయకులు కె.రామ లింగేశ్వర రావు,డి.సురేష్,జాన్,పిడిఎస్‌యు (V) రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్,జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, గ్రామస్తులు పెద్ద,అర్జున్, జీయన్న, సూరిబాబు, నాగు పాల్గొన్నారు.



# వసంత పంచమి సందర్భంగా సామూహికక్షభ్యాసం

ప్రజా భూమి, కామవరపుకోట




అత్యంత ఆర్థిక వచ్చే వసంత పంచమి పురస్కరించుకొని కామవరపుకోటలోని లలితా పీఠంలో పీఠం పండితులు శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు, హెూమాలు, నిత్యారాధన నిర్వహించి అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించినట్లు శ్రీనివాస్ ఆచార్యులు చెప్పారు. ఉదయం లలితా శ్రీ పీఠం నందు వసంతపంచమీ సందర్భంగా జ్ఞాన సరస్వతి పూజ మరియు సామూహిక అక్షరాభ్యాసాలు సుదర్శనం దుర్గ బాబుగారి ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. మండలంలోని పలు గ్రామాలకు చెందిన భక్తులు తమ తమ పిల్లలకు, మనవాళ్లు మనవరాళ్లకు అక్షభ్యస కార్యక్రమాన్ని నిర్వహింప చేశారు.

# సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యునిగా బొప్పెన కిరణ్

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



నెల్లూరులో ఈనెల 1 2 3 తేదీలలో జరిగినటు వంటి సిపిఎం రాష్ట్ర మహాసభలలో ఏ ఎస్ ఆర్ రంపచోడవరం జిల్లా కార్యదర్శిగా పని చేస్తున్న బొప్పెన కిరణ్ రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. మారు మూల వి ఆర్ పురం మండలం నుండి కార్యకర్తగా పనిచేస్తూ అంచలు అంచలుగా ఎదుగుతూ జిల్లా కార్యదర్శిగా రెండవ సారి ఎన్నికై, ప్రస్తుతం జరిగినటువంటి రాష్ట్ర కమిటీ లో రెండవ సారి చోటు దక్కించుకున్న యువనేత కావడం విశేషం. రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని పోలవరం ముంపు మండలాలలోని నిర్వాసితుల సమస్యలపై పోరాడి నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూడాలని మండల ప్రజలు ఆకాంక్షించారు. రాష్ట్ర కమిటీ లో సిపిఎం పార్టీ లో మన వి.ఆర్ పురం మండలం నుంచి గతంలో మాజీ ఎమ్మెల్యేలు దివంగత కుంజా బొజ్జి, సున్నం రాజయ్య , ల తర్వాత రాష్ట్ర కమిటీ లో చిన్న వయసులో రెండవ సారి చోటు దక్కించుకున్న బి.కిరణ్ కు అభిమానులు, శ్రేయోభిలాషులు, పలువురు నాయకులు, కార్యకర్తలు రాజకీయాలకు అతీతంగా అభినందనలు తెలియ జేశారు.

# లిఫ్ట్ లో నరకయాతన పడిన ప్రయాణికులు కాపాడిన ఆర్పిఎఫ్ సిబ్బంది




ప్రజాభూమి మార్కాపురం


మార్కాపురం పరిమితికి మించి ప్రయాణికులు.ఎక్కడంతో .రైల్వేస్టేషన్.ఆవరణంలోని లిఫ్స్ మొరాయించింది. ఫలితంగా వారు మూడు గంటలు పాటు నరకయాతన పడ్డారు. రైల్వే పోలీసుల సహాయంతో ప్రాణాలతో బయటపడటంతో ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకల్తీ వివిధ ప్రాంతాలకు చెందిన కొంతమంది ప్రయాణికులు తిరుపతి దైవదర్శ నానికి వెళ్లి అక్కడ దర్శనం ముగించుకుని శ్రీశైలం, వారి స్వస్థలాలకు వెళ్లేందుకు ఆదివారం ఉదయం నాలుగు గంటలకు మార్కాపురం రైల్వే స్టేషన్లోని రెండో నెంబర్ ప్లాట్ ఫారంపై రైలు దిగారు. అక్కడి నుంచి మొదటి నెంబర్ ప్లాట్ ఫారానికి వెళ్లేందుకు రెండో నెంబర్ ప్లాట్ఫారం ఆవరణలో ఉన్న లిఫ్ట్ పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కారు. దీనితో లిఫ్ట్ కొంత పైకి వెళ్లి ఒక్కసారిగా మధ్యలో ఆగిపోయింది. దీంతో తీవ్ర ఆందోళన చెందిన ప్రయాణికులు బిస్ట్ గేటు తెరిచేందుకు ప్రయత్నించారు. ఎంతకీ రాకపోవడంతో కాపాడండి అంటూ కేకలు వేస్తూ ఉండడాన్ని గమనించిన ప్రయాణికులు ఘటన గురించి మార్కాపురం రైల్వే పోలీసులకు తెలుపగా ఆర్పిఎఫ్ ఏఎస్ఐ వెంకటేశ్వరరావు సిబ్బందితో హుటాహుటిన లిఫ్ట్ వద్దకు చేరుకొని తాళ్ల సహాయంతో కొంతమేర లిఫ్ను పైకి లాగి గేట్లను తెరిచేందుకు ప్రయత్నించారు. ఎంత ప్రయత్నించినా గేట్లు తెరుచుకోకపోవడంతో వాటిని ధ్వంసం చేసి ప్రయాణికుల

విస్ట్ నుంచి సురక్షితంగా బయటకు వచ్చిన ప్రయాణికులతో ఆర్ఎఫ్ పోలీసులు.ప్రాణాలు కాపాడుదాం అనుకున్నా ఫలితం దక్కలేదు. విస్ట ఇరుక్కుని ఉన్న ప్రయాణికులకు మంచినీరు, చిన్నారుల పాటు, తిరుబందారాలను అందించి కొంత సమయం ఓపిక పట్టాలని చెబుతూ ఆర్పిఎఫ్ సిబ్బంది ఎంతో చాకచక్యంగా దాదాపు మూడు గంటలు శ్రమించి లిఫ్ట్ పై భాగం నుంచి ఒక్కొక్కరిగా ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీశాదు. ఈ సందర్భంగా ఆర్పిఎఫ్ ఏఎస్ఐఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చిఫ్ కెపాసిటీ ఎనిమిది మంది ఉండగా 14 మంది ప్రయాణికులు వారి ఐగేజ్ ఎక్కారని, వారిలో ఇద్దరు చిన్నారులు కూడా. ఉన్నారని తెలిపారు. అధికలేదు కారణంగా సాంకేతిక సమస్య ఏర్పడడంతో లిఫ్ట్ మార్గమధ్యంలో ఆగిపోయిందన్నారు. తాము, ఎంతసేపు కష్టపడ్డామనేది

ముఖ్యం కాదని, ఎటువంటి ప్రాణనష్టం అరగకుండా అందర్నీ కాపాడడంలో ఉన్న సంతృప్తి ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు, ప్రయాణికులు, రైల్వే అధికారులు రాయవరం గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.ఆర్ పిఎఫ్ పోలీసులకు ప్రయాణీకుల కృతజ్ఞతలు ఘటన గురించి సమాచారం తెలుసుకున్న మార్కాపురం ఆర్పిఎఫ్ వెంకటేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ సిబ్బందితో తెల్లవారుజామున ఐదు గంటలకు లిఫ్ట్ వద్దకు చేరుకొని ప్రయాణికులను, సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ఎంతో చాకచక్యంగా సమయస్ఫూర్తితో వ్యవహరించి ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా మూడు గంటల పాటు శ్రమించి ఒక్కొక్కరిగా ప్రయాణికులను సురక్షితంగా విఫ్ట్ పైనుంచి బయటకు తీయడం పట్ల స్థానికులు రైల్వే అధికారులను అభినందించారు. తీవ్రంగా శ్రమించి ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన ఆర్పిఎఫ్ సిబ్బందికి ప్రతి ఒక్కరూ కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. మాజీ డిఆర్టిసి నెంబర్ ఎంఎన్ రెడ్డి ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చూడాలని రైల్వే అధికారులు కోరారు

# తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద "ఆదియోగి" విగ్రహంద్వారపూడిలో నిర్మాణం
## ఈనెల 26న ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఆంధ్రా శబరిమలగా ప్రసిద్ధిగాంచిన ద్వారపూడి అయ్యప్ప స్వామి ఆలయం వద్ద ఆంధ్రా,తెలంగాణ రాష్ట్రాల్లోనే అతిపెద్ద ఆదియోగి విగ్రహాన్ని నిర్మించారు. 60 అడుగుల ఎత్తు 100 అడుగుల వెడల్పుతో ఈ విగ్రహాన్ని అద్భుతంగా తీర్చి దిద్దుతారు. మహాశివరాత్రి రోజున(ఈనెల 26) ఈ విగ్రహాన్ని ప్రారంభించనున్నారు. తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరు ఈసా యోగా కేంద్రంలో 112 అడుగుల ఎత్తు 82 అడుగుల వెడల్పుతో నిర్మించిన విగ్రహం భక్తుల ఆదరణ విశేషంగా పొందుతుంది.ఆ విగ్రహం రూపంలోనే ద్వారపూడిలో బిక్కవోలు మండలం కొమరిపాలెం కు చెందిన శిల్పి పెద్ద రాఘవ బృందం పదినెలలు పాటు శ్రమించి ఈ విగ్రహాన్ని రూపొందించారు. పూర్తిగా సిమెంట్ తో సుమారు రూ.20 లక్షల వ్యయంతో ఈ విగ్రహాన్ని నిర్మించినట్లు ఆలయ గురుస్వామి ఎస్ఎల్ కనకరాజు తెలిపారు.

ఇప్పటికే ద్వారపూడి అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో అరుదైన శివాలయం, వెంకటేశ్వర స్వామి ఆలయాలతో పాటు పదుల సంఖ్యలో ఆలయాలు రూపుదిద్దుకున్నాయి. భక్తుల ఆదరాభిమానాలు పొందుతున్నాయి. ఇప్పుడు ఈ ఆదియోగి విగ్రహం ద్వారా ఈ ఆలయానికి మరింత ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.మండపేట మండలంకు చెందిన ఈ ద్వారపూడి రాజమహేంద్రవరంకు సుమారు 20 కిలోమీటర్లు, అనపర్తికి కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో సామర్లకోట కెనాల్ రోడ్ ను ఆనుకుని ఈ ఆలయం ఉంటుంది.

# నగరాన్ని అభివృద్ధి చేద్దాం....తేదేపా ఎస్.సి. సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ...

ప్రజాభూమి, ఏలూరు:

నగరపాలక సంస్థను అభివృద్ధి చేసి రాష్ట్రంలోని మొదటి స్థానంలో నిలిచేలా పనిచేద్దామని తెదేపా ఎస్.సి. సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ పేర్కొన్నారు. సోమవారం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ లుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పప్పు ఉమామహేశ్వరరావు, వందనాల దుర్గాభవానిలను పూలమాల, శాలువాలతో సత్కరించారు. డిప్యూటీ మేయర్ లు గా ఎన్నికైన సందర్భంగా నగర పాలక సంస్థ కోఆప్షన్ సభ్యురాలు జాలా సుమతి బాలాజీ, జాలా బాలాజీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం



బాలాజీ మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) నేతృత్వం లో నగర అభివృద్ధికి ఐక్యంగా కలిసి పనిచేద్దామని సూచించారు. ప్రజలకు



నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేద్దామని కోరారు.రాష్ట్రంలోనే ఏలూరు నగర పాలక సంస్థను ఆదర్శంగా తీర్చి దిద్దటంలో అగ్రభాగాన ఉండాలని కోరారు.

# కేంద్ర బడ్జెట్ లో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం:ఆదివాసీ గిరిజన సంఘం ఆరోపణ

ప్రజాభూమి,బుట్టాయగూడెం.

పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపుల్లో గతంలో ఎన్నడు లేని విధంగా గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆదివాసీగిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తెల్లం. రామకృష్ణ., ధర్మల రమేష్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఆరోపించారు.
వికసిత్ భారత్ అంటూ ప్రచారాన్ని ఊదరగొట్టిన కేంద్ర బిజెపి ప్రభుత్వం గిరిజనులను మరింత పేదరికంలో నెట్టే విధంగా బడ్జెట్ కేటాయింపులు న్నాయని విమర్శించారు. దేశ మొత్తం బడ్జెట్ కేటాయింపులు 50,65,345 కోట్ల రూపాయలో దేశ గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రాజ్యాంగబద్ధంగా కేటాయింపులు చేయాల్సిన 8.8 శాతం ప్రకారం గిరిజన సబ్ ప్లాన్ కు 3,54,574 కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం 1,29,249 కోట్లు మాత్రమే కేటాయించి గిరిజనులకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ఇందులోనే గిరిజన వ్యవహారాల శాఖకు గత ఏడాది 13,000 కోట్లు కేటాయించగా ఈ ఏడాది బడ్జెట్లో అదనంగా కేవలం 1925 కలిపి 14,925 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని విమర్శించారు



గిరిజనుల అభివృద్ధికి నేరుగా ఉపయోగపడే రంగాల్లో కేటాయింపులు పూర్తిగా తగ్గించి కార్పోరేట్లు,బడా కాంట్రాక్టర్లు, ధనవంతుల ప్రయోజనాలకు లబ్ధి చేకూర్చే రంగాల్లో మాత్రం గణనీయమైన కేటాయింపులు చేసిందని అన్నారు. ఉన్నత విద్యలో గిరిజన విద్యార్థులను మరింత ప్రోత్సహించాల్సిన కేంద్ర ప్రభుత్వం గతేదాది 240కోట్లు కేటాయించగా ఈ ఏడాది కేవలం 2 కోట్లు మాత్రమే కేటాయించడం దేనికి సంకేతమో కేంద్రం ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ లకు గతేడాది 440కోట్లు కాగా ఈ ఏడాది 313కోట్లు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ లకు గతేదాది 2432 కోట్లు కేటాయించగా ఏడాది 30 కోట్లు మాత్రమే అదనంగా పెంచి చూపించారన్నారు. దేశంలో గణనీయంగా పెరుగుతున్న గిరిజన విద్యార్థుల సంఖ్యతో పోల్చుకుంటే ఇవి ఏమాత్రం సరిపోవని ఆందోళన వ్యక్తం చేశారు.
రాజ్యాంగబద్ధంగా 275(1) అధికరణ ద్వారా షెడ్యూల్డ్ ప్రాంత గిరిజనుల అభివృద్ధికి గ్రాంట్ గా ఇవ్వాల్సిన నిధులను సైతంపెంచకపోవడం దుర్మార్గమని ఆరోపించారు. దీనికి గతేడా 1541 కోట్లు కేటాయించగా ఈ ఏడాది ఒక్క రూపాయి కూడా అదనంగా కేటాయించలేదని వాపోయారు. రాజ్యాంగం ప్రకారం గిరిజనులకు హక్కుగా కేటాయింపులు చేయాల్సిన గిరిజన సబ్ ప్లాన్ లో సైతం గిరిజనుల అభివృద్ధికి ఏమాత్రం సంబంధంలేని వాటిలో భారీగా కేటాయింపులు చూపడం అన్యాయమన్నారు దేశ వ్యాప్తంగా గిరిజన తెగల్లో పెరుగుతున్న నిరుద్యోగాన్ని రూపుమాపే విధంగా చిన్న పరిశ్రమలు, స్కిల్ డెవలప్మెంట్, ఉపాధి వంటి రంగాల్లో నిధులను అధికంగా కేటాయించకపోవడం బాధాకరమని అన్నారు
ఆదివాసీ ప్రాంతంలో మౌలిక వసతులు కల్పనను ఐటిడిఎ లకు నిధులు కేటాయింపు లేకపోవడాంతో రోజుకి డొలిమోతలే కనిపిస్తుందని విమర్శించారు.
ఏజెన్సీలో రోడ్లు మౌలిక వసతులు కల్పించాడానికి ఆదివాసీల బడ్జెట్ కేటాయింపులు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ ప్రజాప్రతినిధులు పార్లమెంట్ లో వొత్తిడి చెసి ఆదివాసీ ప్రాంతంలో అభివృద్ధికి కృషి చెయ్యాలని ఆదివాసీ గిరిజన సంఘం పిలుపునిచ్చింది.

# నిర్వీర్యం అవుతున్న గిరిజన చట్టాలు..సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.

ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన చట్టాలను అధికారులు పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అన్నారు. సీపీఐ, బికెఎంయు, ఎన్ఎఫ్ఐడబ్ల్యు ఆధ్వర్యంలో మండలంలోని టి.కటు పల్లిలో భూ పోరాటాల స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 170 చట్టాలను పటిష్టంగా అమలు చేయాల్సిన నాయకులు, అధికారులు వాటిని గాలికొదిలేసి గిరిజ నులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. తాళ్ళకట్టుపల్లిలో 1562/1, 1570/1, 1570/2, 1570/3,1572/7 సర్వే నెంబర్లో అక్కడ గిరిజనులు 40 సంవత్సరాలుగా సుమారు 12 ఎకరాల 66 సెంట్లు భూములను సాగు చేస్తున్నారని, ఆ భూములపై మండల తాహాశీల్దార్ తప్పుడు ప్రొడక్షన్ ఆర్డర్ ఇచ్చి, స్థానిక పోలీసులను ఆ భూముల్లోకి పంపి గిరిజనులను భయభ్రాంతులకు




గురి చేయడం అన్యాయమని వారు మండిపడ్డారు. ఈ భూముల పై స్థానిక గిరిజనులకు సర్వహక్కులు ఉన్నప్పటికీ, ఆ భూములు ఏడబ్ల్యుడి భూములుగా ప్రభుత్వ రికార్డులో ఉన్నప్పటికీ గిరిజనేతరులకు హక్కు కల్పించడం ఏంటని వారు ప్రశ్నించారు. ఏజెన్సీలో గిరిజన చట్టాలను కాపాడి గిరిజనులకు న్యాయం చేయాలని కోరుతూ, ఆ భూముల విషయమై ఇటీవల తహాశీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసిన ప్రయోజనం లేదని, చేతికొచ్చిన జీడి మామిడి మొక్కలను అన్యాయంగా నరికివేసి పంటలతో ఉన్న భూములను దున్ని పాడుచేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోకుండా ఏకపక్షంగా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు గిరిజన చట్టాల పరిరక్షణకు పాటుపడాలని లేనిపక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బికెయంయు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఏలూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్యామల, మన్నవ యామిని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు, మండల నాయకులు చోడెం దుర్గ, బేతి కిషోర్, తెల్లం మునేశ్వరరావు, బుద్దుల ముత్యాలమ్మ, పూనెం దుర్గ, రామలక్ష్మి, మిర్చి బజారు, రామారావు, బక్కా నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# అధిక లోడులతో తిరుగుతున్న లారీల వలన దుమ్ము ధూళి తో ప్రజలకు ఇబ్బందులు.

ప్రజాభూమి,టి.నరసాపురం.

మండలంలో గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణం వల్ల చిప్స్ లారీలు రాయి మట్టి ఇసుక తోలే లారీలు ఎక్కువగా తిరగటం వల్ల దుమ్ము, ధూళి ఎక్కువగా రేగిపోతోంది .దీనివల్ల మండల ప్రధాన కేంద్రమైన టి.నరసాపురం, ఏపీగుంట గ్రామాల ప్రజలు శ్వాస కోస, కంటి సంబంధిత, ఊపిరితిత్తుల వ్యాధులు, తదితర జబ్బుల బారిన పడటంతో ఆందోళన చెందుతున్నారు. ఈ లారీలు రవాణా శాఖ నిబంధనలను విరుద్ధంగా అధిక లోడుతో సుమారు 35 నుండి 45 టన్నుల వరకు ఉన్న చిప్స్ బూడిద లోడులతో పట్టపగలు మరియు ప్రజలు అధికంగా తిరుగుతున్న సమయాలలో సుమారు 10 లారీలు ఒకదాని తర్వాత ఒకటి వరుసగా రావడం దానికి తోడు అధిక లోడుతో ఉన్న చిప్స్ రాయలు వేయటం



వలన చిప్స్ రాళ్లు రోడ్డుపై పడిపోయి వాహనదారులు పడిపోతున్నారు దానికి తోడు పంచర్లు కావడంతో ఇబ్బందులు పడుతున్నారు ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న వ్యాపార సంస్థలు నివాసాలలో విపరీతమైన బూడిదలాగా ఉన్న మట్టి వేగడం వలన పంట పొలాలు మరియు చిన్న పిల్లలు వృద్ధులు శ్వాసకోస వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు అధిక స్పీడ్ తో వెళ్లడం వలన మోటార్ సైకిల్ పై ప్రయాణం చేసే వారు భయపడుతున్నారు నియమాలకు విరుద్ధంగా లోడులతో ఉన్న వాహనాలను అధికారులు చూసి చూడనట్లు వదిలి వేస్తున్నారు రహదారులు గోతులు మయంగా మారి పోయాయి కనీసం ఈ లారీలు తిరుగుతున్న టైములో హైవే వారు నీరు తడపటం వలన కొంత ఉపశమనం కలుగుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు అధికారులు ఈ సమస్యలపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు పగలు సమయంలో మరియు ప్రజలు పలు పనుల నిమిత్తం తిరిగే సమయంలో ఈ లారీల రాకపోకలపై చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న గ్రామీణ వైద్యునికి తోటి మిత్రులు చేయూత

ప్రజాభూమి, వి.ఆర్.పురం

కూనవరం మండలం కాచవరం గ్రామానికి చెందిన కాచవరం గ్రామపంచాయతీ మాజీ సర్పంచి లక్ష్మీకాంతం భర్త గ్రామీణ వైద్యుడు( ఆర్ఎంపి ) తాత బాలయోగి (54) తీవ్రమైన కాలేయ వ్యాధి (లివర్ సిర్రోసిస్)తో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న తోటి గ్రామీణ వైద్యులు బాలయోగి ఇంటికి వెళ్లి పరామర్శించి, చింతూరు డివిజన్ ముంపు మండలాల గ్రామీణ వైద్యుల సహాయక సంఘం తరుపున 25,500 రూపాయలు ఆర్థిక సహాయాన్ని బాలయోగి కుటుంబానికి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు ఎస్.కె అనీఫ్, కూనవరం మండల అధ్యక్షులు, అయినబోయిన సురేష్ మాట్లాడుతూ తోటి సీనియర్ గ్రామీణ వైద్య మిత్రుడు తాత బాలయోగి లివర్ సిర్రోసిస్ వ్యాధితో అనారోగ్యానికి గురికావడం చాలా బాధాకరమని, వారు త్వరగా కోలుకోవాలని, సాటి మిత్రుడు ఆపదలో ఉన్నాడని తెలుసుకొని తోటి మిత్రులకు బాలయోగి ఆరోగ్య పరిస్థితులను వివరించామని దానికి స్పందించిన గ్రామీణ వైద్య మిత్రులు మానవత దృక్పథంతో తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందజేసిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం బాలయోగి భార్య లక్ష్మీకాంతం కన్నీరు మున్నీరుగా విలపిస్తు తన భర్త ఆరోగ్య పరిస్థితులను వివరిస్తూ, కుటుంబాన్ని పోషించే పెద్దదిక్కు మంచం పాలవడంతో ఉన్న డబ్బులు వైద్యానికి ఖర్చు పెట్టడంతో అంతంత మాత్రంగా బతుకుతున్న మా కుటుంబం నేడు దిక్కులేని స్థితిలో ఉన్నామని




భద్రాచలం మొదలుకొని ఖమ్మం, విజయవాడ, హైదరాబాద్ ట్రీట్మెంట్ కోసం తీసుకొని వెళ్లి హాస్పిటల్లో చూపించామని అన్ని పరీక్షలు చేసి మందులతో నయం కాదని కాలేయ మార్పిడి ఒకటే మార్గమని డాక్టర్లు తేల్చి చెప్పారని, ప్రస్తుతం ఇంటి వద్దనే మందులు వాడుతున్నామని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ విపత్కర సమయంలో తోటి గ్రామీణ వైద్యులు చేసిన ఆర్థిక సహాయం వెలకట్టలేనిదని వారికి జీవితాంతం రుణపడి ఉంటామని ఈ రోజుల్లో ఆపదలో ఉన్న తోటి మిత్రుని ఆదుకోవాలని ఆలోచన రావటమే ఓ గొప్పతనమని సహృదయంతో మానవత్వాన్ని చాటిచెబుతూ తమకు ఆర్థిక సహాయాన్ని అందించిన ప్రతి గ్రామీణ వైద్యునికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. సహృదయంతో దాతలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూనవరం బ్రాంచ్ అకౌంట్ నెంబర్ 31522 778668, ఐఎఫ్ఎస్సి కోడ్ ఎస్బిఐ %చీ%0008795 కు విరాళాలు ఇవ్వాల్సిందిగా అర్థించారు. ఈ కార్యక్రమంలో చింతూరు డివిజన్ గ్రామీణ వైద్యులు తిరుపాల్,అనీఫ్, సురేష్, ఆర్.రమేష్ , సైదా రెడ్డి, రఘు, కిరణ్, అశోక్, సాగర్, వెంకన్న, నరసింహారావు, ఎం.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య కార సంఘాల వివాదాన్ని పరిష్కరించండి

ప్రజాభూమి అమలాపురం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ధవళేశ్వరం కాటన్ బ్యారేజి దిగువ ఎగువ భాగాల లో గరెండు కిలో మీటర్ల మేర రొయ్య పిల్ల ల విత్తనం (సీడ్) సేకరణ లీజుకు సంబందించి బొబ్బర్లంక ధవళేశ్వరం మత్స్యకార సంఘాలు మధ్య నెల కున్న వివాదం రెండు జిల్లాల మత్స్య శాఖ జలవనరుల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని అంబెద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. అమలాపురం లో కలెక్టర్ ఆఫీసులో సోమవారం రెండు జిల్లాల అధికారులతో సమావేశం నిర్వహించి పూర్వ పరాలను వివాదాలు నెల కొనడానికి గల కారణాలను విచారణ చేసారు. గత అయిదు సంవత్సరాలు రెండుసంఘాలు రొయ్యపిల్లల సేకరణ ద్వారా పొందుతున్న ఆదాయం ఎంతమంది జీవనోపాది పొందుతున్నది గణాంకాలు రూపొందించి తదణుగుణంగా చట్టబద్దంగా పరిష్కారం సూచించాలన్నారు. సరిహద్దు వివాదానికి చర్యలు చేప్ డుతు ఇరువర్గాలకు ఆమోద యోగ్యంగా రొయ్య పిల్ల ల సేకరణకై సమగ్ర పరిష్కారానికి రూప కల్పన చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో గోదావరి హెడ్ వర్క్ కార్య నిర్వాహణ ఇంజనీర్ నదీ సంరక్షణ అధికారి ఆర్ కాశి విశ్వేశ్వరరావు తూర్పుగోదావరిజిల్లా మత్స్య శాఖ అధికారి ఎన్ శ్రీనివాసరావు సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు కె ప్రభాకర్ మత్స్య కార సంఘాల ప్రతినిధులు ఇమ్మాన్యుయేల్ రావులపాలెం ధవళేశ్వరం పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీలో ఘనంగావసంత పంచమి పూజలు

ప్రజాభూమి గండేపల్లి



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ విద్యా ప్రాంగణంలో గల సరస్వతి దేవి నిలయం నందు సోమవారం "వసంత పంచమి" సరస్వతీ దేవి జన్మదినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి,శ్రీమతి లక్ష్మీ రాజ్యం దంపతుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీరామ్ శర్మ,ప్రసాద్ శర్మ ల వేదోక్త మంత్రాల మధ్య ఉదయం 6-00 గంటలకు విఘ్నేశ్వర పూజ, 6-30 గం.లకు సరస్వతి అమ్మవారికి విశేష అభిషేకములు, 9-31ని.లకు సామూహిక అక్షరాభ్యాసాలు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.అలాగే సాయంత్రం 6-30గం. లకు సామూహిక కుంకుమార్చన, సహస్ర పుష్పార్చన, 8-00 గం.లకు నక్షత్ర హారతి, నీరాజనం మంత్రపుష్పం ప్రసాద వితరణ కార్యక్రమాలతో ముగిసాయి. సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో చిన్నారులు వారి తల్లిదండ్రులు పాల్గొని అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు శ్రీమతి లక్ష్మీరాజ్యం పలక,బలపాలు పుస్తకాలు,పెన్నులు, తీర్ధ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆదిత్య అధినేతలు నల్లమిల్లి శేషారెడ్డి,శ్రీమతి లక్ష్మీరాజ్యం దంపతులు,వైస్ చైర్మన్ ఎన్. సతీష్ రెడ్డి, ఆదిత్య అధినేతల బంధువులు వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ తో పాటు ఆదిత్య సిబ్బంది అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు,వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెంలో బాధితున్ని పరామర్శించిన తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట



తూర్పుగోదావరి జిల్లా గోకవరం:జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం తిరుమయాలపాలెం గ్రామానికి చెందిన వల్లేపల్లి శ్రీను ఇటీవల రోడ్డు ప్రమాదం ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు ఈరోజు వారి గృహంలో ఈరోజు పరామర్శించి యోగక్షేమలు అడిగి తెలుసుకున్న జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్.. పరామర్శించిన వారిలో ఎంపీటీసీ చక్రరావు,జనపరెడ్డి భాను,జల్లూరి భాను, పిడుగు మణికంఠ,గంటా తేజ,మాదారపు వీరబాబు,శంక వీరబాబు,రాజనాల శ్రీను, సూరపురెడ్డి నరేష్ పాల్గొన్నారు.

## కాండ్రేగుల గ్రామంలో బాధితున్ని పరామర్శించిన తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం కాండ్రేగుల గ్రామం జనసేన నాయకులు గంధం శ్రీనివాస్ గారు ఇటీవలే బైక్ ప్రమాదనికి గురై ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న జగ్గంపేట జనసేన ఇంఛార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఈ రోజు శ్రీను ను పరామర్శించి యోగక్షేమలు అడిగి తెలుసుకున్నారు.. ఈ కార్యక్రమం లో రాజనాల శ్రీను, మాదారపు వీరబాబు, సూరపురెడ్డి నరేష్,శంకం వీరబాబు, ఇతరులు ఉన్నారు

## కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో"జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం"

ప్రజాభూమి, కాకినాడ రూరల్




కాకినాడ సాధారణ ప్రభుత్వ ఆసుపత్రిలోలో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం సంధర్భంగా డా శైలజ ని ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం సంధర్భంగా ఆరోగ్య సంరక్షణలో మహిళా వైద్యులు చేసిన అమూల్యమైన సేవలను గుర్తించడానికి ఈ రోజు అంకితం చేయబడింది అని అన్నారు. వైద్యపరమైన పురోగతి, రోగుల సంరక్షణ మరియు ప్రజారోగ్య మెరుగుదలకు అవిశ్రాంతంగా దోహదపడుతున్న దేశవ్యాప్తంగా ఉన్న మహిళా వైద్యులను స్మరించుకోవడానికి, అభినందించడానికి ఇది మంచి రోజని అన్నారు . డా యేరూష మాట్లాడుతూ ఈ రోజు వైద్య వృత్తిలో మహిళలు పురుషుల కు ధీటుగా తమ వైద్య సేవలను సమర్ధవంతంగా నిర్వహించటం గర్వించదగ్గ విషయం అని అన్నారు.డా శైలజ మాట్లాడుతూప్రారంభ జాతీయ మహిళా వైద్యుల దినోత్సవాన్ని ఫిబ్రవరి 3, 2016న జరుపుకున్నారు అని,1849లో యునైటెడ్ స్టేట్స్‌లో వైద్య పట్టా పొందిన మొదటి మహిళ అయిన డాక్టర్ ఎలిజబెత్ బ్లాక్‌వెల్ పుట్టినరోజును పురస్కరించుకుని ఈ పవిత్రమైన తేదీని ఎంచుకున్నారని తెలిపారు వైద్య వృత్తిలో ఉన్న మహిళలు,ఆరోగ్య సంరక్షణ రంగంలో భవిష్యత్ మహిళలకు మార్గం సుగమం చేయాలని,సాంప్రదాయకంగా పురుషులు ఆధిపత్యం వహించే రంగాలలో లింగ అడ్డంకులను అధిగమించడం నుండి, ఆరోగ్య సంరక్షణలో మార్గదర్శక పరిశోధన మరియు అభివృద్ధి వరకు, మహిళా వైద్యులు ముఖ్యమైనపాత్ర పోషిస్తున్నారు,ఎక్కువ మంది మహిళలను మెడిసిన్ తీసుకోవడానికి ప్రోత్సహించడానికి మరియు సమాజంలో సానుకూల మార్పులను ప్రేరేపించడానికి ఇది ఒక గొప్ప రోజు అని అన్నారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ లు శ్రీవల్లి,సిరాజ్, నాగేంద్ర,చైతన్య భాను పాల్గొన్నారు.

## శ్రీ కుక్కుటేశ్వర స్వామి దేవస్థానంలో చిన్నారి చేత అధిక సంఖ్యలో అక్షరాభ్యాసం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

శ్రీ కుక్కుటేశ్వర స్వామి దేవస్థానంలో చిన్నారి చేత అధిక సంఖ్యలో అక్షరాభ్యాసం జరిగాయి.కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో శ్రీ ఉమా కుక్కుటేశ్వర రాజరాజేశ్వరి సమేత పాత గేయ క్షేత్రంలో సోమవారం వసంత పంచమి కావడంతో శ్రీ సరస్వతి దేవి ఆలయం సమక్షంలో చిన్నారి చేత తల్లితండ్రులు పురోహితులతో అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ అక్షరాభ్యాసంలో అధిక సంఖ్యలో చిన్నారి తల్లిదండ్రులు చిన్నారుల చేత.ఓం నమశ్శివాయ సిద్ధం నమామి అంటూ స్వామివారిని తలుచుకుంటూ సరస్వతి దేవి సమక్షంలో చిన్నారులకి అక్షరాభ్యాసం చేయించడం జరిగింది . తదుపరి పాత గేయ



క్షేత్రంలో శ్రీ కుక్కుటేశ్వర స్వామి వార్లు అమ్మవార్లను తల్లిదండ్రులు పిల్లలు శ్రీకుక్కుటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. అధిక సంఖ్యలో పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.శ్రీ కుక్కుటేశ్వర స్వామి వార్ల దేవాలయంలో అక్షరాభ్యాసం చేయించడానికి వచ్చిన పిల్లల తల్లిదండ్రులకు పాత గేయ క్షేత్రంలో అన్నప్రసాదాలు ఏర్పాటు చేయడం జరిగింది. దేవాలయం ఈవో శ్రీనివాస్ ఆలయ సిబ్బంది భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా భోజనాలు ఏర్పాటు చేశారు



## బొక్క బోర్లా పడిన వైకాపా :మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా

ప్రజా భూమి తుని

ఆనాడు అధికార మదమెక్కినమున్సిపల్ నామినేషన్ల పర్వం ఫ్యాక్షన్ రాజకీయాలతో విపక్షాన్ని భయభ్రాంతులకు గురి చేసిన వైకాపా నేతలకు ప్రజాస్వామ్య వాదులు నుంచి ఈసారి ఘోరపరాభవమే ఎదురయింది.తుని కౌన్సిల్ లో వైకాపా దే ఆదిపత్యం.కౌన్సిల్ అధికార పక్షం లో విపక్షం గొంతు వినబడుతున్న వేళ పూర్తి మెజార్టీ ఉన్నప్పటికీ వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడింది.కౌన్సిల్ లో అధికార వైకాపాలో లుకలుకలు పరాకాష్టకు చేరడంతో వైస్ చైర్మెన్ పదవి చేజారిపోతుందన్న భయం అధికార పక్షానికి వెంటాడింది.ఈ భయంతోనే ఎన్నికకు కూటమి దూరంగా ఉన్నా వైకాపాలో దోబూచులాడిన దాగుడుమూతల నేపధ్యంలో ఛైర్పర్సన్ వర్గం క్యాంప్ రాజకీయాలకు తెరలేపింది.తమను బలవంతంగా క్యాంప్ కు తరలించాలని, ప్రజా స్వామ్యం వాదులకు వైకాపా అసంతృప్తి వాదులు ఉప్పంటించారు.దీనిపై స్పందించిన లంక



సునీల్,సిద్దాంతపు సత్తిబాబు, కూరపాటి రఘు,బోడపాటి అప్పారావు, దిబ్బ గోవిందు,బోడపాటి కిరణ్ తదితరులు మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు.జగన్ ఫ్యాక్షన్ రాజకీయాలకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. ప్రజాస్వామ్యయుతంగా వైస్ చైర్మన్ ఎన్నిక జరిగితే తమకు అభ్యంతరం లేదని ,అంతేగాని గుడాయిజంతో ఎన్నిక జరిగితే అడ్డుకుంటామని ప్రజా స్వామ్యవాదులు స్పష్టం చేసారు.వైకాపా నేతలు గుంపులుగా రావడంతో ప్రజా స్వామ్య వాదులు ఓ అడుగుల ముందుకు వేసారు.పరిస్థితి ఉద్రిక్తం గా మారడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసారు.పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో వైస్ చైర్మన్ ఎన్నికను వాయిదా వేసారు.వైకాపా అంతర్గత విబేధాలు, కుమ్ములాట పరాకాష్టకు చేరడంతో బలం ఉన్నా వైస్ చైర్మన్ ఎన్నికను నిర్వహించడంలో వైకాపా చేతులెత్తేసింది. మున్సిపల్ ఎన్నికల్లో గుండాయిజం తో చెలరేగిన వైకాపాకు ఇప్పుడు తోక ముడక తప్పలేదు.ఎద్దు ఎల్లప్పుడూ ఒక వైపే పడుకోదు కదా... ప్రజా స్వామ్యం గెలవడంతో ప్రజాస్వామ్య వాదుల్లో హర్షం వ్యక్తం అవుతుంది.



## దాడి శెట్టి పై నిప్పులు చెరిగిన ఇనుగంటి రాజా సంధిప్రేలాపనలపై గణేష్ ధ్వజం

ప్రజా భూమి తుని

మీ నాయకత్వంలో అడ్డూ అదుపు లేని దమన కాండ... పేట్రేగిన హింసా కాండ.తుని కౌన్సిల్ లో మీ ఒంటెత్తు పోకడల ఫలితమే వైకాపా కౌన్సిలర్లల్లో అసంతృప్తి రగలిందని తుని మున్సిపల్ మాజీ చైర్మన్ ఇనుగంటి సత్యనారాయణ,మాజీ ఎమ్మెల్యే దాడిశెట్టిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.మున్సిపల్ ఎన్నికల్లో మీరూ మీ అనుచరులు సృష్టించిన దౌర్జన్యాలు, దాష్టీకాలు బహిరంగ రహస్యమే కదా,నీ కోలీకు కళ్ళల్లో ఆనంద చూసేందుకు ఈనాలుగేళ్ళల్లో కౌన్సిల్ లో మీ ఏకపక్ష నిర్ణయాలకు రగలిన కౌన్సిలర్లే ప్రజాస్వామ్యం పరిరక్షణకు మా దృష్టికి తీసుకొచ్చారని మరో సీనియర్ నేత మోతుకూరి వెంకటేష్ తో కలిసి ఇనుగంటి మీడియా సమావేశంలో పేర్కొన్నారు.గూండాలతో మున్సిపల్ ఆఫీస్ వద్ద మీ అనుచరులు వీరంగం సృష్టించాడం వల్లే వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడిందన్నారు.ఏమీ ఎరగనట్లు సంది ప్రేలాపనలు వాగితే సీన్ రివర్స్ అవుతుందని హెచ్చరించిన ఇనుగంటి ఇకపై మీ దౌర్జన్యాలకు చెల్లు చీటి తప్పదన్నారు వైకాపా ఐదేళ్ళపాలనలో అరాచకాలు, దౌర్జన్యాలతో తుని పట్టణ ప్రజలకు



శాంతి కరువైనందునే సార్వత్రిక ఎన్నికల్లో యనమల దివ్యకు పట్టణ ప్రజలు భారీ మెజార్టీని అందించారని టౌన్ టీడీపీ కార్యదర్శి మల్ల గణేష్ అన్నారు.టీడీపీ నేతలు ఇనుగంటి సత్య నారాయణ,మోతుకూరి వెంకటేష్ , కుక్కడపు బాలాజీ లతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడిన వైకాపా కిడ్నాప్ సంస్కృతి ఇంకా విడనాడలేదని మండిపడ్డారు.మున్సిపల్ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా కిడ్నాప్ లతో నిలవరించిన వైసీపీ ఇప్పుడు వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా వాళ్ళ కౌన్సిలర్ల నే కిడ్నాప్ చేసి ఎత్తుకెళ్ళిన నీచ స్థితిని వైసీపీ నేతలు ఇంకా మోస్తున్నారని ఎద్దేవాచేశారు.

## శ్రీ దుర్గా రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో అన్నదాన భవనం ప్రారంభించిన జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట మండలం రాజపూడి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ దుర్గా రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నారు. భక్తులు అన్న ప్రసాదం స్వీకరించడానికి అనువుగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నూతన అన్నదాన భవనం నిర్మించారు. ఈ అన్నదాన భవనాన్ని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సోమవారం ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నవీన్ కు తీర్థప్రసాదాలు, శ్రీ దుర్గా రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి వారి చిత్రపటాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బూ సాల కొండబాబు మాట్లాడుతూ రాజపూడి శివాలయానికి ప్రతి సోమవారం అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తున్నారని వారికి అన్న ప్రసాదం అందిస్తున్నామని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నూతన అన్నదాన భవనం నిర్మించి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే తిరుపతి





వెళ్ళడంతో నవీన్ ప్రారంభించడం జరిగింద ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, రాజపుడి సర్పంచ్ బూసాల విష్ణు, బుర్రి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి, బుపాలపట్నం ప్రసాద్, దేవస్థానం వైస్ చైర్మన్ పట్నాల బాల అచ్యుతరాయుడు, దేవస్థానం కమిటీ సభ్యులు కందుల శ్రీనివాసరావు, అడ్లబోయిన అప్పలరాజు (చంటి) నక్క వెంకటేశులు, బొడ్డు నాగేశ్వరరావు, బత్తుల కాటమస్వామి, పటని రాంబాబు, గజ్జల శ్రీనివాసరావు, గొర్రిపాటి భాను చందు (కార్తీక్) గ్రామ టిడిపి అధ్యక్షులు గనిశెట్టి సన్యాసిరావు, బత్తుల వెంకన్న, ముమ్మన దుర్గ, రాజపూడి హై స్కూల్ చైర్మన్ పెదగాడ శ్రీను అధిక సంఖ్యలో భక్తులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ లో అన్నదానం చేసిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

### ఈ వారం దాత మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గొంతిన శేషులు జ్ఞాపకార్థం వారి మనవడు సాయి కృష్ణ

ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు ఈ వారం జగ్గంపేట మండలం జే కొత్తూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గొంతిన శేషులు గారి జ్ఞాపకార్థం వారి మనవడు గొంతున సాయి కృష్ణ ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ ను కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్, ప్రారంభించి దాత సాయి కృష్ణ, శేషులు కుమార్తె నకిరెడ్డి మంగతో కలిసి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చాలని తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ స్ఫూర్తితో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జగ్గంపేటలో గత మూడు సంవత్సరాలుగా దాతల సహకారంతో



అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని ప్రభుత్వం జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, చల్లా రామ్మూర్తి, బుర్రి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి, భూపాలపట్నం ప్రసాద్, దాపర్తి సీతారామయ్య, బద్ది సురేష్, అడపా తాతాజీ, దేగల సత్తిబాబు, పోలినాటి ధర్మానందకుమారి, నకిరెడ్డి సూర్యవతి, కోడూరి రమేష్, ఎండి కాజా, గారపాటి మధు, గుడివాడ శివ, పాల్గొన్నారు.

## ప్రతి గ్రామం మోడల్ గ్రామాలుగా రూపాంతరం చెందే లా కృషి చేయాలి. ఎంపీడీవో నాతి బుజ్జి

ప్రజాభూమి గండేపల్లి.

గండేపల్లి మండలంలోని 18 గ్రామాలు మోడల్ గ్రామాలుగా తీర్చిదిద్దాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు.సోమవారం గండేపల్లి మల్లేపల్లి లో చెత్త నుండి సంపద కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడుతూ గ్రామాల్లోని పారిశుధ్యం మెరుగుపరిచి పంచాయతీరాజ్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు అన్ని గ్రామాలను మోడల్ గ్రామాలుగా రూపాంతరం చెందేలా తడి చెత్త ,పొడి చెత్త వేరుచేసి వర్మి కంపోస్ట్ తయారు చేసే విధంగా ఈ కేంద్రాలను తయారు చేయాలన్నారు. కంపోస్ట్ ప్రతి గురువారం అమ్మకం చేసే విధంగా ఉండాలని ప్రజలకు షెడ్లు నిర్వహణపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని, పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పంచాయతీ రాజ్ యాప్లో పారిశుధ్యం మంచినీటి సరఫరా అన్ని కార్యక్రమాలు నమోదు చేయాలని చెప్పారు




.ఈ పరిశీలనలో ఎంపీడీవో తో పాటు విస్తరణ అధికారి చంద్రశేఖర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామాలయం నిర్మాణానికి చెక్ అందజేసిన మంత్రి తండ్రి సత్యం

ప్రజాభూమి,కాజులూరు.



రామచంద్రపురం నియోజవర్గం కాజులూరు మండలం అద్రంగి ,పెదపాటిగరువు గ్రామంలోని నిర్మాణంలో ఉన్న శ్రీ కోదండ రామాలయాని దేవాదాయ శాఖ మంజూరు చేసిన రూ.3.63 లక్షల రూపాయలు చెక్కును రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం సోమవారం శ్రీ రామాలయం కమిటీ, గ్రామ పెద్దలకు అందజేశారు. శ్రీ కోదండ రామాలయం పనులు త్వరితగతిన పూర్తి కావాలని ఆయన ఈసందర్భంగా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ హిందూ దేవాలయాల అభివృద్ధి, పరిరక్షణ కోసం కూటమి ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుంటుందన్నారు. దేవాలయాలకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం పలు సౌకర్యాలు ఏర్పాటు చేసిందన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టటంతో పాటు దేవాలయాల్లో అందుతున్న సేవలు భక్తుల ద్వారా తెలుసుకునేందుకు క్యూఆర్ కోడ్ ను ప్రవేశపెట్టిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అద్రంగి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మత్స్యకారుల జీవన భద్రత పారిశ్రామిక వికాసం రెండు అవసరమే కాకినాడ జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

తొండంగి తీర సముద్రగర్భంలో దివిస్ సంస్థ డిసాలినేషన్ పైపులైన్ల పనులకు సహకరిస్తున్న మత్స్యకార సంఘాలు, కుటుంబాలకు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ధన్యవాదాలు తెలియజేశారు.

సోమవారం మద్యాహ్నం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, మత్స్యకార సంఘ ప్రతినిధులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివిస్ సంస్థ పారిశ్రామిక అవసరాల కోసం ఉప్పు నీటిని మంచినీరుగా మార్చి, మిగులు లవణ జలాన్ని తిరిగి సముద్రంలో విడిచి పెట్టేందుకు సీ బెడ్ లో 6 మీటర్ల లోతున సుమారు ఒకటిన్నర కిలోమీటర్ల పొడవున డీసాలినేషన్ పైపులైన్ పనులను నిన్నటి నుండి ప్రారంభించిందన్నారు. మరో 4,5 రోజులపాటు ఈ పనులు జరుగనున్నాయన్నారు. జిల్లా ప్రగతికి మత్స్యకారుల జీవన భద్రత, పారిశ్రామిక వికాసం రెండూ అవసరమేనని, వీటి మద్య సంతులనంతో అపోహలు, అనుమానాలు, భయాలకు తావులేని సుహృద్భావ వాతావరణంలో, పరస్పర అవగాహన, సహకారంతో ముందుకు సాగవలసిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఇందుకనుగుణంగా డిసాలినేషన్ పైపు లైన్ల ఏర్పాటుకు అవగాహనతో సహకరిస్తున్న మత్స్యకార సంఘాలకు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. తొండంగి మండలంలో 16 తీర గ్రామాలలో సుమారు 5 వేల మత్స్యకార కుటుంబాలు చేపల వేటపై ఆధారపడి జీవిస్తున్నాయని, వీరి ఆర్థిక స్థితిగతులను ఇప్పటికే సర్వే చేయడం జరిగిందన్నారు. అలాగే ఈ కుటుంబాలలో స్కిల్ డవలెప్మెంట్ సర్వే ప్రక్రియను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిర్వహించాల్సి ఉందన్నారు. తొండంగి తీర గ్రామాల్లోని మత్స్యకార కుటుంబాలు తరతరాలుగా కేవలం చేపలవేట పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, వేరే ఉపాధులకు, పనులకు వెళ్లడం లేదన్నారు. తొండంగి తీరంలో పరిశ్రమల ఏర్పాటు వల్ల వీరి జీవనంపై ఏవిధంగా, ఏమేరకు ప్రభావం ఉంటుందన్న విశ్లేషణ అవసరమని, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మంత్రి గారి సూచనల ననుసరించి ఈ విశ్లేషణ జరిపేందుకు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ చెందిన శాస్త్రవేత్తలు ఈ అంశంపై అధ్యయనం చేసారని, నెలరోజుల్లో నివేదిక అందనుందని ఆయన తెలిపారు. ఈ నివేదిక వచ్చాక తొండంగి తీర గ్రామాల మత్స్యకారులు, వారిలో విద్యావంతులతో ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. మత్స్యకార కుటుంబాలలో చదువుకున్న యువత ఉపాధి కోసం వేరేచోట్లకు వెళుతున్నారని, వారికి స్థానిక పరిశ్రమలలోనే ఉద్యోగాలు కల్పించాలని మత్స్యకార సంఘాలు కోరుతున్నాయన్నారు. ఇందుకు అనుగుణంగా తీరంలో ఏర్పాటౌతున్న పరిశ్రమలలో ఏఏ అర్హతలు ఉన్న వారికి, ఏఏ పోస్టులు కల్పించాలి, చదువు లేకున్నా తగు శిక్షణపై శారీరక శ్రమ ఆధారంగా చేయగలిగిన పోస్టులు తదిదర అంశాలను నిర్ణయించేందుకు జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ, నలుగురు స్థానిక మత్స్యకార ప్రతినిధులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసామని తెలిపారు. పరిశ్రమలు ప్రారంభమై రిక్రూట్ మెంట్లు నిర్వహించేపుడు ఈ కమిటీ ఆయా అర్హతలు కలిగిన యువతను నియామకాల కొరకు ప్రతి నెలా సూచించడం జరుగుతుందన్నారు.

జిల్లా మత్స్యకారుల సంఘ ప్రతినిధులు కోడ వెంకటరమణ, చొక్కా కాశీ విశ్వేశరరావు మాట్లాడుతూ దివిస్ పరిశ్రమ సముద్రంలో వదిలే వ్యర్థాలవల్ల మత్స్యసంపద నశించిపోయి, 16 గ్రామాలకు చెందిన 2వేల మంది మత్స్యకారకులు జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి ఎదురౌతుందని, తమ జీవన భద్రతకు కొన్ని డిమాండ్లను దివీస్ సంస్థ అంగీకరించాలన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి మత్స్యకార కుటుంబానికి నెలకు 15 వేల రూపాయలు చొప్పున శాశ్వతంగా ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం ఇవ్వాలని, 10 లక్షల వరకు చికిత్సలు కల్పించే హెల్త్ కార్డులు ఇవ్వాలని, చిన్న తెప్పలకు 1.50 లక్షలు, బోటుకు 3.00 లక్షలు, అలివి వలలకు 3.00 లక్షలు చొప్పున పరిహారం అందించాలని కోరుతూ తమ డిమాండ్ల పత్రాన్ని జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. ఈ డిమాండ్లపై దివిస్ సంస్థతోను, ప్రభుత్వ స్థాయిలోను చర్చించి నిర్ణయాలను తెలియజేస్తామని కలెక్టర్ వారికి తెలియజేసారు.

ఈ సమావేశంలో మత్స్యశాఖ డిడి కరుణాకరరావు, మత్స్యకార ప్రతినిధులు చొక్కా అప్పారావు, చొక్కా జగన్నాధం, ఒంటిమామిడి గ్రామ సర్పంచ్ అంగులూరి సుధాకర్, గంటా లక్ష్మణబాబు, సూరాడ గోపీ తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్ గా అసిస్టెంట్ కలెక్టర్ భావన భాధ్యతలు

ప్రజా భూమి సామర్లకోట,

సామర్లకోట మున్సిపల్ కార్యాలయం నందు అసిస్టెంట్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన ఇండిపెండెంట్ కమీషనర్ గా భాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు మున్సిపల్ పాలన, విధుల పై అవగాహనకు గానూ ఈనెల 3వ తేదీ నుంచి 23వ తేదీ వరకు 20 రోజులు పాటు ఇండిపెండెంట్ కమిషనర్ గా విధులు నిర్భర్తించ నున్నారు. దానికి గానూ సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు సామర్లకోట మున్సిపాలిటీ లో ఆమె బాధ్యతలు చేపట్టారు. కార్యాలయానికి విచ్చేసిన సందర్బంగా మున్సిపల్ కమిషనర్ ఎ శ్రీవిద్య ఆధ్వర్యంలో అధికారులు పుష్పగుచ్చాన్ని అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్యాలయంలో అసిస్టెంట్ కలెక్టర్ భావన మున్సిపాలిటీ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులను పరిచయం చేసుకుని వారి విధులు, మున్సిపల్ చట్టాలపై అడిగి తెలుసుకున్నారు.



# మంత్రి సుభాష్ వీరాభిమాని తిరుమలకు పాదయాత్ర:సుందరపల్లి నుంచి తిరుమల వరకు నడక ప్రారంభం.

**గత సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించాలని మొక్కు**

**కొబ్బరికాయ కొట్టి పాదయాత్ర ప్రారంభించిన మంత్రి సుభాష్.**

ప్రజాభూమి, రామచంద్రపురం.



కె.గంగవరం మండలం సుందరపల్లి గ్రామానికి చెందిన రంకిరెడ్డి మణికంఠ అనే యువకుడు తిరుమల శ్రీవారి దర్శనానికి పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ పాదయాత్ర తన కోర్కెలు తీర్చమని మొక్కెందుకో తన బంధువుల కష్టాలు తీర్చమని కాదు సుమీ తన అభిమాన నాయకుడు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ వాసంశెట్టి సుభాష్ గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో రామచంద్రపురం నియోజకవర్గం నుంచి విజయం సాధించాలని కోరుతూ అప్పట్లో తిరుమల శ్రీవారికి మొక్కుకున్నాడు. ఆ యువకుని న్యాయమైన కోరికను కరుణించిన ఆ శ్రీవారు రామచంద్రపురం నియోజకవర్గ ప్రజల ద్వారా ఆ యువకుని కోరిక తీర్చారు. గత సార్వత్రిక ఎన్నికల్లో రామచంద్రపురం నియోజవర్గం నుంచి తన అభిమాన రాజకీయ నాయకుడు శ్రీ వాసంశెట్టి సుభాష్ సుమారు 28 వేల ఓట్లు భారీ మెజారిటీతో గెలుపొందారు. ఆ తర్వాత అనూహ్యంగా క్యాబినెట్లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. నా కోరిక తీర్చావా స్వామి అంటూ ఆ అభిమాని మణికంఠ ఆనందానికి అవధులు లేవు. తన మొక్కు తీర్చుకునేందుకు నడక యాత్ర చేపడుతూ మంత్రి సుభాష్ ను ఆహ్వానించి, ఆశీస్సులు తీసుకుని గ్రామ పెద్దల సమక్షంలో సోమవారం ఉదయం తిరుమలకు బయలుదేరారు. ముందుగా సుందరపల్లి గ్రామంలో ఉన్న శ్రీ ఆంజనేయస్వామి సన్నిధిలో పూజలు చేసి మంత్రి సుభాష్ తో తిరుమలకు పాదయాత్ర ప్రారంభించారు. మంత్రి సుభాష్ చేస్తున్న సేవా కార్యక్రమాలు, మానవత్వం పట్ల రామచంద్రపురం నియోజవర్గంలోని ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్న తరుణంలో, మరో వీరాభిమాని సుమారు 600 కిలోమీటర్లు మంత్రి సుభాష్ క్షేమం కోరుతూ పాదయాత్ర చేపట్టడం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో చర్చనీయాంశమైంది. ఎంత అభిమానం లేకుండా 600 కిలోమీటర్లు పాదయాత్ర చేపడతాడంటూ మణికంఠ అభిమానాన్ని పలువురు ప్రశంసిస్తున్నారు. సామాన్య ప్రజల్లో మంత్రి సుభాష్ సంపాదించుకున్న మంచి పేరుకు ఈ సంఘటన ఉదాహరణగా నిలుస్తుంది అనడంలో సందేహం లేదు.

# గెలుపే లక్ష్యం...ఐక్యతే మన బలం....!ఎమ్మెల్సీ అభ్యర్థి 'పేరాబత్తుల'ను బారీ మెజార్టీతో గెలిపిద్దాం.

**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై దిశా నిర్దేశం చేసిన మంత్రి సుభాష్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ.**

ప్రజాభూమి, రామచంద్రపురం.



ఈ నెల 27న జరగనున్న ఉభయగోదావరి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి పార్టీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను బారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు గన్ని కృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం రామచంద్రపురంలో గల లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో ఎమ్మెల్సీ ఎన్నికలపై జరిగిన అవగాహన సమావేశంలో ఇరువురు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. తొలుత ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు గన్ని కృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని కూటమి పార్టీ బలపరిచిన అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి కూటమి ఐక్యతను మరోసారి సాటి చెప్పాలని పిలుపునిచ్చారు. రామచంద్రపురం నియోజకవర్గం భిన్న పరిస్థితులను కలిగి ఉందని, మంత్రి వాసంశెట్టి సుభాష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించిన నేపథ్యంలో అదేరీతిగా ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ ను కూడా గెలిపించాలని కోరారు. ప్రతి గ్రాడ్యుయేట్ ఓటర్ దగ్గర కెళ్ళి కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ కూటమి అభ్యర్థికి ఓటు వేసేలా కృషి చేయాలన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ చదువుకున్న విద్యావంతులంతా కూటమి పక్షాన ఉన్నారని, గత సార్వత్రిక ఎన్నికల్లో విద్యావంతులే కూటమి ప్రభుత్వ పక్షాన నిలబడి విజయం అందించారన్నారు. ఏ ఎన్నిక వచ్చినా గెలిచినప్పుడే సుస్థిర పాలన ఉంటుందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని ఇబ్బందులను అధిగమించి సుపరిపాలన దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. రామచంద్రపురం నియోజవర్గంలో సుమారుగా 9780 మంది పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకున్నారని, వీరిలో సుమారు 2500 మంది ఉద్యోగాల నిమిత్తం ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్నార న్నారు. వీరందరిని సమన్వయపరుస్తూ ప్రతి ఓటరు ఓటుహక్కు వినియోగించేలా ఫోన్ ద్వారా, నేరుగా కలిసి కృషి చేస్తున్నామన్నారు. ఈ నెల 5వ తేదీ వరకు ఓటు నమోదు చేసుకునే అవకాశం ఉన్నందున మరిన్ని ఓట్ల నమోదుకు కృషి చేయాలని కోరారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పింఛన్లు పంపిణీ, ఏడు మాసాల కాలంలో రాష్ట్రానికి సుమారు రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, వీటి ద్వారా 5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి కుంటుపడిందని, స్వర్ణాంధ్ర సృష్టికర్త, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ ల కృషితో రాష్ట్రం పురోభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు. ఈ ఎన్నికలు కూటమి ఐక్యతకు నిదర్శనంగా నిలిపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ అవగాహన కార్యక్రమానికి టిడిపి పట్టణ అధ్యక్షులు కడియాల రాఘవన్ అధ్యక్షత వహించగా, ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, కూటమి నాయకులు, మంత్రి వాసంశెట్టి సుభాష్ గారి తండ్రి వాసంశెట్టి సత్యం తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజవర్గంలోని కూటమి నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రిపబ్లిక్ అండ్ పార్టీని బలోపేతం చేయాలి: మానవ హక్కుల సంఘం నేత ప్రముఖ న్యాయవాది ముప్పల సుబ్బారావు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




షెడ్యూల్డ్ కులాల సమాఖ్యలో నెలకున్న సమస్యల అంశాలను ప్రస్థావిస్తూ రాజ్యాంగ సృష్టి కర్త డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన రిపబ్లికన్ పార్టీని దళిత, గిరిజన ప్రజలు ఆదరించి అధికారం భాగస్వమ్యం అయ్యేవిధంగా రీపబ్లికెన్ పార్టీని బలోపేతం చేయాలని మానవ హక్కుల సంఘం నేత, ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ళ సుబ్బారావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక సూర్య కళామందిరంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పిట్టా వర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర స్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని పార్టీలు అధికారం చేపట్టినా సామాన్యులకు న్యాయం అందని ద్రాక్షగానే మిగిలిన పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.అధికార వ్యామోహంతో న్యాయ వ్యవస్థలో రాజకీయ నాయుకులు జోక్యం కారణం గా న్యాయం జరగక పేద, మధ్యతరగతి ప్రజలు జైల్లో మగ్గుతున్నారని అన్నారు. న్యాయ వ్యవస్థలో లొసుగులు అడ్డం పెట్టుకుని ధనికులు నేరాలు చేసి దర్జాగా విలాస వంతమైన జీవితం గడుపుతున్నారని తెలిపారు. దళితుడైనా డ్రైవర్ సుబ్రహ్మణ్యం ను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబు కేసు ఉదాహరణ గా చెప్పొచ్చు అన్నారు. ఇక్కడ హతుడు దళితుడని. ఇదే విషయంలో వై యస్ జగన్ పై దాడి కేసులో ముద్దాయి కోడికత్తి శ్రీను కూడా దళితుడే అని కానీ చట్టం, న్యాయం ఈ ఇద్దరు విషయంలో వ్యవరించిన తీరులో వివక్ష స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు. అక్కడ బాధితుడు, ఇక్కడ ముద్దాయి దళితులే కష్టాల భారిన పడడం కళ్ళముందు కనిపిస్తుందని అన్నారు. దళితులు, పేదలు చట్టాలు, న్యాయం పట్ల అవగాహన కలిగి జాతిని చైతన్యం కలిగించడంలో కీలక పాత్ర పోషించాలి అంటే రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియాను క్షేత్ర స్థాయి నుండీ బలోపేతం చేయాల్సిన అవశ్యకత ఉందన్నారు.

# జాతీయస్థాయి గిరిజన ఆదివాసి సాంస్కృతిక మహోత్సవములు

## గోడపత్రికలు ఆవిష్కరించిన ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాజమండ్రి నందు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఎన్.టి.ఆర్ కన్వెన్షన్ ఆడిటోరియం నందు ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి ఆదివాసి సాంస్కృతిక మహోత్సవములు గోడ పత్రికలను ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టీ.ఎస్.ఎఫ్) నాయకులు ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం లో సోమవారం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ భారతదేశంలో గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలతో పాటు ఆదివాసి గిరిజన ప్రజలదేనని వారన్నారు.రాజానగరం లోనీ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో జరిగే జాతి స్థాయి గిరిజన సాంస్కృతిక మహోత్సములు కార్యక్రమాన్ని గిరిజన విద్యార్థులు, ఆదివాసీ ప్రజలు పాల్గొని ఆదివాసీ సంస్కృతులను, సాంప్రదాయాలను ప్రపం చానికి చాటి చెప్పాలని వారు అన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు మల్లి భాస్కర్, జాతీయ అధ్యక్షులు కె.అక్కుల పునాయక్, ప్రధాన కార్యదర్శి మూడవతు విష్ణునాయక్, జాతీయ ప్రధాన కార్యదర్శి పల్లాల రాజకుమారరెడ్డి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు ఆర్.సుమిత్, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు సుదర్శన్, విశ్వవిద్యాలయ విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపకులు,ప్రసాద్ నాయక్, చిన్న, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైల్వే బడ్జెట్‌లో రాష్ట్రానికి రికార్డు స్థాయిలో కేటాయింపులు

## - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం :

రైల్వే బడ్జెట్‌లో మన రాష్ట్రానికి రికార్డు స్థాయిలో కేటాయింపులు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. ఏపీలో రైల్వే అభివృద్ధికి రూ.9,417 కోట్లు కేటాయించారని తెలిపారు. ఈ కేటాయింపులు యూపీఏ కంటే 11 శాతం ఎక్కువని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో 73 స్టేషన్ల రూపురేఖలు మార్చేదిశగా ఈ బడ్జెట్‌లో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే రూ.8,455 కోట్లు రైల్వే ప్రాజెక్టులు మంజూరయ్యాయని, ఏపీకి మరిన్ని నమోభారత్, వందేభారత్ రైళ్లు – రైళ్ల వేగం పెంచేందుకు చర్యలు తీసుకోనున్నారని పేర్కొన్నారు. కొత్త టెక్నాలజీతో రైల్వేల అభివృద్ధి, ఏపీలో అనేక రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 16 జిల్లాల మీదుగా 8 వందే భారత్ రైళ్లు ప్రయాణిస్తున్నాయని, వాటి సంఖ్యను ఇంకా పెంచే దిశగా రైల్వే శాఖ ఆలోచనలు చేస్తోందన్నారు. రెండు రోజుల క్రితం కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్, ఇప్పుడు ప్రవేశపెట్టిన రైల్వే బడ్జెట్‌లో మన రాష్ట్రానికి రికార్డు స్థాయిలో కేటాయింపులు చేయడం సంతోషంగా ఉందన్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం మరింత పురోగాభివృద్ధి సాధిస్తుందనడంలో ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు.

## బొందలకుంట విలేజ్ హెల్త్ క్లినిక్, ఆకస్మిక తనిఖీ

ప్రజాభూమి ముద్దనూరు



మండల పరిధిలోని బొందలకుంట విలేజ్ హెల్త్ క్లినిక్ ను సోమవారం జిల్లా వైద్య, టాస్క్ ఫోర్స్ గణాంక అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా గణాంకాల అధికారి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీ జరిగింది. సమంత రికార్డులను తదితర అంశాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఐ రిస్క్ గర్భిణీ స్త్రీలు అంగన్వాడి కేంద్రాలలో లభించే పాలు గుడ్లు, చిక్కిలు, బాలామృతం లాంటి ఆహారంతో పాటు ఆకుకూరలు ఖనిజాలు లవణాలు విటమిన్స్ ప్రోటీన్స్ లాంటి ఆహారం తీసుకోవాలన్నారు. అలాగే బొందల కుంట పరిధిలో ఉన్న కిశోర బాల బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించి రక్తహీనత ఉన్నవారికి తగు సూచనలు ఇచ్చారు. అనంతరం జిల్లా పబ్లిక్ హెల్త్ నర్సింగ్ అధికారి అరుణకుమారి మాట్లాడుతూ గర్భిణీలు ఐరన్, కాల్షియం మాత్రలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీ అయ్యేందుకు చర్యలు తీసుకుంటూ రక్తహీనత రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత సంబంధిత ఏఎన్ఎంల సిహెచ్ వలదే అని జిల్లా హెల్త్ ప్రోగ్రాం అధికారి నారాయణ అన్నారు. అనంతరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ నెలలో జరిగే ప్రపంచ నులిపురుగుల దినోత్సవం లో అన్ని పాఠశాలలో ని విద్యార్థినీ విద్యార్థులకు అంగన్వాడి సెంటర్లలో నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపగణంకాల అధికారి జాకోబ్, రాజశేఖర్ శోభకుమారి రామారావు, లక్ష్మీదేవి సరోజా దేవి విజయ కుమారి సిహెచ్వోలు కరిముల్లా దివ్య వెన్నెల సన భారతి తదితరులతో పాటు ఆశ వర్కర్లు ఉన్నారు.

## ఫుడ్ కోర్టును అన్ని విధాల అభివృద్ధి చేస్తాం :డీఎఫ్ఓ వినీత్ కుమార్

### - గదులకు అద్దె తగ్గించాలన్న వేలూరు శ్రీనివాస్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని రాణి తోపులో గత ప్రభుత్వంలో అభి వృద్ధి పనుల్లో భాగంగా సుమారు లక్షల వ్యయంతో 15 గదులను నిర్మించారు. ఆ గదులు కు సంబంధించి అధికారులు అద్దెలు 3000 రూపాయలు పెట్టారు. వ్యాపారాలు జరగక అద్దెలు కట్టలేక గదులలో ఉన్నవారు చాలామంది ఖాళీ చేసి వెళ్లిపోయారు. ఇప్పుడు ఆ గదులకు సంబంధించి అద్దెలు వేయి రూపాయలు చేసి చేస్తే అన్ని గదులు పూర్తవుతాయని కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి ఆయనను కోరారు. ఇందుకు వెంటనే ఆయన స్పందించి రూముల గదులకు సంబంధించి అద్దెలు తగ్గిస్తానని దీనికి సంబంధించిన మెయింటెనెన్స్ కూడా గదులు అద్దెకు తీసుకునే వారే చూసుకోవాలన్నారు. ఈ ఫారెస్ట్ కు సంబంధించి అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ రెండు సంవత్సరాలు ఇంతవరకు ఆ పోస్టులో ఎవరు రాలేదని ఆ పోస్ట్ ఫిల్ అప్ చేయాలని ఆయనకు తెలిపారు. తొందర్లోనే అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ ను వేస్తామని తెలిపారు.

## కేంద్ర బడ్జెట్ తో రాష్ట్రానికి మరింత ఊరట లభించింది

### - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ తో ఏపికి మరింత ఊరట లభించిందని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ తెలిపారు. సోమవారం పట్టణంలోని కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2025 బడ్జెట్ లో ఏపికి దక్కిన కేటాయిం పుల్లో ప్రముఖ మైనవని చెప్పా రు.పోలవరానికి రూ. 5936 కోట్లు రూపాయలు గతంతో పోలిస్తే రూ. 424 కోట్లు అదనంగా కేటాయింపు జరుగిందని చెప్పారు. విశాఖ ఉక్కు కు సంబంధించి 2024-25 కేటాయింపుల్ని రూ. 620 కోట్ల రూపాయలు నుంచి 8,622 కోట్ల రూపాయలు పెంచడం ద్వారా హర్షం వ్యక్తంచేశారు. కిసాన్ క్రెడిట్ కార్డు లపై 2025-26 సంవత్సరానికి సంబంధించి రూ. 3,295 కోట్ల రూపాయల కేటాయింపు అమలులోకి తెచ్చిన కేంద్ర ప్రభుత్వం ప్యాకేజీ 4/% వడ్డీతో రూ. 5 లక్షల వరకు రుణ పరిమితి ఇచ్చిందని తెలిపారు. 2025 బడ్జెట్ లో కేంద్ర ప్రభుత్వం ఆమోదించినందుకు ప్రధాని నరేంద్ర మోడీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు, ఇవి సాధించినందుకు కృషి చేసిన ఏపి సిఎం చంద్రబాబు కు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశంలో జనసేనపార్టీ నాయకులు నాగ మల్లికార్జున, మహేష్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల పట్టణంలోని అహోబిలాపురం పాఠశాలలో 36వ జాతీయ రహదారి వారోత్సవాలలో భాగంగా పులివెందుల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపరాదని, అలా నడిపి ఏవైనా ప్రమాదాలు జరిగితే మైనర్ల తల్లిదండ్రులకు జైలు శిక్ష పడుతుందన్నారు. ఇప్పటి నుంచే రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం రోడ్డు భద్రత గురించి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ చంద్రశేఖర రావు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## చెరువు కాలువల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలి

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు కాలువల మరమ్మతులకు ప్రభుత్వం వెంటనే కోటి రూపాయలు నిధులు మంజూరు చేయాలని ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు సంఘ వైస్ చైర్మన్ కట్టా యానాదయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ మేరకు ఒంటిమిట్ట తహసిల్దార్ రవణమ్మకు సోమవారం వినతి పత్రాలు అందించారు ఒంటిమిట్ట చెరువు కింద 1450 ఎకరాల భూమి ఆయకట్టు ఉందన్నారు ఒంటిమిట్ట అలువంక కాలువలకు పూడికలు గండ్లుకంప చెట్లుతొలగింపు మరమ్మతులు చేపట్టాలన్నారు ఒంటిమిట్ట చెరువు కింద మలకాటిపల్లె సాలా బాదు పాసి మల్లెకాలువ రాజుల కాలువ బుగ్గ వంక కాలువ పెద్దకొత్తపల్లె తోటపల్లి కాలువలు మరమ్మత్తు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు ఉపాధి హామీ పథకం ద్వారా కాలువలకు మరమ్మతు పనులు పూడికలుచేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ మండల మాజీ అధ్యక్షులు గఫార్ రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

## దస్తగిరి రెడ్డి పై దాడి కేసులో ముగ్గురు అరెస్టు :వివరాలు వెల్లడించిన డిఎస్పి మురళి నాయక్

ప్రజాభూమి, పులివెందుల



గత నెల 29వ తేదీన తొండూరు పెట్రోల్ బంక్ వద్ద దస్తగిరి రెడ్డి పై దాడి కేసులో ముగ్గురు ముద్దాయిల ను అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి మురళి నాయక్ తెలిపారు. సోమవారం అర్బన్ పోలీస్ స్టేషన్ లో డి. ఎస్. పి మురళి వివరాలను వెల్లడించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం చీనీ చెట్లకు కరువు పని బిల్లు లు చేయించే విషయమై భాస్కర్ రెడ్డి అడ్డుపడు తున్నాడని, దస్తగిరి రెడ్డి వర్గీయులు భాస్కర్ రెడ్డి పై దాడి చేయడం జరిగిందన్నారు. అప్పట్లో దాడికి సంబంధించి తొండూరు పోలీస్ స్టేషన్ లో కేసు కూడా నమోదు అయిందన్నారు. ఇది మనసులో పెట్టుకొని దస్తగిరి రెడ్డిని ఎలాగైనా అంతం అందించాలని బాల ఓబుల్ రెడ్డి,భాస్కర్ రెడ్డి లు పథకం పన్నారన్నారు గత నెల 29న సొంత పని నిమిత్తం పులివెందులకు వచ్చి పని చేసుకుని తిరిగి గ్రామానికి వెళుతున్న సమయంలో పులివెందుల జేఎన్టీయూ సమీపంలో ఇనగనూరు గ్రామానికి చెందిన మొరంరెడ్డి సమరసింహా రెడ్డి, మొరంరెడ్డి హరి కిషోర్ రెడ్డి , మొరంరెడ్డి బాల ఓబుల్ రెడ్డి, భాస్కర్ రెడ్డిలు కాపుకాసి దస్తగిరి రెడ్డి పై దాడి పాల్పడ్డారన్నారు దస్తగిరి రెడ్డి ప్రాణ భయంతో వారి నుంచి తప్పించుకొని తన ద్విచక్ర వాహనంలో తొండూరు వైపు వెళ్తుండగా ముద్దాయిలు దస్తగిరి రెడ్డి ని వెంటాడి తొండూరు పెట్రోల్ బంక్ సమీపంలో ఇనుప రాడ్లతో దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి అన్నారు. దస్తగిరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. సోమవారం పులివెందుల రూరల్ సీఐ రమణ ఆధ్వర్యంలో సింహాద్రిపురం ఎస్సై తులసి నాగ ప్రసాద్ , తొండూరు ఎస్సై చిన్న ఓబన్న లు తొండూరు మండలం సైదాపురం క్రాస్ లో ఉన్న ముగ్గురు ముద్దాయిల ను గుర్తించి అరెస్టు చేయ డం జరిగిందన్నారు. అరెస్ట్ చేసిన నిందితులను మెజిస్ట్రేట్ కోర్టు ఎదుట హాజరు పరుస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కేసులో మరో ముద్దాయి అయిన భాస్కర్ రెడ్డి ప్రస్తుతం పరారీలో ఉన్నాడని తొందర్లోనే అతడిని అరెస్టు చేస్తామని ఆయన తెలిపారు. అలాగే దస్తగిరి రెడ్డి దాడి అనంతరం బాల ఓబుల్ రెడ్డి తోటలో ఉన్న చీని చెట్లను దస్తగిరి రెడ్డి వర్గీయులు నరికి వేశారని ఫిర్యాదు చేశారని, దీనిపై విచారణ చేపట్టి నిందితులను అరెస్టు చేస్తామని ఆయన తెలిపారు. పులివెందుల సబ్ డివిజన్ పరిధిలో ఫ్యాక్షన్ గ్రామాలపై గట్టి నిగా ఉంచామని, ఎలాంటి ఫ్యాక్షన్ హత్యలు జరిగిన ఉపేక్షించే ప్రసక్తి లేదని హెచ్చరించారు.

## మహానీయుల సూక్తులను ఆచరణలో పెట్టాలి

- అన్ని సంపదలోకెల్లా విద్యా సంపద గొప్పది
- వందల కోట్లు విలువ చేసే స్థలాన్ని దానం చేయడం గొప్ప విషయం
- మాజీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ ఎన్.తులసిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



స్వామి వివేకానంద, మహాత్మాగాంధీ, మదర్ థెరిస్సా, ఏపిజె అబ్దుల్ కలాం తదితర మహానీయుల సూక్తులను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి, మాజీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక తల్లిశెట్టి శేషమ్మ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల 55వ వార్షికోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు డబ్బు, బంగారం, ఇళ్లు, భూములు, స్థలాలు ఇచ్చే అన్ని సంపదలోకెల్లా విద్యా సంపద గొప్పదని తెలిపారు. అలాంటి సంపదను తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇవ్వాలని కోరారు. అలాగే కొన్ని వందల కోట్లు విలువ చేసే స్థలాన్ని తల్లిశెట్టి కుటుంబీకులు పాఠశాల కోసం దానం చేయడం గొప్ప విషయమన్నారు. అంతేకాకుండా వేంపల్లె సర్పంచ్ ఆర్. శ్రీనివాసులు మాట్లాడుతూ బాలికలకు విద్యా చాలా ముఖ్యమని, గతేడాది ఈ పాఠశాల నుంచి 16 మంది బాలికలు ట్రిపుల్ ఐటీకీ ఎంపిక కావడం గర్వకారణమన్నారు. విద్యా, క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థల దాతల కుటుంబీకులు, ఎంఇఓ స్టాలిన్, హెచ్ఎం శివమునెమ్మ, ఇంఛార్జి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు ధర్నారెడ్డి, సంగమేశ్వరరెడ్డి, రాజశేఖర్, వార్డు సభ్యుడు అంజీ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలి

### ఫీజు పోరు పోస్టర్లు విడుదల చేసిన వైకాపా నాయకులు

ప్రజాభూమి, పులివెందుల



కూటమి ప్రభుత్వంలో మోసపోతున్న విద్యార్థులకు అండగా ఈనెల 5న వైయస్సార్సీపి ఆధ్వర్యంలో నిర్వహించే ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని పులివెందుల నియోజకవర్గం వైకాపా నాయకులు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, మాజీ చైర్మన్ రసూల్, జెసిఎస్ ఇంచార్జ్ లు పార్నపల్లె కిషోర్,చంద్రమౌళి,వైకాపా నాయకు లు సాంబశివారెడ్డి, బయపరెడ్డి, మరక శివకృష్ణా రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సురేష్ రెడ్డి (చంటి), లింగాల మండల కన్వీనర్ అంబకపల్లె బాబురెడ్డి లు పిలుపునిచ్చారు. సోమవారం బాకరా పురంలోని వైయస్ జగన్ క్యాంపు కార్యాలయంలో వారు ఫీజు పోరు పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈనెల 5వ న జరగనున్న ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు 3900 కోట్ల బకాయిలు చెల్లించకుండా చంద్రబాబు వేధిస్తున్నారని,2014-19 లో కూడా చంద్రబాబు ఇలాగే బకాయిలు పెడితే వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక రిలీజ్ చేశారని వారన్నారు. చంద్రబాబు వ్యవహార శైలి ఎప్పుడు ఇలాగే ఉంటుందని, గడిచిన ఎనిమిది నెలలోనే తీవ్ర వ్యతిరేకత వచ్చిందని వారన్నారు. చంద్రబాబు 420 అంటూ విమర్శలు వస్తున్నాయని, వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ నిధులు ఇవ్వకపోతే పోరాటం తీవ్ర రూపం చేస్తామని వారు హెచ్చరించా రు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, పద్మనాభ రెడ్డి, వీరారెడ్డి, నాగరాజు, రెడ్డి సంఘ అధ్యక్షుడు సురేంద్రరెడ్డి, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాహితీ టైల్స్ మాల్ లో ప్రజలకు అందుబాటు ధరలో టైల్స్

ప్రజాభూమి, ప్రొద్దుటూరు





సాహితీ టైల్స్ మాల్ లో ప్రజలకు అందుబాటు ధరలో టైల్స్ లభిస్తాయని సాహితి టైల్స్ మాల్ ఓనర్లు శ్రీనివాసులు, ప్రవీణ్ తెలిపారు. స్థానిక టూ టౌన్ బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సాహితీ టైల్స్ మాల్ ను సోమవారం ప్రముఖ బుల్లితెర యాంకర్ రష్మీ గౌతమ్, టాలీవుడ్ నటుడు మహేష్ విట్టా, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాల్ యాజమాన్యం మాట్లాడుతూ తమ సాహితీ టైల్స్ మాల్ లో ప్రొద్దుటూరు ప్రజలకు పేద మధ్యతరగతి అన్ని వర్గాలకు అందుబాటు ధరలలో స్క్వేర్ ఫీట్ 40 రూపాయల నుండి 2000 రూపాయల వరకు టైల్స్ అందుబాటులో ఉన్నాయని వివరించారు. ప్రజలు సందర్శించి వారికి నచ్చిన మోడల్స్ ను ఎంపిక చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు లోని టూ టౌన్ బైపాస్ రోడ్డు లో ప్రారంభించిన సాహితి టైల్స్ షోరూం, రాయలసీమలోనే అతిపెద్ద టైల్స్ షోరూమ్ అని కొనియాడారు. వివిధ మహానగరాలకు ధీటుగా ప్రొద్దుటూరులోనే సాహితీ టైల్స్ యాజమాన్యం ఏర్పాటు చేయడం చాలా మందికి ఉపయోగకరమన్నారు. ప్రతి ఒక్కరికి సొంతింటి కల అనేది ఉంటుందని ఆ కలను సాకారం చేసుకోవడం లో భాగంగా సాహితీ టైల్స్ మాల్ లో వివిధ మోడల్స్, డిజైన్స్ అందరికీ నచ్చే అభిరుచులలో టైల్స్ లభిస్తాయని తెలిపారు. అనంతరం సాహితీ టైల్స్ యాజమాన్యం వారిని అభినందించి వారి వ్యాపారం దిన దినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సినీ నటి రేష్మి గౌతమ్ ను చూడడానికి ప్రజలు తండోపతండాలుగా రావడం జరిగింది. రష్మీ గౌతమ్ మాట్లాడుతూ తాను గతంలో నాలుగైదు సార్లు ప్రొద్దుటూరుకు విచ్చేశానని ఇక్కడి ప్రజల అభిమానం మరువలేనిది అన్నారు. భవిష్యత్తులో మరికొన్నిసార్లు ఇక్కడికి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ముక్తియార్, కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, నాయకులు చౌటపల్లె రమణా రెడ్డి , రామచంద్రా రెడ్డి, జనసేన నాయకులు సుంకర మురళి, మంచి శివ, చెన్నయ్య, కులాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## రేపటి వైసిపి ఫీజు పోరు పై గోడపత్రాల ఆవిష్కరణ

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:




రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈనెల5న జిల్లా కేంద్రాలలోని కలెక్టర్ కార్యాలయం ఎదురుగా తలపెట్టిన ఫీజు పోరు కార్యక్రమం సంబంధించిన గోడపత్రాన్ని సోమవారం వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నర్సింహారెడ్డి స్థానిక వసంతపేటలోని వైసీపీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు గడుస్తున్నా విద్యార్థుల గురించి ఆలోచించడం లేదని, వారికి ఈ విద్యా సంవత్సరానికి రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ అమలు చేయకపోవడం దారుణమని విమర్శించారు. గత ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు అమలు చేస్తానంటూ ప్రజలను నమ్మబలికి ఓటు వేయించుకుని అధికారం చేపట్టిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోసారి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈనెల 5న ప్రతి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదురుగా నిరసన కార్యక్రమం తలపెట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొనడమే కాకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని పోరాటం చేస్తే తప్పా ఫీజు రియంబర్స్మెంట్ పథకం అమలు కాదని ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వైసీపీ పట్టణ అధ్యక్షులు 32 వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, రాజుపాలెం మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు బాన కొండారెడ్డి, వైసీపీ బీసీ సెల్ అధ్యక్షులు భీమునిపల్లి నాగరాజు, వైసీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు మొహమ్మద్ దావూద్, వైసీపీ కార్మిక విభాగం అధ్యక్షులు షేక్ ఖాజాపీర్, ప్రచార వివాహ అధ్యక్షులు దేసు రామ మోహన్ రెడ్డి, చేనేత విభాగం అధ్యక్షులు చౌదం రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే బాలయ్య ను ఆహ్వానించిన చైర్మన్



ప్రజా భూమి ,లేపాక్షి

శిల్ప, చిత్ర కళలకు నిలయమైన లేపాక్షి వీరభద్రాలయంలో నిర్వహించనున్న శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమానందన్ హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను చైర్మన్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ తో చైర్మన్ ఆలయ అభివృద్ధిపై చర్చించారు.అనంతరం ఎమ్మెల్యే బాలకృష్ణతో లేపాక్షి ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని చైర్మన్ కు సూచించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే పర్యాటకులు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఆలయ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించి , పలు కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేస్తున్న చైర్మన్ రమానందన్ అభినందించారు. శివరాత్రి ఉత్సవాల నిర్వహణలో కూడా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే బాలయ్య చైర్మన్ కు తెలిపారు.

## క్రీడల అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సహకారం అవసరం

### - అనంతపురం అర్బన్, మడకశిర ఎమ్మెల్యేలతో శాప్ చైర్మన్ రవినాయుడు



ప్రజాభూమి, అనంతపురము

ఉమ్మడి అనంతపురం జిల్లాలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో క్రీడా వసతులను నెలకోల్పేందుకు ప్రజాప్రతినిధుల సహకారం అవసరమని, దానిలో భాగంగానే సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఆయా జిల్లాల్లోని శాసన సభ్యులను, పార్లమెంటు సభ్యులను సమన్వయం చేసుకుంటూ క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్నామని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు వివరించారు. స్థానిక ఆదర్శనగర్‌లోని మడకశిర ఎమ్మెల్యే నివాసంలో టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే ఎమ్ఎస్.రాజుతో పాటు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్‌ను శాప్ ఛైర్మన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిరువురితో శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ నియోజకవర్గంలోనూ క్రీడా వికాస కేంద్రాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అలాగే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు క్రీడల అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, క్రీడా ప్రోత్సాహకులతో సీఎస్ఆర్ నిధుల సమకూర్చాలని కోరుతున్నామన్నారు. దీనిపై వారు కూడా సానుకూలంగా స్పందిస్తూ క్రీడాకారుల అభివృద్ధికి తమవంతు సాయశక్తులా కృషి చేస్తామని హామీ ఇవ్వడం పట్ల శాప్ ఛైర్మన్ హర్షం వ్యక్తం చేశారు.

## ముందస్తు అడ్మిషన్ల పై చర్యలు తీసుకోవాలి

### -అధికారులకు ఫిర్యాదు చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు




ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యా సంవత్సరం ఇంకా కొనసాగుతుండగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రీ ప్రైమరీ యూకేజీ, ఎల్ కేజీలను నడుపుతున్న కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, మండల పరిషత్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు ప్రచారాలు, అడ్మిషన్లు ఇస్తున్న కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా పలు కార్పొరేట్ విద్యాసంస్థల్లో యూకేజీ, ఎల్ కేజీ నిర్వహణకు అనుమతులు లేకుండానే విద్యార్థులను కూడా పాఠశాలలో చేర్పించుకుని వేల రూపాయలు ఫీజు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ రకంగా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యను వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ యాజమాన్యాలపై పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా అనుమతులు లేకుండా నడుపుతున్న ప్రీ ప్రైమరీ పాఠశాలను సీజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్, మంజునాథ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి-చిన్నారులతో అక్షరాభ్యాసం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

వసంత పంచమిని పురస్కరించుకొని సోమవారం స్థానిక విద్యారణ్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల, తదితర దేవాలయాలు, విద్యాలయాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చారణలో నడుమ చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. విద్యారణ్య పాఠశాలలో 51మంది పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. సరస్వతీ మాత పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు. అనంతరం చిన్నారులతో అక్షరాలను సాంప్రదాయబద్ధంగా దిద్దించారు. ఈ కార్యక్రమంలో సరస్వతీ విద్యా మందిరాల శ్రీ సత్య సాయి జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, విద్యారణ్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ కార్యదర్శి జయప్రకాష్, సహాయ కార్యదర్శి బద్రీనాథ్, ప్రబంధ కారిణి సభ్యులు దేవాంగం శంకరప్ప, శ్రీనివాసులు దేవాంగం రవికుమార్, నవిత, తిరుమలేష్, చిన్నారుల తల్లిదండ్రులు, ఆచార్యులు పాల్గొన్నారు.

## ఎన్.టి.ఆర్ కు భారతరత్న వస్తేనే సంతృప్తి

### - పార్టీ అభివృద్ధి కోసం రాష్ట్రంలో ఎక్కడైనా సేవలు అందిస్తా

### - హిందూపురంలో నందమూరి బాలకృష్ణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

తనకు పద్మభూషణ్ అవార్డు రావడం పై సంతృప్తి లేదని, టిడిపి వ్యవస్థాపకులు, ప్రజా సంక్షేమ పాలనకు నాంది పలికిన స్వర్గీయ నందమూరి తారక రామారావు కు భారతరత్న వచ్చినప్పుడే తనకు సంతృప్తి లభిస్తుందని హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. సోమవారం హిందూపురం మున్సిపల్ చైర్మన్ ఛాంబర్ లో ఆయన మాట్లాడారు. భారత ప్రభుత్వం తనకు పద్మభూషణ్ అవార్డు ప్రకటించడంపై లభించే సంతృప్తి కంటే తనకన్నా నటనలో ఎంతో గొప్ప వ్యక్తి, పార్టీని స్థాపించి అనతి కాలంలోనే అధికారం చేపట్టి ప్రజా సంక్షేమ పాలనకు నాంది పలికిన ఎన్టీ రామారావు కు భారతరత్న ప్రకటిస్తే ఎంతో సంతృప్తి, ఆనందం ఉంటుందన్నారు. భారత ప్రభుత్వం ఎన్టీఆర్ కు భారతరత్న ప్రకటిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం -అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తాం

### -త్వరలో రూ.212 కోట్ల నిధులు విడుదల -ఆదర్శవంతంగా హిందూపురం మున్సిపాలిటీ -అభివృద్ధిని కాంక్షించే వైకాపా కౌన్సిలర్లు టిడిపిలో చేరిక

### ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

వైకాపా ప్రభుత్వ హయాంలో ఐదేళ్లు ఏమాత్రం అభివృద్ధి జరగలేదని, అభివృద్ధి అంటే ఏమిటో కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తుందని హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. ఇప్పటికే హిందూపురం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనులపై ప్రతిపాదనలను సిద్ధం చేయడం జరిగిందని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి సైతం తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. అభివృద్ధిని ఆశించి గెలిచిన కౌన్సిలర్లు తమ వార్డుల్లో గత ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి చేపట్టలేదని, వారి వార్డులను అభివృద్ధి చేసుకోవాలని సంకల్పించి స్వచ్ఛందంగా వైసిపి పార్టీకి రాజీనామా చేసి కౌన్సిలర్లు టిడిపిలో చేరినారని పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ చైర్మన్ గా రమేష్ కుమార్ ఎంపిక అనంతరం చైర్మన్ చాంబర్ లో ఎంపీ పార్థసారథి, నూతనంగా ఎంపిక అయిన చైర్మన్ రమేష్ కుమార్, కౌన్సిలర్లతో కలిసి బాలకృష్ణ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. తమ వార్డులను అభివృద్ధి చేయాలని ఎంతో ఆశతో గెలిచిన కౌన్సిలర్లకు నిరాశే మిగిలిందని, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ వార్డులను అభివృద్ధి చేసుకోవాలని ఎంతో ఆశతో కొంతమంది కౌన్సిలర్లు టిడిపిలో చేరడం జరిగిందన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని హిందూపురం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. గతంలో టిడిపి అధికారంలో ఉన్న సమయంలో హిందూపురం పట్టణ అభివృద్ధి కోసం రూ. 66 కోట్లు తీసుకురావడం జరిగిందన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ విధానం పేరుతో మంజూరు చేసిన నిధులను విడుదల చేయలేదన్నారు. ఈ విషయంపై అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో హిందూపురం అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరడం జరిగిందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి పురం అభివృద్ధి కోసం ప్రత్యేక డిపిఆర్ ను సిద్ధం చేయాలని మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశించారన్నారు. పట్టణ వ్యాప్తంగా సిసి రహదారులతో పాటు సిసి మురుగు కాలువల ఏర్పాటు కోసం రూ.92 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. దీంతోపాటు పట్టణంలో ప్రతి ఇంటికి నీటిని అందించాలని, దీనికి ప్రత్యేక పైప్ లైన్ ఏర్పాటు, ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణాలు తదితర వాటికి రూ.120 కోట్లు అవసరమని అంచనాలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ రెండు కూడా ఆర్థిక శాఖలో మంజూరు కోసం సిద్ధంగా ఉన్నాయని, త్వరలో రూ. 212 కోట్లు నిధులు మంజూరవుతాయని తెలిపారు. దీంతోపాటు పట్టణ అభివృద్ధి కోసం మరో రూ. 100 కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కోరడం జరిగిందన్నారు. ఆయన వెంటనే అంగీకరించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు హిందూపురం అంటే ప్రత్యేక అభిమానం ఉందన్నారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్ టి రామారావు ప్రాతినిధ్య వహించిన నియోజకవర్గం కావడంతో ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు తెలిపారు. దీంతోపాటు ఈ ప్రాంతంలో మరిన్ని పరిశ్రమలను తీసుకొచ్చి ఈ ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. పార్టీ అభివృద్ధి కోసం తన సేవలను రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు అంజినప్ప, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## హిందూపురం మున్సిపల్ పీఠం టీడీపీ కైవసం-మున్సిపల్ చైర్మన్ గా రమేష్ కుమార్ ఎన్నిక

### -ముగ్గురు వైసీపీ కౌన్సిలర్లు ఎన్నికకు డుమ్మా -ఫలించిన బాలయ్య వ్యూహం

ప్రజాభూమి, హిందూపురం టౌన్





శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం మున్సిపల్ పీఠాన్ని టీడీపీ కైవసం చేసుకుంది. ముందుగా ఊహించినట్లుగానే ఆరవ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ డిఈ రమేష్ కుమార్ మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. సోమవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు హిందూపురం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక జరిగింది. ఎక్స్ అఫీషియో సభ్యుల హోదాలో హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ, పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారథి హాజరయ్యారు. ఉదయం 11 గంటల సమయంలో ఎన్నికల అధికారి, పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియలు ప్రారంభించారు. చేతులెత్తే విధానంలో ప్రొసీడింగ్ అధికారి ఆనంద్ కుమార్ ఎన్నిక నిర్వహించారు. ఎన్డీఏ కూటమికి ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఓటుతో కలిపి 23 మంది బలం ఉండటంతో మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని టీడీపీ దక్కించుకుంది. వైసీపీ తరఫున 3వ వార్డు కౌన్సిలర్ లక్ష్మిని ఆ పార్టీ అధిష్టానం చైర్ పర్సన్ స్థానానికి పోటీగా నిలబెట్టింది. ఆమెకు అనుకూలంగా కేవలం 14 ఓట్లు మాత్రమే పడ్డాయి. వైసిపిలో ముగ్గురు కౌన్సిలర్లు గైర్హాజరు అయినారు, టిడిపి బలపర్చిన అభ్యర్థి రమేష్ కుమార్ కు సంపూర్ణ మెజార్టీ ఉండడంతో చైర్మన్ గా రమేష్ కుమార్ ను ఎన్నిక చేస్తూ తొమ్మిది ఓట్లతో రమేష్ కుమార్ చైర్మన్ గా గెలుపొందినట్లు ప్రొసీడింగ్ అధికారి ఆనంద్ కుమార్ ప్రకటించారు. ఎన్నిక అనంతరం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ఎంపీ పార్థసారథి సమక్షంలో ప్రొసీడింగ్ అధికారి ఆనంద్ కుమార్ నూతనంగా ఎంపికైన రమేష్ కుమార్ తో ప్రమాణ స్వీకారం చేయించి, డిక్లరేషన్ ను అందించారు. అనంతరం చైర్మన్ గా ఎంపికైన రమేష్ కుమార్ ను ఎమ్మెల్యే నంద మూరి బాలకృష్ణ చైర్మన్ కుర్చీలో కూర్చోబెట్టారు. అయితే వైసిపి కౌన్సిలర్లు అధికారులు ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని అరోపి స్తు కౌన్సిల్ ప్రత్యేక సమావేశాన్ని వైసీపీ కౌన్సిలర్లు బహిష్కరించి బయటకు వెళ్లిపోతు పార్టీ మారిన కౌన్సిలర్లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోటీగా జై బాలయ్య అంటూ టీడీపీ కౌన్సిలర్ల నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, తహసిల్దార్ వెంకటేష్, ఉప తహసిల్దార్ మైనుద్దీన్, తదితరులు పాల్గొన్నారు. కాగా ముందుగా ఊహించినట్లుగానే చైర్మన్ ఎన్నిక జరిగింది. గత మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మున్సిపల్ పరిధిలోని 38 వార్డుల్లో వైకాపా ఏకంగా 30 వార్డుల్లో గెలుపొందగా ఆరు వార్డుల్లో టిడిపి, చెరో ఒక వార్డుల్లో బిజెపి ఎంఐఎం అభ్యర్థులు గెలుపొందారు. అయితే రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల అనంతరం అధికార మార్పిడి జరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వైకాపాలోని అప్పటి చైర్ పర్సన్ ఇంద్రజతోపాటు 13 మంది వైకాపా కౌన్సిలర్లు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అప్పటి నుండి ఎమ్మెల్యే బాలకృష్ణ ఎలాగైనా మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని తెలుగుదేశం ఖాతాలోకి వేసుకోవాలని వ్యూహాత్మకంగా పావులు కలిపారు. బాలయ్య వ్యూహాలు ఫలించడంతో తెలుగుదేశం శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలేస్తుండగా స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ పార్టీ మారిన వైకాపా కౌన్సిలర్ల వైఖరి కారణంగా చైర్ పర్సన్ స్థానాన్ని కోల్పోవడంతో ఆ పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేక పోతున్నాయి. ఏదేమైనా హిందూపురం 22వ మున్సిపల్ చైర్మన్ గా డీఈ రమేష్ కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించడం ఆ పార్టీలో ఉత్సాహం ఉరకలేస్తుంది.

## తెదేపా తోనే గ్రామాల అభివృద్ధి -తెదేపా నాయకులు ధర్మవరపు మురళి

ప్రజాభూమి, రాప్తాడు :





తెలుగుదేశం పార్టీ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని తెదేపా మండల ఇన్చార్జ్ ధర్మవరపు మురళి మండల కన్వీనర్ పంపు కొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు అన్నారు . సోమవారం మండల కేంద్రంలో ఎనర్జీస్ నిధులతో నూతనంగా నిర్మించిన దండు సుజాత ,గంజి పుల్లన్న, తలారి రామకృష్ణ,తులసి లబ్ధిదారుల గోకులం షెడ్లను అధికారులతో కలిసిమండల తెదేపా నాయకులు ధర్మారపు మురళి ప్రారంభించారు .ఈ సందర్భంగా మండల తెదేపా నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి పుష్పగుచ్చులు అందజేశారు అనంతరం రిబ్బన్ కట్ చేసి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఏ గ్రామంలో చూసిన గతుకుల రోడ్లు ఉండేవని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెదేపా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్నింటిని విడతలవారీగా ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నదని అన్నారు కార్యకర్తలకు తెదేపా పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు . జాతీయ ఉపాధి హామీ పథకం కింద పాడి పరిశ్రమను అభివృద్ధి పరచేందుకు గోకులం షెడ్లను రాయితీ రూపంలో నిర్మించి ప్రభుత్వం అందిస్తున్నదని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని వారికి సూచించారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ లక్ష్మి ,తాసిల్దార్ విజయకుమారి తెదేపా నాయకులు గంగలకుంట రమణ , సర్పంచ్ సాకే తిరుపాల్,ఇంద్రశేఖర్ ,కొండప్ప, గోనిపట్ల శ్రీనివాసులు,దండు నరేంద్ర తలారి శివ ,మహేష్ , డిష్ వెంకట్రాముడు గంగలకుంట కృష్ణ, మాజీ కన్వీనర్ నారాయణస్వామి, పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్ అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## పాంచజన్య పాఠశాలలో ఘనంగా వసంత పంచమి

### -చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించిన యాజమాన్యం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని పాంచజన్య బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో సోమవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు పిఎస్ శ్రీనివాసులు, కరస్పాండెంట్ నందకుమార్, ఏడి సిత్మ ఆధ్వర్యంలో సరస్వతీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం పాఠశాల అధ్యక్షులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, వసంత పంచమి విద్యార్థులకు పండుగ రోజుగా పేర్కొన్నారు. తల్లి దండ్రులు తమ పిల్లల విద్యాభ్యాసం వసంత పంచమి రోజున ప్రారంభించడం సాంప్రదాయంగా ఉందన్నారు. పదవ తరగతి విద్యార్థులందరికి రాబోయే వార్షిక పరీక్షలు చాలా కీలకమైనవి, మీ భవిష్యత్తుకు ఆదర్శమని చెప్పారు. సరస్వతీ మాతకు పూజ చేయడం వల్ల మానసిక ధైర్యాన్ని ఇస్తుందని, కష్టపడి చదివితే మంచి ఫలితం ఉంటుందని పేర్కొన్నారు. ఈ పోటీ ప్రపంచం లో శ్రమకు తోడుగా శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ప్రతి సంవత్సరములాగా వచ్చే విద్యా సంవత్సరంలో కూడా మంచి ప్రతిభ కనబరచిన వారికి ప్రోత్సాహక బహుమతులను అందజేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయిత్రి , ఎఓ భాస్కర్, సూపరింటెండెంట్ విజయేంద్ర , సహ ప్రధానోపాధ్యాయులు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్ ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677

ప్రజాభూమి
సత్యసాయి, అనంతపురం

## శివరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే బాలయ్య ను ఆహ్వానించిన చైర్మన్

ప్రజా భూమి ,లేపాక్షి



శిల్ప, చిత్ర కళలకు నిలయమైన లేపాక్షి వీరభద్రాలయంలో నిర్వహించనున్న శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమానందన్ హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను చైర్మన్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ తో చైర్మన్ ఆలయ అభివృద్ధిపై చర్చించారు.అనంతరం ఎమ్మెల్యే బాలకృష్ణతో లేపాక్షి ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని చైర్మన్ కు సూచించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే పర్యాటకులు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఆలయ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించి , పలు కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేస్తున్న చైర్మన్ రమానందన్ అభినందించారు. శివరాత్రి ఉత్సవాల నిర్వహణలో కూడా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే బాలయ్య చైర్మన్ కు తెలిపారు.

## క్రీడల అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సహకారం అవసరం

### - అనంతపురం అర్బన్, మడకశిర ఎమ్మెల్యేలతో శాప్ చైర్మన్ రవినాయుడు

ప్రజాభూమి, అనంతపురము



ఉమ్మడి అనంతపురం జిల్లాలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో క్రీడా వసతులను నెలకొల్పేందుకు ప్రజాప్రతినిధుల సహకారం అవసరమని, దానిలో భాగంగానే సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఆయా జిల్లాల్లోని శాసన సభ్యులను, పార్లమెంటు సభ్యులను సమన్వయం చేసుకుంటూ క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్నామని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు వివరించారు. స్థానిక ఆదర్శనగర్‌లోని మడకశిర ఎమ్మెల్యే నివాసంలో టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే ఎమ్‌ఎస్.రాజుతో పాటు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్‌ను శాప్ ఛైర్మన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిరువురితో శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ నియోజకవర్గంలోనూ క్రీడా వికాస కేంద్రాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అలాగే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు క్రీడల అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, క్రీడా ప్రోత్సాహకులతో సీఎస్ఆర్ నిధుల సమకూర్చాలని కోరుతున్నామన్నారు. దీనిపై వారు కూడా సానుకూలంగా స్పందిస్తూ క్రీడాకారుల అభివృద్ధికి తమవంతు సాయశక్తులా కృషి చేస్తామని హామీ ఇవ్వడం పట్ల శాప్ ఛైర్మన్ హర్షం వ్యక్తం చేశారు.

## ముందస్తు అడ్మిషన్ల పై చర్యలు తీసుకోవాలి

### -అధికారులకు ఫిర్యాదు చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




విద్యా సంవత్సరం ఇంకా కొనసాగుతుండగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రీ ప్రైమరీ యూకేజీ, ఎల్ కేజీలను నడుపుతున్న కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, మండల పరిషత్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు ప్రచారాలు, అడ్మిషన్లు ఇస్తున్న కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా పలు కార్పొరేట్ విద్యాసంస్థల్లో యూకేజీ, ఎల్ కేజీ నిర్వహణకు అనుమతులు లేకుండానే విద్యార్థులను కూడా పాఠశాలలో చేర్పించుకుని వేల రూపాయలు ఫీజు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ రకంగా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యను వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ యాజమాన్యాలపై పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా అనుమతులు లేకుండా నడుపుతున్న ప్రీ ప్రైమరీ పాఠశాలను సీజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్, మంజునాథ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి-చిన్నారులతో అక్షరాభ్యాసం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వసంత పంచమిని పురస్కరించుకొని సోమవారం స్థానిక విద్యారణ్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల, తదితర దేవాలయాలు, విద్యాలయాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చారణలో నడుమ చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. విద్యారణ్య పాఠశాలలో 51మంది పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. సరస్వతీ మాత పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు. అనంతరం చిన్నారులతో అక్షరాలను సాంప్రదాయబద్ధంగా దిద్దించారు. ఈ కార్యక్రమంలో సరస్వతీ విద్యా మందిరాల శ్రీ సత్య సాయి జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, విద్యారణ్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ కార్యదర్శి జయప్రకాష్, సహాయ కార్యదర్శి బద్రీనాథ్, ప్రబంధ కారిణి సభ్యులు దేవాంగం శంకరప్ప, శ్రీనివాసులు దేవాంగం రవికుమార్, నవిత, తిరుమలేష్, చిన్నారుల తల్లిదండ్రులు, ఆచార్యులు పాల్గొన్నారు.

## ఎన్.టి.ఆర్ కు భారతరత్న వస్తేనే సంతృప్తి

### - పార్టీ అభివృద్ధి కోసం రాష్ట్రంలో ఎక్కడైనా సేవలు అందిస్తా

### - హిందూపురంలో నందమూరి బాలకృష్ణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



తనకు పద్మభూషణ్ అవార్డు రావడం పై సంతృప్తి లేదని, టిడిపి వ్యవస్థాపకులు, ప్రజా సంక్షేమ పాలనకు నాంది పలికిన స్వర్గీయ నందమూరి తారక రామారావు కు భారతరత్న వచ్చినప్పుడే తనకు సంతృప్తి లభిస్తుందని హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. సోమవారం హిందూపురం మున్సిపల్ చైర్మన్ ఛాంబర్ లో ఆయన మాట్లాడారు. భారత ప్రభుత్వం తనకు పద్మభూషణ్ అవార్డు ప్రకటించడంపై లభించే సంతృప్తి కంటే తనకన్నా నటనలో ఎంతో గొప్ప వ్యక్తి, పార్టీని స్థాపించి అనతి కాలంలోనే అధికారం చేపట్టి ప్రజా సంక్షేమ పాలనకు నాంది పలికిన ఎన్టీ రామారావు కు భారతరత్న ప్రకటిస్తే ఎంతో సంతృప్తి, ఆనందం ఉంటుందన్నారు. భారత ప్రభుత్వం ఎన్టీఆర్ కు భారతరత్న ప్రకటిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం -అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తాం

**-త్వరలో రూ.212 కోట్ల నిధులు విడుదల -**
**ఆదర్శవంతంగా హిందూపురం మున్సిపాలిటీ**
**-అభివృద్ధిని కాంక్షించే వైకాపా కౌన్సిలర్లు టిడిపిలో చేరిక**
**ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వైకాపా ప్రభుత్వ హయాంలో ఐదేళ్లు ఏమాత్రం అభివృద్ధి జరగలేదని, అభివృద్ధి అంటే ఏమిటో కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తుందని హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. ఇప్పటికే హిందూపురం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనులపై ప్రతిపాదనలను సిద్ధం చేయడం జరిగిందని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి సైతం తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. అభివృద్ధిని ఆశించి గెలిచిన కౌన్సిలర్లు తమ వార్డుల్లో గత ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి చేపట్టలేదని, వారి వార్డులను అభివృద్ధి చేసుకోవాలని సంకల్పించి స్వచ్ఛందంగా వైసిపి పార్టీకి రాజీనామా చేసి కౌన్సిలర్లు టిడిపిలో చేరినారని పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ చైర్మన్ గా రమేష్ కుమార్ ఎంపిక అనంతరం చైర్మన్ చాంబర్ లో ఎంపీ పార్థసారథి, నూతనంగా ఎంపిక అయిన చైర్మన్ రమేష్ కుమార్, కౌన్సిలర్లతో కలిసి బాలకృష్ణ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. తమ వార్డులను అభివృద్ధి చేయాలని ఎంతో ఆశతో గెలిచిన కౌన్సిలర్లకు నిరాశే మిగిలిందని, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ వార్డులను అభివృద్ధి చేసుకోవాలని ఎంతో ఆశతో కొంతమంది కౌన్సిలర్లు టిడిపిలో చేరడం జరిగిందన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని హిందూపురం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. గతంలో టిడిపి అధికారంలో ఉన్న సమయంలో హిందూపురం పట్టణ అభివృద్ధి కోసం రూ. 66 కోట్లు తీసుకురావడం జరిగిందన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ విధానం పేరుతో మంజూరు చేసిన నిధులను విడుదల చేయలేదన్నారు. ఈ విషయంపై అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో హిందూపురం అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరడం జరిగిందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి పురం అభివృద్ధి కోసం ప్రత్యేక డిపిఆర్ ను సిద్ధం చేయాలని మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశించారన్నారు. పట్టణ వ్యాప్తంగా సిసి రహదారులతో పాటు సిసి మురుగు కాలువల ఏర్పాటు కోసం రూ.92 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. దీంతోపాటు పట్టణంలో ప్రతి ఇంటికి నీటిని అందించాలని, దీనికి ప్రత్యేక పైప్ లైన్ ఏర్పాటు, ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణాలు తదితర వాటికి రూ.120 కోట్లు అవసరమని అంచనాలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ రెండు కూడా ఆర్థిక శాఖలో మంజూరు కోసం సిద్ధంగా ఉన్నాయని, త్వరలో రూ. 212 కోట్లు నిధులు మంజూరవుతాయని తెలిపారు. దీంతోపాటు పట్టణ అభివృద్ధి కోసం మరో రూ. 100 కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కోరడం జరిగిందన్నారు. ఆయన వెంటనే అంగీకరించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు హిందూపురం అంటే ప్రత్యేక అభిమానం ఉందన్నారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్ టి రామారావు ప్రాతినిధ్య వహించిన నియోజకవర్గం కావడంతో ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు తెలిపారు. దీంతోపాటు ఈ ప్రాంతంలో మరిన్ని పరిశ్రమలను తీసుకొచ్చి ఈ ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. పార్టీ అభివృద్ధి కోసం తన సేవలను రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు అంజినప్ప, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## హిందూపురం మున్సిపల్ పీఠం టీడీపీ కైవసం-మున్సిపల్ చైర్మన్ గా రమేష్ కుమార్ ఎన్నిక

**-ముగ్గురు వైసీపీ కౌన్సిలర్లు ఎన్నికకు డుమ్మా**
**-ఫలించిన బాలయ్య వ్యూహం**

ప్రజాభూమి, హిందూపురం టౌన్





శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం మున్సిపల్ పీఠాన్ని టీడీపీ కైవసం చేసుకుంది. ముందుగా ఊహించినట్లుగానే ఆరవ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ డిఈ రమేష్ కుమార్ మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. సోమవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు హిందూపురం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక జరిగింది. ఎక్స్ అఫీషియో సభ్యుల హోదాలో హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ, పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారథి హాజరయ్యారు. ఉదయం 11 గంటల సమయంలో ఎన్నికల అధికారి, పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియలు ప్రారంభించారు. చేతులెత్తే విధానంలో ప్రొసీడింగ్ అధికారి ఆనంద్ కుమార్ ఎన్నిక నిర్వహించారు. ఎన్డీఏ కూటమికి ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఓటుతో కలిపి 23 మంది బలం ఉండటంతో మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని టీడీపీ దక్కించుకుంది. వైసీపీ తరపున 3వ వార్డు కౌన్సిలర్ లక్ష్మిని ఆ పార్టీ అధిష్టానం చైర్ పర్సన్ స్థానానికి పోటీగా నిలబెట్టింది. ఆమెకు అనుకూలంగా కేవలం 14 ఓట్లు మాత్రమే పడ్డాయి. వైసిపిలో ముగ్గురు కౌన్సిలర్లు గైర్హాజరు అయినారు, టిడిపి బలపర్చిన అభ్యర్థి రమేష్ కుమార్ కు సంపూర్ణ మెజార్టీ ఉండడంతో చైర్మన్ గా రమేష్ కుమార్ ను ఎన్నిక చేస్తూ తొమ్మిది ఓట్లతో రమేష్ కుమార్ చైర్మన్ గా గెలుపొందినట్లు ప్రొసీడింగ్ అధికారి ఆనంద్ కుమార్ ప్రకటించారు. ఎన్నిక అనంతరం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ఎంపీ పార్థసారథి సమక్షంలో ప్రొసీడింగ్ అధికారి ఆనంద్ కుమార్ నూతనంగా ఎంపికైన రమేష్ కుమార్ తో ప్రమాణ స్వీకారం చేయించి, డిక్లరేషన్ ను అందించారు. అనంతరం చైర్మన్ గా ఎంపికైన రమేష్ కుమార్ ను ఎమ్మెల్యే నంద మూరి బాలకృష్ణ చైర్మన్ కుర్చీలో కూర్చోబెట్టారు. అయితే వైసిపి కౌన్సిలర్లు అధికారులు ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపి స్తు కౌన్సిల్ ప్రత్యేక సమావేశాన్ని వైసీపీ కౌన్సిలర్లు బహిష్కరించి బయటకు వెళ్లిపోతు పార్టీ మారిన కౌన్సిలర్లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోటీగా జై బాలయ్య అంటూ టీడీపీ కౌన్సిలర్ల నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, తహసిల్దార్ వెంకటేష్, ఉప తహసిల్దార్ మైనుద్దీన్, తదితరులు పాల్గొన్నారు. కాగా ముందుగా ఊహించినట్లుగానే చైర్మన్ ఎన్నిక జరిగింది. గత మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మున్సిపల్ పరిధిలోని 38 వార్డుల్లో వైకాపా ఏకంగా 30 వార్డుల్లో గెలుపొందగా ఆరు వార్డుల్లో టిడిపి, చెరో ఒక వార్డుల్లో బిజెపి ఎంఐఎం అభ్యర్థులు గెలుపొందారు. అయితే రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల అనంతరం అధికార మార్పిడి జరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వైకాపాలోని అప్పటి చైర్ పర్సన్ ఇంద్రజతోపాటు 13 మంది వైకాపా కౌన్సిలర్లు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అప్పటి నుండి ఎమ్మెల్యే బాలకృష్ణ ఎలాగైనా మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని తెలుగుదేశం ఖాతాలోకి వేసుకోవాలని వ్యూహాత్మకంగా పావులు కలిపారు. బాలయ్య వ్యూహాలు ఫలించడంతో తెలుగుదేశం శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలేస్తుండగా స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ పార్టీ మారిన వైకాపా కౌన్సిలర్ల వైఖరి కారణంగా చైర్ పర్సన్ స్థానాన్ని కోల్పోవడంతో ఆ పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేక పోతున్నాయి. ఏదేమైనా హిందూపురం 22వ మున్సిపల్ చైర్మన్ గా డీఈ రమేష్ కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించడం ఆ పార్టీలో ఉత్సాహం ఉరకలేస్తుంది.

## తెదేపా తోనే గ్రామాల అభివృద్ధి -తెదేపా నాయకులు ధర్మవరపు మురళి

ప్రజాభూమి, రాప్తాడు :





తెలుగుదేశం పార్టీ హయాంలోనె గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని తెదేపా మండల ఇన్చార్జ్ ధర్మవరపు మురళి మండల కన్వీనర్ పంపు కొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు అన్నారు . సోమవారం మండల కేంద్రంలో ఎనర్జీస్ నిధులతో నూతనంగా నిర్మించిన దండు సుజాత ,గంజి పుల్లన్న, తలారి రామకృష్ణ,తులసి లబ్ధిదారుల గోకులం షెడ్లను అధికారులతో కలిసిమండల తెదేపా నాయకులు ధర్మారపు మురళి ప్రారంభించారు .ఈ సందర్భంగా మండల తెదేపా నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి పుష్పగుచ్చలు అందజేశారు అనంతరం రిబ్బన్ కట్ చేసి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఏ గ్రామంలో చూసిన గతుకుల రోడ్లు ఉండేవని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెదేపా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్నింటిని విడతలవారీగా ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నదని అన్నారు కార్యకర్తలకు తెదేపా పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు . జాతీయ ఉపాధి హామీ పథకం కింద పాడి పరిశ్రమను అభివృద్ధి పరచేందుకు గోకులం షెడ్లను రాయితీ రూపంలో నిర్మించి ప్రభుత్వం అందిస్తున్నదని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని వారికి సూచించారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ లక్ష్మి ,తాసిల్దార్ విజయకుమారి తెదేపా నాయకులు గంగలకుంట రమణ , సర్పంచ్ సాకే తిరుపాల్,ఇంద్రశేఖర్ ,కొండప్ప, గోనిపట్ల శ్రీనివాసులు,దండు నరేంద్ర తలారి శివ ,మహేష్ , డిష్ వెంకట్రాముడు గంగలకుంట కృష్ణ, మాజీ కన్వీనర్ నారాయణస్వామి, పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్ అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## పాంచజన్య పాఠశాలలో ఘనంగా వసంత పంచమి

### -చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించిన యాజమాన్యం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని పాంచజన్య బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో సోమవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు పిఎస్ శ్రీనివాసులు, కరస్పాండెంట్ నందకుమార్, ఏడి సిత్మ ఆధ్వర్యంలో సరస్వతీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం పాఠశాల అధ్యక్షులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, వసంత పంచమి విద్యార్థులకు పండుగ రోజుగా పేర్కొన్నారు. తల్లి దండ్రులు తమ పిల్లల విద్యాభ్యాసం వసంత పంచమి రోజున ప్రారంభించడం సాంప్రదాయంగా ఉందన్నారు. పదవ తరగతి విద్యార్థులందరికి రాబోయే వార్షిక పరీక్షలు చాలా కీలకమైనవి, మీ భవిష్యత్తుకు ఆదర్శమని చెప్పారు. సరస్వతీ మాతకు పూజ చేయడం వల్ల మానసిక ధైర్యాన్ని ఇస్తుందని, కష్టపడి చదివితే మంచి ఫలితం ఉంటుందని పేర్కొన్నారు. ఈ పోటీ ప్రపంచం లో శ్రమకు తోడుగా శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ప్రతి సంవత్సరములాగా వచ్చే విద్యా సంవత్సరంలో కూడా మంచి ప్రతిభ కనబరచిన వారికి ప్రోత్సాహక బహుమతులను అందజేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయిత్రి , ఎఓ భాస్కర్, సూపరింటెండెంట్ విజయేంద్ర , సహ ప్రధానోపాధ్యాయులు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్ ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 11-12-124, Nawabpetcolony,3rd Division,Eluru - 534001.Andhra Pradesh and Published from D.NO. 11-12-124, Nawabpet colony, 3rd Division,Eluru - 534001, ANDHRA PRADESH. Editor :A.RAMAMOHANREDDY, Phone No. Cell : 9502116677

## శివరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే బాలయ్య ను ఆహ్వానించిన చైర్మన్

ప్రజా భూమి ,లేపాక్షి




శిల్ప, చిత్ర కళలకు నిలయమైన లేపాక్షి వీరభద్రాలయంలో నిర్వహించనున్న శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమానందన్ హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను చైర్మన్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ తో చైర్మన్ ఆలయ అభివృద్ధిపై చర్చించారు.అనంతరం ఎమ్మెల్యే బాలకృష్ణతో లేపాక్షి ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని చైర్మన్ కు సూచించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే పర్యాటకులు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఆలయ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించి , పలు కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేస్తున్న చైర్మన్ రమానందన్ అభినందించారు. శివరాత్రి ఉత్సవాల నిర్వహణలో కూడా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే బాలయ్య చైర్మన్ కు తెలిపారు.

## క్రీడల అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సహకారం అవసరం

### - అనంతపురం అర్బన్, మడకశిర ఎమ్మెల్యేలతో శాప్ చైర్మన్ రవినాయుడు

ప్రజాభూమి, అనంతపురము



ఉమ్మడి అనంతపురం జిల్లాలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో క్రీడా వసతులను నెలకోల్పేందుకు ప్రజాప్రతినిధుల సహకారం అవసరమని, దానిలో భాగంగానే సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఆయా జిల్లాల్లోని శాసన సభ్యులను, పార్లమెంటు సభ్యులను సమన్వయం చేసుకుంటూ క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్నామని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు వివరించారు. స్థానిక ఆదర్శనగర్‌లోని మడకశిర ఎమ్మెల్యే నివాసంలో టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే ఎంఎస్.రాజుతో పాటు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్‌ను శాప్ చైర్మన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిరువురితో శాప్ చైర్మన్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ నియోజకవర్గంలోనూ క్రీడా వికాస కేంద్రాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అలాగే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు క్రీడల అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, క్రీడా ప్రోత్సాహకులతో సీఎస్ఆర్ నిధుల సమకూర్చాలని కోరుతున్నామన్నారు. దీనిపై వారు కూడా సానుకూలంగా స్పందిస్తూ క్రీడాకారుల అభివృద్ధికి తమవంతు సాయశక్తులా కృషి చేస్తామని హామీ ఇవ్వడం పట్ల శాప్ చైర్మన్ హర్షం వ్యక్తం చేశారు.

## ముందస్తు అడ్మిషన్ల పై చర్యలు తీసుకోవాలి

### -అధికారులకు ఫిర్యాదు చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




విద్యా సంవత్సరం ఇంకా కొనసాగుతుండగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రీ ప్రైమరీ యూకేజీ, ఎల్ కేజీలను నడుపుతున్న కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, మండల పరిషత్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు ప్రచారాలు, అడ్మిషన్లు ఇస్తున్న కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా పలు కార్పొరేట్ విద్యాసంస్థల్లో యూకేజీ, ఎల్ కేజీ నిర్వహణకు అనుమతులు లేకుండానే విద్యార్థులను కూడా పాఠశాలలో చేర్పించుకుని వేల రూపాయలు ఫీజు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ రకంగా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యను వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ యాజమాన్యాలపై పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా అనుమతులు లేకుండా నడుపుతున్న ప్రీ ప్రైమరీ పాఠశాలను సీజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్, మంజునాథ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి-చిన్నారులతో అక్షరాభ్యాసం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వసంత పంచమిని పురస్కరించుకొని సోమవారం స్థానిక విద్యారణ్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల, తదితర దేవాలయాలు, విద్యాలయాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్ఛారణలో నడుమ చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. విద్యారణ్య పాఠశాలలో 51మంది పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. సరస్వతీ మాత పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు. అనంతరం చిన్నారులతో అక్షరాలను సాంప్రదాయబద్ధంగా దిద్దించారు. ఈ కార్యక్రమంలో సరస్వతీ విద్యా మందిరాల శ్రీ సత్య సాయి జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, విద్యారణ్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ కార్యదర్శి జయప్రకాష్, సహాయ కార్యదర్శి బద్రీనాథ్, ప్రబంధ కారిణి సభ్యులు దేవాంగం శంకరప్ప, శ్రీనివాసులు దేవాంగం రవికుమార్, నవిత, తిరుమలేష్, చిన్నారుల తల్లిదండ్రులు, ఆచార్యులు పాల్గొన్నారు.

## ఎన్.టి.ఆర్ కు భారతరత్న వస్తేనే సంతృప్తి

### - పార్టీ అభివృద్ధి కోసం రాష్ట్రంలో ఎక్కడైనా సేవలు అందిస్తా

### - హిందూపురంలో నందమూరి బాలకృష్ణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



తనకు పద్మభూషణ్ అవార్డు రావడం పై సంతృప్తి లేదని, టిడిపి వ్యవస్థాపకులు, ప్రజా సంక్షేమ పాలనకు నాంది పలికిన స్వర్గీయ నందమూరి తారక రామారావు కు భారతరత్న వచ్చినప్పుడే తనకు సంతృప్తి లభిస్తుందని హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. సోమవారం హిందూపురం మున్సిపల్ చైర్మన్ ఛాంబర్ లో ఆయన మాట్లాడారు. భారత ప్రభుత్వం తనకు పద్మభూషణ్ అవార్డు ప్రకటించడంపై లభించే సంతృప్తి కంటే తనకన్నా నటనలో ఎంతో గొప్ప వ్యక్తి, పార్టీని స్థాపించి అనతి కాలంలోనే అధికారం చేపట్టి ప్రజా సంక్షేమ పాలనకు నాంది పలికిన ఎన్టీ రామారావు కు భారతరత్న ప్రకటిస్తే ఎంతో సంతృప్తి, ఆనందం ఉంటుందన్నారు. భారత ప్రభుత్వం ఎన్టీఆర్ కు భారతరత్న ప్రకటిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం -అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తాం

### -త్వరలో రూ.212 కోట్ల నిధులు విడుదల -ఆదర్శవంతంగా హిందూపురం మున్సిపాలిటీ
### -అభివృద్ధిని కాంక్షించే వైకాపా కౌన్సిలర్లు టిడిపిలో చేరిక
### ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వైకాపా ప్రభుత్వ హయాంలో ఐదేళ్లు ఏమాత్రం అభివృద్ధి జరగలేదని, అభివృద్ధి అంటే ఏమిటో కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తుందని హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. ఇప్పటికే హిందూపురం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనులపై ప్రతిపాదనలను సిద్ధం చేయడం జరిగిందని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి సైతం తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. అభివృద్ధిని ఆశించి గెలిచిన కౌన్సిలర్లు తమ వార్డుల్లో గత ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి చేపట్టలేదని, వారి వార్డులను అభివృద్ధి చేసుకోవాలని సంకల్పించి స్వచ్ఛందంగా వైసిపి పార్టీకి రాజీనామా చేసి కౌన్సిలర్లు టిడిపిలో చేరినారని పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ చైర్మన్ గా రమేష్ కుమార్ ఎంపిక అనంతరం చైర్మన్ చాంబర్ లో ఎంపీ పార్థసారథి, నూతనంగా ఎంపిక అయిన చైర్మన్ రమేష్ కుమార్, కౌన్సిలర్లతో కలిసి బాలకృష్ణ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. తమ వార్డులను అభివృద్ధి చేయాలని ఎంతో ఆశతో గెలిచిన కౌన్సిలర్లకు నిరాశే మిగిలిందని, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ వార్డులను అభివృద్ధి చేసుకోవాలని ఎంతో ఆశతో కొంతమంది కౌన్సిలర్లు టిడిపిలో చేరడం జరిగిందన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని హిందూపురం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. గతంలో టిడిపి అధికారంలో ఉన్న సమయంలో హిందూపురం పట్టణ అభివృద్ధి కోసం రూ. 66 కోట్లు తీసుకురావడం జరిగిందన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ విధానం పేరుతో మంజూరు చేసిన నిధులను విడుదల చేయలేదన్నారు. ఈ విషయంపై అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో హిందూపురం అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరడం జరిగిందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి పురం అభివృద్ధి కోసం ప్రత్యేక డిపిఆర్ ను సిద్ధం చేయాలని మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశించారన్నారు. పట్టణ వ్యాప్తంగా సిసి రహదారులతో పాటు సిసి మురుగు కాలువల ఏర్పాటు కోసం రూ.92 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. దీంతోపాటు పట్టణంలో ప్రతి ఇంటికి నీటిని అందించాలని, దీనికి ప్రత్యేక పైప్ లైన్ ఏర్పాటు, ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణాలు తదితర వాటికి రూ.120 కోట్లు అవసరమని అంచనాలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ రెండు కూడా ఆర్థిక శాఖలో మంజూరు కోసం సిద్ధంగా ఉన్నాయని, త్వరలో రూ. 212 కోట్లు నిధులు మంజూరవుతాయని తెలిపారు. దీంతోపాటు పట్టణ అభివృద్ధి కోసం మరో రూ. 100 కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కోరడం జరిగిందన్నారు. ఆయన వెంటనే అంగీకరించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు హిందూపురం అంటే ప్రత్యేక అభిమానం ఉందన్నారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్ టి రామారావు ప్రాతినిధ్య వహించిన నియోజకవర్గం కావడంతో ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు తెలిపారు. దీంతోపాటు ఈ ప్రాంతంలో మరిన్ని పరిశ్రమలను తీసుకొచ్చి ఈ ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. పార్టీ అభివృద్ధి కోసం తన సేవలను రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు అంజినప్ప, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## హిందూపురం మున్సిపల్ పీఠం టీడీపీ కైవసం-మున్సిపల్ చైర్మన్ గా రమేష్ కుమార్ ఎన్నిక

### -ముగ్గురు వైసీపీ కౌన్సిలర్లు ఎన్నికకు దుమ్మా
### -ఫలించిన బాలయ్య వ్యూహం

ప్రజాభూమి, హిందూపురం టౌన్





శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం మున్సిపల్ పీఠాన్ని టీడీపీ కైవసం చేసుకుంది. ముందుగా ఊహించినట్లుగానే ఆరవ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ డిఈ రమేష్ కుమార్ మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. సోమవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు హిందూపురం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక జరిగింది. ఎక్స్ అఫీషియో సభ్యుల హోదాలో హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ, పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి హాజరయ్యారు. ఉదయం 11 గంటల సమయంలో ఎన్నికల అధికారి, పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియలు ప్రారంభించారు. చేతులెత్తే విధానంలో ప్రొసీడింగ్ అధికారి ఆనంద్ కుమార్ ఎన్నిక నిర్వహించారు. ఎన్డీఏ కూటమికి ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఓటుతో కలిపి 23 మంది బలం ఉండటంతో మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని టీడీపీ దక్కించుకుంది. వైసీపీ తరపున 3వ వార్డు కౌన్సిలర్ లక్ష్మిని ఆ పార్టీ అధిష్టానం చైర్ పర్సన్ స్థానానికి పోటీగా నిలబెట్టింది. ఆమెకు అనుకూలంగా కేవలం 14 ఓట్లు మాత్రమే పడ్డాయి. వైసిపిలో ముగ్గురు కౌన్సిలర్లు గైర్హాజరు అయినారు, టిడిపి బలపర్చిన అభ్యర్థి రమేష్ కుమార్ కు సంపూర్ణ మెజార్టీ ఉండడంతో చైర్మన్ గా రమేష్ కుమార్ ను ఎన్నిక చేస్తూ తొమ్మిది ఓట్లతో రమేష్ కుమార్ చైర్మన్ గా గెలుపొందినట్లు ప్రొసీడింగ్ అధికారి ఆనంద్ కుమార్ ప్రకటించారు. ఎన్నిక అనంతరం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ఎంపీ పార్థసారథి సమక్షంలో ప్రొసీడింగ్ అధికారి ఆనంద్ కుమార్ నూతనంగా ఎంపికైన రమేష్ కుమార్ తో ప్రమాణ స్వీకారం చేయించి, డిక్లరేషన్ ను అందించారు. అనంతరం చైర్మెన్ గా ఎంపికైన రమేష్ కుమార్ ను ఎమ్మెల్యే నంద మూరి బాలకృష్ణ చైర్మన్ కుర్చీలో కూర్చోబెట్టారు. అయితే వైసిపి కౌన్సిలర్లు అధికారులు ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని అరోపి స్తు కౌన్సిల్ ప్రత్యేక సమావేశాన్ని వైసీపీ కౌన్సిలర్లు బహిష్కరించి బయటకు వెళ్లిపోతు పార్టీ మారిన కౌన్సిలర్లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోటీగా జై బాలయ్య అంటూ టీడీపీ కౌన్సిలర్ల నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, తహసిల్దార్ వెంకటేష్, ఉప తహసిల్దార్ మైనుద్దీన్, తదితరులు పాల్గొన్నారు. కాగా ముందుగా ఊహించినట్లుగానే చైర్మన్ ఎన్నిక జరిగింది. గత మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మున్సిపల్ పరిధిలోని 38 వార్డుల్లో వైకాపా ఏకంగా 30 వార్డుల్లో గెలుపొందగా ఆరు వార్డుల్లో టిడిపి, చెరో ఒక వార్డుల్లో బిజెపి ఎంఐఎం అభ్యర్థులు గెలుపొందారు. అయితే రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల అనంతరం అధికార మార్పిడి జరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వైకాపాలోని అప్పటి చైర్ పర్సన్ ఇంద్రజతోపాటు 13 మంది వైకాపా కౌన్సిలర్లు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అప్పటి నుండి ఎమ్మెల్యే బాలకృష్ణ ఎలాగైనా మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని తెలుగుదేశం ఖాతాలోకి వేసుకోవాలని వ్యూహాత్మకంగా పావులు కలిపారు. బాలయ్య వ్యూహాలు ఫలించడంతో తెలుగుదేశం శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలేస్తుండగా స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ పార్టీ మారిన వైకాపా కౌన్సిలర్ల వైఖరి కారణంగా చైర్ పర్సన్ స్థానాన్ని కోల్పోవడంతో ఆ పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేక పోతున్నాయి. ఏదేమైనా హిందూపురం 22వ మున్సిపల్ చైర్మన్ గా డీఈ రమేష్ కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించడం ఆ పార్టీలో ఉత్సాహం ఉరకలేస్తుంది.

## తెదేపా తోనే గ్రామాల అభివృద్ధి -తెదేపా నాయకులు ధర్మవరపు మురళి

ప్రజాభూమి, రాప్తాడు :





తెలుగుదేశం పార్టీ హయాంలోనె గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని తెదేపా మండల ఇన్చార్జ్ ధర్మవరపు మురళి మండల కన్వీనర్ పంపు కొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు అన్నారు . సోమవారం మండల కేంద్రంలో ఎనర్జీస్ నిధులతో నూతనంగా నిర్మించిన దండు సుజాత ,గంజి పుల్లన్న, తలారి రామకృష్ణ,తులసి లబ్ధిదారుల గోకులం షెడ్లను అధికారులతో కలిసిమండల తెదేపా నాయకులు ధర్మారపు మురళి ప్రారంభించారు .ఈ సందర్భంగా మండల తెదేపా నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి పుష్పగుచ్చలు అందజేశారు అనంతరం రిబ్బన్ కట్ చేసి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఏ గ్రామంలో చూసిన గతుకుల రోడ్లు ఉండేవని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెదేపా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్నింటిని విడతలవారీగా ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నదని అన్నారు కార్యకర్తలకు తెదేపా పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు . జాతీయ ఉపాధి హామీ పథకం కింద పాడి పరిశ్రమను అభివృద్ధి పరచేందుకు గోకులం షెడ్లను రాయితీ రూపంలో నిర్మించి ప్రభుత్వం అందిస్తున్నదని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని వారికి సూచించారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ లక్ష్మి ,తాసిల్దార్ విజయకుమారి తెదేపా నాయకులు గంగలకుంట రమణ , సర్పంచ్ సాకే తిరుపాల్,ఇంద్రశేఖర్ ,కొండప్ప, గోనిపట్ల శ్రీనివాసులు,దండు నరేంద్ర తలారి శివ ,మహేష్ , డిష్ వెంకట్రాముడు గంగలకుంట కృష్ణ, మాజీ కన్వీనర్ నారాయణస్వామి, పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్ అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## పాంచజన్య పాఠశాలలో ఘనంగా వసంత పంచమి

### -చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించిన యాజమాన్యం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని పాంచజన్య బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో సోమవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు పిఎస్ శ్రీనివాసులు, కరస్పాండెంట్ నందకుమార్, ఏడి సిత్మ ఆధ్వర్యంలో సరస్వతీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం పాఠశాల అధ్యక్షులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, వసంత పంచమి విద్యార్థులకు పండుగ రోజుగా పేర్కొన్నారు. తల్లి దండ్రులు తమ పిల్లల విద్యాభ్యాసం వసంత పంచమి రోజున ప్రారంభించడం సాంప్రదాయంగా ఉందన్నారు. పదవ తరగతి విద్యార్థులందరికి రాబోయే వార్షిక పరీక్షలు చాలా కీలకమైనవి, మీ భవిష్యత్తుకు ఆదర్శమని చెప్పారు. సరస్వతీ మాతకు పూజ చేయడం వల్ల మానసిక ధైర్యాన్ని ఇస్తుందని, కష్టపడి చదివితే మంచి ఫలితం ఉంటుందని పేర్కొన్నారు. ఈ పోటీ ప్రపంచం లో శ్రమకు తోడుగా శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ప్రతి సంవత్సరములాగా వచ్చే విద్యా సంవత్సరంలో కూడా మంచి ప్రతిభ కనబరచిన వారికి ప్రోత్సాహక బహుమతులను అందజేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి , ఎఓ భాస్కర్, సూపరింటెండెంట్ విజయేంద్ర , సహ ప్రధానోపాధ్యాయులు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్ ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677

## శివరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే బాలయ్య ను ఆహ్వానించిన చైర్మన్



ప్రజా భూమి ,లేపాక్షి

శిల్ప, చిత్ర కళలకు నిలయమైన లేపాక్షి వీరభద్రాలయంలో నిర్వహించనున్న శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమానందన్ హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను చైర్మన్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ తో చైర్మన్ ఆలయ అభివృద్ధిపై చర్చించారు.అనంతరం ఎమ్మెల్యే బాలకృష్ణతో లేపాక్షి ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని చైర్మన్ కు సూచించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే పర్యాటకులు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఆలయ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించి , పలు కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేస్తున్న చైర్మన్ రమానందన్ అభినందించారు. శివరాత్రి ఉత్సవాల నిర్వహణలో కూడా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే బాలయ్య చైర్మన్ కు తెలిపారు.

## క్రీడల అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సహకారం అవసరం

### - అనంతపురం అర్బన్, మడకశిర ఎమ్మెల్యేలతో శాప్ చైర్మన్ రవినాయుడు



ప్రజాభూమి, అనంతపురము

ఉమ్మడి అనంతపురం జిల్లాలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో క్రీడా వసతులను నెలకోల్పేందుకు ప్రజాప్రతినిధుల సహకారం అవసరమని, దానిలో భాగంగానే సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఆయా జిల్లాల్లోని శాసన సభ్యులను, పార్లమెంటు సభ్యులను సమన్వయం చేసుకుంటూ క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్నామని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు వివరించారు. స్థానిక ఆదర్శనగర్‌లోని మడకశిర ఎమ్మెల్యే నివాసంలో టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే ఎమ్ఎస్.రాజుతో పాటు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్‌ను శాప్ ఛైర్మన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిరువురితో శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ నియోజకవర్గంలోనూ క్రీడా వికాస కేంద్రాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అలాగే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు క్రీడల అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, క్రీడా ప్రోత్సాహకులతో సీఎస్ఆర్ నిధుల సమకూర్చాలని కోరుతున్నామన్నారు. దీనిపై వారు కూడా సానుకూలంగా స్పందిస్తూ క్రీడాకారుల అభివృద్ధికి తమవంతు సాయశక్తులా కృషి చేస్తామని హామీ ఇవ్వడం పట్ల శాప్ ఛైర్మన్ హర్షం వ్యక్తం చేశారు.

## ముందస్తు అడ్మిషన్ల పై చర్యలు తీసుకోవాలి

### -అధికారులకు ఫిర్యాదు చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు




ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యా సంవత్సరం ఇంకా కొనసాగుతుండగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రీ ప్రైమరీ యూకేజీ, ఎల్ కేజీలను నడుపుతున్న కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, మండల పరిషత్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు ప్రచారాలు, అడ్మిషన్లు ఇస్తున్న కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా పలు కార్పొరేట్ విద్యాసంస్థల్లో యూకేజీ, ఎల్ కేజీ నిర్వహణకు అనుమతులు లేకుండానే విద్యార్థులను కూడా పాఠశాలలో చేర్పించుకుని వేల రూపాయలు ఫీజు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ రకంగా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యను వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ యాజమాన్యాలపై పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా అనుమతులు లేకుండా నడుపుతున్న ప్రీ ప్రైమరీ పాఠశాలను సీజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్, మంజునాథ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి-చిన్నారులతో అక్షరాభ్యాసం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

వసంత పంచమిని పురస్కరించుకొని సోమవారం స్థానిక విద్యారణ్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల, తదితర దేవాలయాలు, విద్యాలయాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చారణలో నడుమ చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. విద్యారణ్య పాఠశాలలో 51మంది పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. సరస్వతీ మాత పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు. అనంతరం చిన్నారులతో అక్షరాలను సాంప్రదాయబద్ధంగా దిద్దించారు. ఈ కార్యక్రమంలో సరస్వతీ విద్యా మందిరాల శ్రీ సత్య సాయి జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, విద్యారణ్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ కార్యదర్శి జయప్రకాష్, సహాయ కార్యదర్శి బద్రీనాథ్, ప్రబంధ కారిణి సభ్యులు దేవాంగం శంకరప్ప, శ్రీనివాసులు దేవాంగం రవికుమార్, నవిత, తిరుమలేష్, చిన్నారుల తల్లిదండ్రులు, ఆచార్యులు పాల్గొన్నారు.

## ఎన్.టి.ఆర్ కు భారతరత్న వస్తేనే సంతృప్తి

### - పార్టీ అభివృద్ధి కోసం రాష్ట్రంలో ఎక్కడైనా సేవలు అందిస్తా

### - హిందూపురంలో నందమూరి బాలకృష్ణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

తనకు పద్మభూషణ్ అవార్డు రావడం పై సంతృప్తి లేదని, టిడిపి వ్యవస్థాపకులు, ప్రజా సంక్షేమ పాలనకు నాంది పలికిన స్వర్గీయ నందమూరి తారక రామారావు కు భారతరత్న వచ్చినప్పుడే తనకు సంతృప్తి లభిస్తుందని హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. సోమవారం హిందూపురం మున్సిపల్ చైర్మన్ ఛాంబర్ లో ఆయన మాట్లాడారు. భారత ప్రభుత్వం తనకు పద్మభూషణ్ అవార్డు ప్రకటించడంపై లభించే సంతృప్తి కంటే తనకన్నా నటనలో ఎంతో గొప్ప వ్యక్తి, పార్టీని స్థాపించి అనతి కాలంలోనే అధికారం చేపట్టి ప్రజా సంక్షేమ పాలనకు నాంది పలికిన ఎన్టీ రామారావు కు భారతరత్న ప్రకటిస్తే ఎంతో సంతృప్తి, ఆనందం ఉంటుందన్నారు. భారత ప్రభుత్వం ఎన్టీఆర్ కు భారతరత్న ప్రకటిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం -అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తాం

### -త్వరలో రూ.212 కోట్ల నిధులు విడుదల -ఆదర్శవంతంగా హిందూపురం మున్సిపాలిటీ -అభివృద్ధిని కాంక్షించే వైకాపా కౌన్సిలర్లు టిడిపిలో చేరిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వైకాపా ప్రభుత్వ హయాంలో ఐదేళ్లు ఏమాత్రం అభివృద్ధి జరగలేదని, అభివృద్ధి అంటే ఏమిటో కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తుందని హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. ఇప్పటికే హిందూపురం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనులపై ప్రతిపాదనలను సిద్ధం చేయడం జరిగిందని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి సైతం తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. అభివృద్ధిని ఆశించి గెలిచిన కౌన్సిలర్లు తమ వార్డుల్లో గత ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి చేపట్టలేదని, వారి వార్డులను అభివృద్ధి చేసుకోవాలని సంకల్పించి స్వచ్ఛందంగా వైసిపి పార్టీకి రాజీనామా చేసి కౌన్సిలర్లు టిడిపిలో చేరినారని పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ చైర్మన్ గా రమేష్ కుమార్ ఎంపిక అనంతరం చైర్మన్ చాంబర్ లో ఎంపీ పార్థసారథి, నూతనంగా ఎంపిక అయిన చైర్మన్ రమేష్ కుమార్, కౌన్సిలర్లతో కలిసి బాలకృష్ణ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. తమ వార్డులను అభివృద్ధి చేయాలని ఎంతో ఆశతో గెలిచిన కౌన్సిలర్లకు నిరాశే మిగిలిందని, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ వార్డులను అభివృద్ధి చేసుకోవాలని ఎంతో ఆశతో కొంతమంది కౌన్సిలర్లు టిడిపిలో చేరడం జరిగిందన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని హిందూపురం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. గతంలో టిడిపి అధికారంలో ఉన్న సమయంలో హిందూపురం పట్టణ అభివృద్ధి కోసం రూ. 66 కోట్లు తీసుకురావడం జరిగిందన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ విధానం పేరుతో మంజూరు చేసిన నిధులను విడుదల చేయలేదన్నారు. ఈ విషయంపై అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో హిందూపురం అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరడం జరిగిందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి పురం అభివృద్ధి కోసం ప్రత్యేక డిపిఆర్ ను సిద్ధం చేయాలని మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశించారన్నారు. పట్టణ వ్యాప్తంగా సిసి రహదారులతో పాటు సిసి మురుగు కాలువల ఏర్పాటు కోసం రూ.92 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. దీంతోపాటు పట్టణంలో ప్రతి ఇంటికి నీటిని అందించాలని, దీనికి ప్రత్యేక పైప్ లైన్ ఏర్పాటు, ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణాలు తదితర వాటికి రూ.120 కోట్లు అవసరమని అంచనాలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ రెండు కూడా ఆర్థిక శాఖలో మంజూరు కోసం సిద్ధంగా ఉన్నాయని, త్వరలో రూ. 212 కోట్లు నిధులు మంజూరవుతాయని తెలిపారు. దీంతోపాటు పట్టణ అభివృద్ధి కోసం మరో రూ. 100 కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కోరడం జరిగిందన్నారు. ఆయన వెంటనే అంగీకరించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు హిందూపురం అంటే ప్రత్యేక అభిమానం ఉందన్నారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్ టి రామారావు ప్రాతినిధ్య వహించిన నియోజకవర్గం కావడంతో ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు తెలిపారు. దీంతోపాటు ఈ ప్రాంతంలో మరిన్ని పరిశ్రమలను తీసుకొచ్చి ఈ ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. పార్టీ అభివృద్ధి కోసం తన సేవలను రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు అంజినప్ప, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## హిందూపురం మున్సిపల్ పీఠం టీడీపీ కైవసం-మున్సిపల్ చైర్మన్ గా రమేష్ కుమార్ ఎన్నిక

### -ముగ్గురు వైసీపీ కౌన్సిలర్లు ఎన్నికకు డుమ్మా -ఫలించిన బాలయ్య వ్యూహం

ప్రజాభూమి, హిందూపురం టౌన్





శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం మున్సిపల్ పీఠాన్ని టీడీపీ కైవసం చేసుకుంది. ముందుగా ఊహించినట్లుగానే ఆరవ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ డిఈ రమేష్ కుమార్ మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. సోమవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు హిందూపురం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక జరిగింది. ఎక్స్ అఫీషియో సభ్యుల హోదాలో హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ, పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి హాజరయ్యారు. ఉదయం 11 గంటల సమయంలో ఎన్నికల అధికారి, పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియలు ప్రారంభించారు. చేతులెత్తే విధానంలో ప్రొసీడింగ్ అధికారి ఆనంద్ కుమార్ ఎన్నిక నిర్వహించారు. ఎన్డీఏ కూటమికి ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఓటుతో కలిపి 23 మంది బలం ఉండటంతో మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని టీడీపీ దక్కించుకుంది. వైసీపీ తరపున 3వ వార్డు కౌన్సిలర్ లక్ష్మిని ఆ పార్టీ అధిష్టానం చైర్ పర్సన్ స్థానానికి పోటీగా నిలబెట్టింది. ఆమెకు అనుకూలంగా కేవలం 14 ఓట్లు మాత్రమే పడ్డాయి. వైసిపిలో ముగ్గురు కౌన్సిలర్లు గైర్హాజరు అయినారు, టిడిపి బలపర్చిన అభ్యర్థి రమేష్ కుమార్ కు సంపూర్ణ మెజార్టీ ఉండడంతో చైర్మన్ గా రమేష్ కుమార్ ను ఎన్నిక చేస్తూ తొమ్మిది ఓట్లతో రమేష్ కుమార్ చైర్మన్ గా గెలుపొందినట్లు ప్రొసీడింగ్ అధికారి ఆనంద్ కుమార్ ప్రకటించారు. ఎన్నిక అనంతరం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ఎంపీ పార్థసారథి సమక్షంలో ప్రొసీడింగ్ అధికారి ఆనంద్ కుమార్ నూతనంగా ఎంపికైన రమేష్ కుమార్ తో ప్రమాణ స్వీకారం చేయించి, డిక్లరేషన్ ను అందించారు. అనంతరం చైర్మన్ గా ఎంపికైన రమేష్ కుమార్ ను ఎమ్మెల్యే నంద మూరి బాలకృష్ణ చైర్మన్ కుర్చీలో కూర్చోబెట్టారు. అయితే వైసిపి కౌన్సిలర్లు అధికారులు ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని అరోపి స్తు కౌన్సిల్ ప్రత్యేక సమావేశాన్ని వైసీపీ కౌన్సిలర్లు బహిష్కరించి బయటకు వెళ్లిపోతు పార్టీ మారిన కౌన్సిలర్లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోటీగా జై బాలయ్య అంటూ టీడీపీ కౌన్సిలర్ల నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, తహసిల్దార్ వెంకటేష్, ఉప తహసిల్దార్ మైనుద్దీన్, తదితరులు పాల్గొన్నారు. కాగా ముందుగా ఊహించినట్లుగానే చైర్మన్ ఎన్నిక జరిగింది. గత మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మున్సిపల్ పరిధిలోని 38 వార్డుల్లో వైకాపా ఏకంగా 30 వార్డుల్లో గెలుపొందగా ఆరు వార్డుల్లో టిడిపి, చెరో ఒక వార్డుల్లో బిజెపి ఎంఐఎం అభ్యర్థులు గెలుపొందారు. అయితే రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల అనంతరం అధికార మార్పిడి జరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వైకాపాలోని అప్పటి చైర్ పర్సన్ ఇంద్రజతోపాటు 13 మంది వైకాపా కౌన్సిలర్లు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అప్పటి నుండి ఎమ్మెల్యే బాలకృష్ణ ఎలాగైనా మున్సిపల్ చైర్పన్ స్థానాన్ని తెలుగుదేశం ఖాతాలోకి వేసుకోవాలని వ్యూహాత్మకంగా పావులు కలిపారు. బాలయ్య వ్యూహాలు ఫలించడంతో తెలుగుదేశం శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలేస్తుండగా స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ పార్టీ మారిన వైకాపా కౌన్సిలర్ల వైఖరి కారణంగా చైర్ పర్సన్ స్థానాన్ని కోల్పోవడంతో ఆ పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేక పోతున్నాయి. ఏదేమైనా హిందూపురం 22వ మున్సిపల్ చైర్మన్ గా డీఈ రమేష్ కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించడం ఆ పార్టీలో ఉత్సాహం ఉరకలేస్తుంది.

## తెదేపా తోనే గ్రామాల అభివృద్ధి -తెదేపా నాయకులు ధర్మవరపు మురళి

ప్రజాభూమి, రాప్తాడు :





తెలుగుదేశం పార్టీ హయాంలోనె గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని తెదేపా మండల ఇన్చార్జ్ ధర్మవరపు మురళి మండల కన్వీనర్ పంపు కొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు అన్నారు . సోమవారం మండల కేంద్రంలో ఎనర్జీస్ నిధులతో నూతనంగా నిర్మించిన దండు సుజాత ,గంజి పుల్లన్న, తలారి రామకృష్ణ,తులసి లబ్ధిదారుల గోకులం షెడ్లను అధికారులతో కలిసిమండల తెదేపా నాయకులు ధర్మారపు మురళి ప్రారంభించారు .ఈ సందర్భంగా మండల తెదేపా నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి పుష్పగుచ్చులు అందజేశారు అనంతరం రిబ్బన్ కట్ చేసి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఏ గ్రామంలో చూసిన గతుకుల రోడ్లు ఉండేవని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెదేపా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్నింటిని విడతలవారీగా ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నదని అన్నారు కార్యకర్తలకు తెదేపా పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు . జాతీయ ఉపాధి హామీ పథకం కింద పాడి పరిశ్రమను అభివృద్ధి పరచేందుకు గోకులం షెడ్లను రాయితీ రూపంలో నిర్మించి ప్రభుత్వం అందిస్తున్నదని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని వారికి సూచించారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ లక్ష్మి ,తాసిల్దార్ విజయకుమారి తెదేపా నాయకులు గంగలకుంట రమణ , సర్పంచ్ సాకే తిరుపాల్,ఇంద్రశేఖర్ ,కొండప్ప, గోనిపట్ల శ్రీనివాసులు,దండు నరేంద్ర తలారి శివ ,మహేష్ , డిష్ వెంకట్రాముడు గంగలకుంట కృష్ణ, మాజీ కన్వీనర్ నారాయణస్వామి, పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్ అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## పాంచజన్య పాఠశాలలో ఘనంగా వసంత పంచమి

### -చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించిన యాజమాన్యం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని పాంచజన్య బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో సోమవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు పిఎస్ శ్రీనివాసులు, కరస్పాండెంట్ నందకుమార్, ఏడి సిత్మ ఆధ్వర్యంలో సరస్వతీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం పాఠశాల అధ్యక్షులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, వసంత పంచమి విద్యార్థులకు పండుగ రోజుగా పేర్కొన్నారు. తల్లి దండ్రులు తమ పిల్లల విద్యాభ్యాసం వసంత పంచమి రోజున ప్రారంభించడం సాంప్రదాయంగా ఉందన్నారు. పదవ తరగతి విద్యార్థులందరికి రాబోయే వార్షిక పరీక్షలు చాలా కీలకమైనవి, మీ భవిష్యత్తుకు ఆదర్శమని చెప్పారు. సరస్వతీ మాతకు పూజ చేయడం వల్ల మానసిక ధైర్యాన్ని ఇస్తుందని, కష్టపడి చదివితే మంచి ఫలితం ఉంటుందని పేర్కొన్నారు. ఈ పోటీ ప్రపంచం లో శ్రమకు తోడుగా శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ప్రతి సంవత్సరములాగా వచ్చే విద్యా సంవత్సరంలో కూడా మంచి ప్రతిభ కనబరచిన వారికి ప్రోత్సాహక బహుమతులను అందజేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయిత్రి , ఎఓ భాస్కర్, సూపరింటెండెంట్ విజయేంద్ర , సహ ప్రధానోపాధ్యాయులు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్ ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677